





ది. 9-5-87 న విజయవాడలో జరిగిన కృష్ణా జిల్లా 'స్వర్ణజయంతి భవనం' ప్రారంభిస్తున్న విజయవాడ పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ యు. వి. పాండురంగారావు గారు. ప్రక్కన విజయవాడ నగర మేయరు శ్రీ డా॥ జంధ్యాల శంకర్ గారు.



అదే సందర్భంలో సభలను ప్రారంభిస్తున్న సభ పి.జి. కాంప్లెక్స్ రిజిష్ట్రారు శ్రీ వే. ఆంజనేయశర్మ గారు ప్రక్కన సభ కార్యదర్శి శ్రీ ఎ. రామస్వామి, హిందీ మీడియం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఒక్కిలినేని సుబ్బారావు గారు.

స్రవంతి

సాహిత్య మాస పత్రిక

399

జులై, 1987 సంపుటి : 84, సంచిక 4

వార్షికచందా : పదిహేను రూపాయలు విడిప్రతి : రూపాయిన్నర

సంపాదకులు

ఎ. రామస్వామి

ఈసంచికలో

1	సంపాదకీయం	
2.	కబీరు సూక్తులు	- ఈమని దయానంద
3.	నగరంలో రాత్రి	శిఖామణి
4.	శాస్త్రజ్ఞుడి సరసం	బడబాగ్ని శంకరరాజు
5.	శాంతి కపోతం	వి. వీరాచారి
6	చిరంజీవులు కావాలి	- కనపర్తి రామచంద్రాచార్యులు
7.	అజ్ఞేయ్ అమర్ రహే	కొండపల్లి సుదర్శనరాజు
8.	ద్రావిడ భాషలు-పరిశోధన	దేవన ఉమాసుందరి
	మరుగున పడిన మాతృమూర్తి "శర్మిష్ఠ"	జి. వలసయ్య
10.	మడుగు	- మూలం : మొపాసా అనువాదం : ఎన్. మయూరి
11.	సింహం లేని అడవి	తంగిరాల వెంకట సుబ్బారావు
12.	ఆరునెలల తెలుగు కవితలు- ఒకపరిశీలన	సూర్యదేవర రవికుమార్
13.	నన్నయభట్టు-నారాయణ భట్టు	శంకరగంటి రంగాచార్యులు
14.	పుస్తకాలు-మస్తకాలు	సోమసుందర్
15	సాహిత్యగోష్ఠి	ఆర్. రాజేశ్వరీదేవి ప్రొ. జి. సుందరరెడ్డి పి. కుసుమకుమారి
16.	వార్తావాహిని	

సంపాదకీయం

సాహిత్యం తన బాధ్యతను గుర్తిస్తుందా?

ఇటీవల మన దేశంలో జరిగిన కొన్ని సంఘటనలు పరిశీలిస్తే మన దేశం సాంస్కృతికంగా విపత్కర పరిస్థితిలో ముందుకు సాగుతున్నట్లనిపిస్తోంది. కొద్ది రోజుల క్రితం మీరట్‌లో పెద్ద ఎత్తున జరిగిన మతకల్లోలాలు, ఈ కల్లోలాలకు కొంచెం అటూ ఇటూ ఉత్తరాదిన కొన్ని పట్టణాలలో కూడా హింసాకాండ జరగటం, ఈ కల్లోలాలలో వందలాది మంది మరణించడం జరిగింది. ఈ మత కల్లోలాలు, హింసాకాండకు కారణం గత కొన్ని నెలలుగా దేశంలో ముఖ్యంగా ఉత్తరాదిన రామజన్మభూమి-బాబరీ మసీదు తగాదాను పేర్కొనడం జరుగుతోంది. దేశంలో హిందూ ముస్లిం తగాదాలు, కొట్లాటలు, మారణ కాండ జరగటం ఇదేమీ కొత్త కాదు. ప్రతిసారీ కూడా ఏదో ఒక మత సంబంధమయిన కారణం ఉండటం కూడ అసాధారణమేమీ లేదు. కాని ఇదివరకు జరిగిన మత కలహాలకు ప్రస్తుతం జరిగిన కలహాలు సృష్టించిన ఆలోచనా ధోరణులకూ చాలా వ్యత్యాసం కనపడుతోంది. ఇదివరకు ఎప్పుడు మతకలహాలు జరిగినా అవి స్థానిక సంఘటనలపై ఆధారపడి ఉండేవి. ఒక పట్టణానికో ఒక రాష్ట్రంలో కొంత భాగానికో పరిమితమై ఉండేవి. కాని ఇప్పటి పరిస్థితి అలా లేదు. మీరట్ మతకలహాలు మొత్తం దేశానికి చెందిన సంఘటనలలో ఒక అంశం క్రింద కనిపిస్తున్నాయి.

రామజన్మభూమి-బాబరీ మసీదు సమస్య నాలుగు వందల సంవత్సరాల నాటిది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తరాది ప్రజలలోను పత్రికలలోను చర్చనీయాంశంగా ఉండేది. కాని, ఇప్పుడది మొత్తం దేశంలోనే ప్రధాన సమస్యయై కూర్చుంది. క్రమేపీ ఈ సమస్య త్వరగా పరిష్కరించబడక పోతే మన సాంస్కృతిక సమైక్యతను రెండుగ చీల్చే ప్రమాదం గోచరిస్తోంది. అనేక ప్రాంతీయ విచ్ఛిన్నకర ధోరణులతో పాటు ఈ పరిస్థితి కూడ ఏర్పడిందంటే ఈ దేశమును కాపాడే నాథుడు ఉండడు. ఇది పరిస్థితిని అతిగా అంచనా వేసి చెప్పడం కాదు. అనేక జాతులు, అనేక

మనాటు అనేక భాషలకు నిలయమైన ఈ దేశ సమైక్యతను జాగరూకతతో కాపాడుట ప్రతి భారతీయుని కర్తవ్యము. ఉపేక్షిస్తే పంజాబు అనుభవం మనకు తప్పదు కూడా ఉంది. ఈ స్థితిలో జాతీయ భావాలకు జాతీయ విలువలకు జాతీయ సమైక్యతా సంపత్తికి పుష్టిని చేకూర్చడం ప్రతిభారతీయుని కర్తవ్యమై ఉన్నది. ఈ సందర్భంలో మతరాజకీయాలకు అతీతంగా సర్వమతసారస్వరూపమైన వ్యక్తిత్వము సంతరించుకొన్న మరొక మహాత్మాగాంధీ ఆవిర్భవించవలసిన అవసరం ఈదేశంలో ఎంతైనా ఉంది. ఈలోగా మతసంబంధమైన అజ్ఞానతిమిరాలను పటాపంచలు చేసి జీవిత యదార్థంపై ప్రజలదృష్టిని మరల్చే ప్రయత్నం చేయాలి. దీనికి కవులు రచయితలు తమ వంతు కృషి జరుపవలసిన అవసరం ఎంతయినా ఉంది. నిజానికి సమాజంలోని మంచి-చెడు రెండు సంఘటనలకు మొట్టమొదట ప్రతిస్పందించేది సాహిత్య స్రష్టలే. అటువంటి సున్నితమయిన మానసిక స్థితి కవులకే ఎక్కువ ఉంటుంది. కనుక సమాజాన్ని ఒక ప్రత్యేక పరిణత దశకు చేరడానికి ఆయత్తం చేసే శక్తి కూడి వారికే ఉంటుంది. అయితే మన సాహిత్యం ఈ బాధ్యతను నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉందా? నిజానికి ఇప్పుడు సాహిత్య ప్రపంచం తన వ్యక్తిత్వాన్ని కోల్పోయి ఇతరులకు అనుబంధంగా వ్యవహరిస్తోంది. నిజానికి— సాహిత్యానికి నాయకత్వం సాహితీపరులు నిర్వహించటం లేదు. ఇతర సంస్థలు ఆ సంస్థల నాయకుల వెంట సాహిత్యం నడుస్తోంది. వీరు సంఘాన్ని ఎలానడపాలంటే- ప్రజలకు ఎటువంటి మత్తుమందు ఇవ్వాలంటే సాహిత్యం అటువంటి మత్తు మందు సప్లయి చేస్తోంది. మన సాహిత్యం,సాహితీ స్రష్టలు ఈపరిస్థితి నుండి బయటపడి ఆత్మధర్మ నిర్వహణకు నడుం కట్టాలి. వెనుక ఒకకబీర్, ఒక నానక్, ఒక జ్ఞానదేవ్, ఒక వేమన ఆత్మ ధర్మనిర్వహణ ద్వారా ఈ దేశ సాంస్కృతికసమైక్యతను కాపాడారు.

మన భాషల్లో కబీర్, నానక్, వేమనలు ఆవిర్భవించి భారతీయులంతా ఒక జాతి అనే భావనను సాకారం చేయాలి. మరి మన సాహిత్యం ఈ బాధ్యతను గుర్తిస్తుందా?

కబీరు సూక్తులు

— ఈమని దయానంద

నాదు ప్రియుని వెలుగు నలు దిశలెందెందు
వెదకి చూడ నందె విదితమయ్యె
వెలుగు నరయగోరి వెదలంగ నేను నా
వెలుగులోన గలిసి వెలుగునైతి

ఎవని కొరకు నీవు భువనాలు గాలింతు
వతడు నీదు దేహమందె గలడు
ఆవరించి యుండె నజ్ఞాన తిమిరమ్ము
దాన నతడు నీకు కానరాడు

ఉప్పు కరిగి నీట నొప్పుగ గలియంగ
నించగలమె గోనె సంచిలోన ?
ఐక్యమైనయంత నాత్మ పరమాత్మలో
కాలుడైన పెదవి కదుపలేడు

తలను దాల్చి చీమ తండుల కణమొండు
ప్రాకునపుడు చూచె పప్పుగింజ
రెంటికొరకు భ్రమసి రిక్తయైవగచెను
గాననొక్కదాని బూనవలయు

శునక మనగదగుమతుద్బోధ నిలలోన
భక్తి తత్పరులను భంగపరచు
కుక్కనోటి కొక్కు ముక్కను పడవైచి
భజన సలుప వలయు సుజనుడెపుడు

పి.వి ఆర్. మున్సిపల్ హైస్కూల్,
ఒంగోలు

నగరంలో రాత్రి

— శిఖామణి

చీకటి పడుతుండగానే
నగరం వాటి
కోష్టకంలో
దీపాల మల్లెచెండును
తురుము కుంటుంది.
అందరూ నిద్రకు
ఉపక్రమిస్తున్న వేళ
అప్పుడే నేను మేల్కొంటాను
సూర్యుడు లేని రాత్రికి కాపలాకోసం.
అందరూ తమ తమ ఇళ్లల్లో
లోపలి లోలోపలిగదుల్లోకి వెళ్లిపోయి
మనసుల్లాగే తలుపులూ మూసేసుకుంటారు,
చెప్పులను గడపబయటే వొదిలేసినట్లు
దుఃఖాల్నీ, బాధల్నీ, కన్నీళ్లనూ
బయటే వొదిలేస్తారు.
నేను ప్రతీ గుమ్మందగ్గర ఆగీ
ప్రతిదుఃఖాన్నీ, బాధనీ ఓదారుస్తాను.
ఎవరి కన్నీటినో దోసిళ్లతో తాగి
తడి అరచేతిని తలమీద రాసుకుంటాను.
భార్యల కౌగిటి లోయల్లో భర్తలు
తల్లుల, ఊపుల ఊయలల్లో పిల్లలూ
తమకోసము ఏకాంతాల్ని రచించుకుంటూ
మనసు మగ్గంపై
స్వప్నాల జలతారు వస్త్రాల్ని నేస్తున్న వేళ
అనాథలా నేను
నిరాదరణలా నేను
విస్మృతవ్యక్తిలా నేను
నేనే
నేనొక్కన్నే మేలుకొని
సూర్యుడులేని రాత్రికి కాపలాకాస్తాను.

ఓ వీధిలో
బార్లాతెరచిన తలుపు రెక్కల్లా
కంటి రెప్పల్ని పెద్దవి చేసుకుని
తమదగ్గరున్న దేదోయిచ్చుకుని
నిజాయితీగా బతకటం కోసం
ఇంకా వస్తుమార్పిడి వ్యవస్థలోనే మిగిలిపోయి
ద్వారద్వారానికీ
తోరణాల్లా వేలాడుతున్న స్త్రీలు
మరో వీధిలో
అఆలు దిద్ద వలసిన లేత అరచేతులు
అమ్మ మెడ చుట్టూ చేతులు పెనవేసి
గుండెల్లో తలదాచుకో వలసిన చిట్టితండ్రులు
హోటల్లలో
ఎంగిలి గిన్నెలూ గ్లాసులూ కడిగి
వాలిసి పోయిన చేతివేళ్ల సందులతో
దయతో వస్తున్న నిద్దురను
నిర్దయగా ప్రక్కకునెట్టుతూ
రేపటి పౌరులు.
ఆకాశం నుండిజారిపడిన
ఒంటరి నక్షత్రంలా
మోకాళ్లను పొత్తుకడుపులో దాచుకుని
ఏకాంతాన్ని కావలించుకుని
మూసేసిన దుకాణపు ముంగిలి ముందు
ఒక చిరుస్వప్నం కూడా
దరి చేరడానికి భయపడే నిద్రలో
వాడే ఈ భాగ్యవిధాత దేశపు కన్నకొడుకు
ఈ రాత్రి నగరం
బోర్లించిన గాజుపాత్ర కింది
గాలి ఆడని ఈగలా వుంది.

ఆంధ్రా యూనివర్సిటీ,
వాల్తేరు-580 003.

శాస్త్రజ్ఞుడి సరసం

— బడబాగ్ని శంకరరాజు

నీవు అలా కన్నుగీటి కవ్వించకు
నా కళ్ళను పళ్ళను నవ్వించాలని ప్రయత్నించకు
నా పట్టుదల కళ్ళకు నీ సైగల సరదాల పరదాలు కప్పాలని చూడకు
నేను ప్రతిరేయి నీ పైన వలపుతో నిను దర్శించడం లేదే!
నీ మీద ఎప్పుడూ ప్రేమ ఊసులు-బాసలు వర్షింపలేదే!
నిను కలలోనైనా కామించడంలేదే!
అరే! ఏమంత కోపం!?
నా మీద ఉల్కల బాణాలు వదులుతున్నావు!
అలిగి నల్లని తెరచాటుకు వెళుతున్నావు!
ఆగు! ఆగు! నా ప్రాణమా!
భవిష్యత్తు జ్ఞాన దీపమా!
అన్వేషకులకు ఆశాదీపమా! ఆగు!
నా అన్వేషణను వ్యతిరేకించే,
నాలోని మతం మత్తు భావాలను,
గతం యొక్క మిథ్యా గర్వాన్ని,
పారనోయా, స్కియాసోఫి వ్యాధులను,
వదిలించుకొని విదిలించుకొని వస్తున్నా!
నీపై నాకు ఏమీలేదని అనుకోకు
నీపై నాకు గురివుంది
నా అన్వేషణకు తాత్కాలిక హద్దు నీలోనే వుంది
సూటిగా చెప్పాలంటే
నాకు నీ రంగుల చీరలు విప్పాలని వుంది
నీ హంగులన్నీ తడమాలని వుంది
నీ సరిహద్దుల కొంగు పట్టుకొని ఊయల లూగాలని వుంది
అంతేకాదు!
మా భూమాత, ఈ గ్రహాల జన్మ రహస్యాలు
నీ గర్భంలో దాగి వున్నాయేమో పరిశీలించాలి
నీతో శాస్త్రీయ సరసాలాడాలి
ఓ కాంతిదాత! విశ్వరహస్యాలు తెలియచేసే దూత!
ఓ నక్షత్రమా!!
ప్రస్తుతము నా పరిశోధనలకు క్షేత్రమా!

ప్రభుత్వ జూనియర్ కళాశాల పలాస,
శ్రీకాకుళం (జిల్లా)-582 221

శాంతి కపోతం

వి. వీరాచారి

పంచి పిలిచే శాంతి నెచ్చెలి
తలచి కొలిచే మనసు నిండా
మనిషి మనిషిని హింస చేస్తే
బ్రతుకు లెట్లుంటి

భాధ మరిచే దారికోసం
భావిజీవిత సుఖం కోసం
బాట ఏదని తలచి వగచి
కార్చె కన్నీరూ

నన్ను మరచీ మిన్ను చేరీ
స్టార్ వార్స్‌ను సృష్టిచేస్తే
లోక మందున ఏది మిగులును
చితాభస్మమే

జ్ఞాన మన్నది బ్రతుకె టందుకు
చావుకోరే జ్ఞానమన్నది
ఎందుకంటా? కొండనాల్కకు
మందు బెడితె వున్నదూడెను

భాష భేదం మతం ద్వేషం
మనిషి మనుగడ కడ్డమైతే
జాతివాదం నీతిపేదం
పేలి పోతాయోయ్

హిట్లరెక్కడ లీగనిక్కడ
భేదమేది కానరాదే
ధరణి నిల్వదు పిచ్చివాదం
ఎల్లవేళా నిజం సుమ్మీ

యింకనైనా కానరోయీ
శాంతి తల్లికి బ్రతుకు ధన్యం
కాకముందే బాగుపడుదాం
జాగుచేయక మేలుకొండి

ఎల్లలోకము సుఖముతోడా
చీకుచింతా భయము వీడి
వున్న దినములు బ్రతుకుదామూ
మానవత్వపు మమత పంచున్

శాంతి కపోత మ్మెగురుతున్నది
దాటి ఎల్లలు జగతినంతా
చంపకోయీ పిచ్చివాడా
చెలిమి తోడా బ్రతుకుదాం

ఒక్క భారత మొక్కరక్షను
శాంతికోరే భూములెల్లా
గళం కలుపుతు పలుకుతున్నవి
వేగరండో లోకులారా!

రాజకీయపు వలలువేసీ
జాతివాదం కత్తి దీసీ
పట్టి చంపకు పిచ్చివాడా
చెలిమితోడా బ్రతుకుదాం

ఎన్నినాళ్ళా ఎన్నియేళ్ళా
కష్టఫలమో మనిషి చరితా
మసిని చేయకు మరులు పెంచూ
వెలుగు వైపు నిలిపి మనసూ

కవిత లల్లెడు కవులు మీరూ
శాంతి నాదము జగతి నిండా
వెలుగు జూపే గీత లల్లీ
కలిసి బ్రతికే దారి చూపండి

పరిశోధక విద్యార్థి,
తెలుగు విభాగం
కాకతీయ విశ్వవిద్యాలయం
వరంగల్-506 009

చిరంజీవులు కావాలి

—కనపర్తి రామచంద్రాచార్యులు

తండ్రి ఆజ్ఞపై
అడవులకు తరలి వెళ్ళిన
రాముని కంటె—
తండ్రి పొమ్మంటే
యమ పురికైనా వెళ్ళగలిగిన
నచికేతులు కావాలి!
భక్తి ప్రపత్తులతో
తండ్రిని సాధించిన
ప్రహ్లాదుల కంటె—
తల్లి గర్భంలోంచి
తండ్రి తప్పు దిద్దగలిగే
అష్టావక్రులు రావాలి!!
తండ్రి తొడనెక్క-లేదన్న
తపనతో తపించి,
తారా పథాన్నధిష్ఠించిన
'ధ్రువ'-తారల కంటె—
ఎంతటి 'బలి'యైనా
రాక్షసుడైతే—తలదన్నే
ఇంతింతై ఎదిగిపోయే
వామనలు కావాలి!
కాలుని భయంతో
కాలకంఠుని శరణు వేడి
'చిరాయువైన మార్కండేయునికంటె—
"దేశరక్షణ కళాగతుడైన"
"సత్యప్రభువుకు యజ్ఞపశువు"గా మారి
సాటి కుమారుని రక్షింపగలిగే
'అమర' 'శునశ్శేపులు' రావాలి!!
కదనాన
కన్నతండ్రినే ఎదిరించిన
లవకుశుల కంటె—
దుష్టవ్యూహాలలోకి
కార్చిచ్చులా చొచ్చుకొని పోయే
అభిమన్యులు కావాలి!
అనన్య సామాన్యులు రావాలి!!

ఇంటి నం. 7-3-66, గంజురోడ్,
సిద్ధిపేట-502 103.

అజ్ఞేయ్ అమర్ రహే

కొండపల్లి సుదర్శన రాజు

ఆకాశవాణిలో అద్భుతవాణి
సైన్యంలో స్టెన్‌గన్ పాణి
పత్రికారంగంలో ప్రసిద్ధవాణి
కవితా దృక్పథానికి వినూత్నబోణి
మీ భావవిప్లవ కవితా వీచికలు
సాహితీ 'భారత్' ని
సహేతుకంగా పరీక్షిస్తున్నై
రెప్పలార్పని రెండు కళ్ళై
న్యాయదేవత పట్టుకున్న ధర్మకాటా ముల్లు
ఖచ్చితంగా తొంభై డిగ్రీలే చూపాలని
సత్యాన్వేషణ జరగాలని
మీ ప్రబోధ దృక్పథ ఆయుధం
'వెల్డింగు' చేస్తూ అతుకుతోంది
కుల, మత ప్రాంతీయ భాషావైషమ్యాలతో
విడిపోతున్న భారతీయ మనసుల్ని - భావాల్ని
మానవతకు పట్టాభిషేకం జరగాలని
మీ కలంగొంతు పెట్టే పొలికేక
చేరుతుందా! మా పాలిపోయిన మెదళ్ళకు!
నైతిక విలువలు కూలి పోయిన హృదయాలకు!!
మీ ఆలోచనాఫలాలు పండాలనీ
అందరికీ అందాలనీ
ఎదురుచూస్తాం! ఆశ మా శ్వాసగా
ఆధునిక కవితా వాగ్గేయా
జ్ఞానపీఠంపై అజ్ఞేయా
ఆప్ సాహితీ లోక్‌మె అమర్ రహే

రూమ్ నం. 85,
రిసర్చి స్కాలర్ హాస్టల్
ఆంధ్ర యూనివర్సిటీ,
వాల్తేర్-530 003

ద్రావిడభాషలు — పరిశోధన

— దేవన ఉమాసుందరి ఎం.ఏ.

పరిచయం :

ద్రావిడ భాషలన్నింటిని మూడు పెద్ద ఉప కుటుంబాలుగా విభజించవచ్చు. తమిళం నుంచి తుళుదాక ఉన్న భాషలు దక్షిణ ద్రావిడ భాషలని, తెలుగు నుండి కుయి దాక ఉన్న భాషలు మధ్య ద్రావిడ భాషలు అని, కురుఖ్, మాల్తో, బ్రాహుయీలు ఉత్తర ద్రావిడ భాషలని వ్యవహరింపబడతాయి.

1947 తరువాత జరుగుతున్న పరిశోధన ఈ క్రింద ఇచ్చినట్లు విభజించి చర్చించవచ్చు.

1. వర్ణ నిర్మాణం (Phonology),
2. పద నిర్మాణం (Morphology),
3. తుల్యపద పరిశోధన (Etymological study),
4. ఉపకుటుంబ విభజన (Subgrouping),
5. ద్రావిడ భాషలకీ, ఇతర భాషలకీ ఉన్న సంబంధం, (లేక ఉంది అనుకొన్న) (Affinity between Dravidian and other Language families),
6. వాక్య నిర్మాణం (Syntax)

ప్రారంభదశ

తులనాత్మక వర్ణ నిర్మాణానికి ఐదో వ్యాసాలు పునాది. వర్ణనిర్మాణం మీద ఈ క్రింద ఇచ్చిన అయిదు పుస్తకాలు వెలువడ్డాయి.

1. Krishnamurti, Bh. Telugu verbal bases; a comparative and descriptive study (1961),
2. Kumara swami *Raja*, N; Post-nasal voiceless *P*losives in Dravidian (1969)
3. Eme*n*ean, M. B. *D*ravidian comparative Pho*n*ology, A Sketch (1970)
4. Zvelebil· K. compa*r*ative Dravidian Phonology (1970)
5. Pfeiffer, Martin. Elements of Kurux hist*o*rical phonol·gy (1972)·

ఎమెనొ పుస్తకంలో మూలద్రావిడ ధ్వనులు, అవి ఇప్పటి భాషలో చెందిన మార్పులూ సంగ్రహంగా వివరించబడ్డాయి. జ్వెలబిక్ పుస్తకం చాలావరకు దీని మీద ఆధారపడినదే కాని ఇందులో విపులమైన చర్చ ఉంది. Final మూలద్రావిడ ధ్వనులు కురుఖ్‌లో పొందిన మార్పులు సమగ్రంగా చర్చించారు. కుమారస్వామిరాజా మూలద్రావిడంలో ంక్క - ంట్ట మొదలైన అనునాసిక సహిత ద్విత్వాక్షరాలు ఉండేవనే క్రొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించి సోదాహరణంగా నిరూపించారు.

ద్రావిడ భాషా కుటుంబానికీ, ఇతర భాషా కుటుంబాలకీ సంబంధం ఉందా లేదా అనేవిషయాన్ని చర్చించడం, ఈ కాలంలో పరిశోధన చేసిన పండితులలో పేర్కొనదగినవారు భారతీయులైన కె.వి. సుబ్బయ్య, ఎల్ వి. రామస్వామి అయ్యర్ మొదలగువారు, కె వి. సుబ్బయ్య (1909-11) మధ్య ఇండియన్ ఏంటిక్వరీ

"A Primer of Dravidian Phonology (1909),"

"A comparative grammer of the Dravidian Languages" (1911)

అనే రెండు వ్యాసాలు, Dravidic studies : The Proncuns and Pronominal terminations of the first Person in Dravidian (Madras) (1923)

అనే చిన్న పుస్తకం వ్రాశారు. ఈయన సాధారణంగా కాల్డ్ వెల్ సిద్ధాంతాలనే ఆమోదించినా వర్ణనిర్మాణంలో కాల్డ్ వెల్ సరిగా చర్చించక వదలిపెట్టిన విషయాలు కొన్నింటిని చర్చించారు. అటువంటి వాటిలో క/చ, ప/హ, అ/ఎ మొదలైన వర్ణసాదృశ్యాలు తెలుగు మొదలైన కొన్ని భాషలలో వర్ణ వ్యత్యయం ముఖ్యమైనది, త,మ ఇ, ఉ = తె, క ఎ, ఒ విషయంలో కాల్డ్ వెల్ ని అనుసరించి తమిళంలో అచ్చులే మూలద్రావిడంలో ఉండేవని ఈయన అన్నారు. (కాని ఇది సరికాదని తరువాత బరో నిరూపించారు.) ఈయన తుల్యపదాలని సేకరించడం మెచ్చుకోదగినదే కాని ఈయన పునర్నిర్మించిన రూపాలలో మూలద్రావిడంలో అస్మదర్థక బహువచన సర్వనామానికి ఉభయార్థకానికి భేదం లేదనడం వంటి అభిప్రాయాలు ఆమోదయోగ్యాలు కావు Dravidian II, III కి Collin చేర్చిన విమర్శ విపులమైనది.

కాల్డ్ వెల్ తరువాత ఉన్న ద్రావిడ భాషా పరిశోధకులలో ఎల్. వి. రామస్వామి అయ్యర్ కి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఈయన వివిధాంశాల మీద సుమారు వంద వ్యాసాలు, మూడు గ్రంథాలు రచించారు.

1. A Brief account of Malayalam phonetics, Calcutta 1925.
2. Grammer in Lilatilakam, Trichur, 1944
3. The evolution of Malayalam Morphology, Ernakulam, 1936.

రామస్వామి అయ్యర్ గారు మహారాజా కాలేజి, ఎర్నాకులంలో ఇంగ్లీషు ప్రొఫెసరుగా ఉండే వారు. కాబట్టి ఆయనికి ఇండో-యూరోపియన్ తులనాత్మక వ్యాకరణంతో పరిచయం తప్పకుండా ఉండే ఉంటుంది. ఆధునిక భాషాశాస్త్రంలో కూడ ఆయనకి ప్రవేశం వుంది. తమిళ మళయాళాలలో మంచి పాండిత్యం ఉంది.

రామస్వామి అయ్యర్ తులనాత్మక వర్ణనిర్మాణం, తులనాత్మక పదనిర్మాణం, తులనాత్మక సేకరణ, పదాల అర్థవిచారణ, ద్రావిడభాషలకీ ఇతర భాషలకీ ఉన్న సంబంధం, ప్రాచీన తమిళ, మలయాళ గ్రంథాలలో భాష మొదలైన వివిధాంశాల మీద వ్యాసాలు వ్రాశారు. కాబట్టి ఈయన చర్చించని పరిశోధనా విభాగం లేదనడం అతిశయోక్తి కాదు. ఈయన ప్రాచీన తమిళ గ్రంథాలైన తిరుక్కురళ్, కలిత్తొకై మొదలైన వాటిలో భాషని గురించి చాలా వ్యాసాలలో చర్చించారు. ఈయన సంఘ వాఙ్మయ గ్రంథాలలో క్రియా నిర్మాణాన్ని గురించిన వ్యాసం అతిముఖ్యమైనది.

ప్రాచీన మలయాళానికి చెందిన శాసనాలూ గ్రంథాలు పరిశోధించి ఆ భాషలో కాలానుగుణంగా వచ్చిన మార్పులు-

'The Evolution of Malayalam Morphology' అనే గ్రంథంలో ముఖ్యంగా చర్చించారు. మలయాళం 9-10 శతాబ్దులలోనే ప్రత్యేక భాషగా ఏర్పడిందనీ, అంతకు ముందు అది తమిళ భాషా మాండలికమే అని ఈయన సహేతుకంగా ప్రతిపాదించిన సిద్ధాంతం పండితులందరికీ ఆమోదయోగ్యం అయింది. ఈయన తుళుభాష మీద స్వయంగా కొంత విషయసేకరణ చేసి రెండు వ్యాసాలు వ్రాశారు అవి

1. "Materials for a sketch of Tulu Phonalogy Indian Linguistics (1936)
2. "Tulu Prose texts in two dialects," BSOAS,

ఈయన వ్యాసాలన్నీ ముఖ్యమైనవే అయినా వాటిలో అతిముఖ్యమైనవి-

1. "Causal verbs in Dravidian" Educational review, Madras (ERM) March, 1928.
2. "Brahui forms and Dravidian origins" ERM 1929.
3. "Dravidic Sandhi," QJMS (1934-35).
4. "The Morphology of Tamil verb," Anthrops (1938)
5. "Indigenous grammers on the verbs, come and give JAOS (1947).

సమగ్ర పరిశోధన

తులనాత్మక పద నిర్మాణంలో సమగ్ర పరిశోధన చాలా ఇటీవల కాలంలోనే మొదలైంది కాల్డ్వెల్, జూల్ బ్లాక్ లు వారి కాలానికి దొరికిన భాషల ఆధారంతో పదనిర్మాణం మీద కొంత పరిశోధన చేశారు. ఎల్.వి. రామస్వామి అయ్యర్ వ్యాసాలలో పద నిర్మాణానికి సంబంధించినవి

"Causal verbs in Dravidian" ERM March 1928)

"The Tulu verbs (ERM, December, 1928) Dravidian notes I : The Brahui verb." (JBORS 1929) "The kurukh verb" ERM sept, 1929), The kui verb" ERM, 1929) "The Gondi verb" (ERM oct, 1929). ఆయన The Evolution of Malayalam morphology (Ernakulam, 1936) కూడ తొదలో ఆ, అలు నిలిచే పరిసరాలు వివరించారు.

The Toda reflexes of Proto-Dravidian * land * 1 లో' తొదలో మూ. ద్రా. * లకారం ల, స లుగాను, మూ. ద్రా * ళకారం ళ కారంగాను ఉన్న (పదాలు) మారుతుందని నిరూపించి, తొదలో ల, ళలతో ఉన్న పదాలు ఎరువు తెచ్చుకొన్నవని వివరించారు.

తులనాత్మక పరిశోధన :

తులనాత్మక పరిశోధన త్వరితంగా శాస్త్రీయంగా సాగడానికి ముఖ్యంగా కోరాద రామకృష్ణయ్య ఆర్. పి. సేతుపిళ్ళై, తదితరులు సంపాదకులుగా 'Dravidian Comparative Vocabulary' (1959) వెలువడింది. కాని ఇందులో కొన్నిచోట్ల తుల్యపదాలు కాక ధ్వని సామ్యంలేని సమానార్థకాలు కూడ ఇవ్వ

బడ్డాయి. ద్రావిడ భాషలకి సమగ్రమైన శాస్త్రీయమైన వ్యుత్పత్తి నిఘంటువు బరో, ఎమెనో రచించిన 'A Dravidian etymological Dictionary'. ఇందులో 4,572 పదసముదాయాలున్నాయి. దీని ప్రచురణ తరువాత ద్రావిడ భాషలలో పరిశోధన సత్వరంగా సాగుతోంది.

ద్రావిడ భాషలలో ఉపకుటుంబ విభజనని గురించి చర్చ మొదలుపెట్టినదికూడ బిషప్ కాల్డ్‌వెల్. ఆయన తమిళ, మలయాళాలు అత్యంత సన్నిహిత భాషలనీ, తమిళానికి తెలుగుకీ చాలా భేదం ఉందని, తుళుకీ దాని సమీప భాషలకీ మధ్య వైవిధ్యం ఉందనీ గమనించారు. ఉప కుటుంబ విభజన మీద సమగ్ర పరిశోధన 1950 తరువాతనే మొదలయిందని చెప్పవచ్చు. బరో, భట్టాచార్య The Parji language ఉపోద్ఘాతంలో పర్జి గదబ, కొలామీ, నాయకీలకి సన్నిహిత సంబంధం ఉందని సూచించారు. ఎమెనో కొలామీ గ్రంథం 1955లో కొలామీ-నాయకీ, పర్జీ-గదబలు నాలుగూ ఒక ఉపకుటుంబమని చెప్పడానికి ఆధారాలు ఇచ్చారు ఆయన "Toda, a Dravidian language"లో తొద, తమిళ మలయాళాలకి సన్నిహితమైనదని నిరూపించారు. "The South Dravidian language" 1967లో తుళు తప్ప మిగిలిన దక్షిణ ద్రావిడ భాషలలో విభాగాలని గురించి చర్చించారు.

భద్రిరాజు కృష్ణమూర్తి :

ఈయన తెలుగులో ఉన్న క్రియాపదాలు సేకరించి, వాటికి ఇతర భాషలలో ఉన్న తుల్యపదాలు కూడ సేకరించి తెలుగు ధ్వనులు ఏయే మూలద్రావిడ ధ్వనుల నుంచి వచ్చాయో సమగ్రంగా నిరూపించారు. ఈయన ఈ పరిశోధనలో చాలా క్రొత్త విషయాలు వివరించారు. ఈయన కొన్ని వ్యాసాలలో తులనాత్మక వర్ణనిర్మాణం చర్చించారు 'The history of vovel-length in Telugu verbal bases' JAOS 1955లో ద్రావిడ భాషలలో హ్రస్వదీర్ఘాచ్చుల సంబంధాన్ని పరిశీలించారు.

'Proto-Dravidian *Z 1958లో మూ ద్రా * ళ వర్ణం పొందిన మార్పులు చర్చించారు. Alternations i/e and u/o in South Dravidian' 1958లో ఇ/ఎ, ఉ/ఒ మార్పుల మీద బరో అభిప్రాయాల్ని విపులీకరించి మూలద్రావిడంలో *ఇ * ఎ *ఉ *ఒ *అనే నాలుగు అచ్చులూ అకారం ముందు మూల దక్షిణ ద్రావిడంలో ఎ * ఒలుగా మారాయనీ ఆ తరువాత ప్రాచీన తమిళ మలయాళములలో అ, ఇ, ఉ లుగా మారాయనీ సిద్ధాంతీకరించారు. Dravidian nasals in Brahui'లో మూ ద్రా*న తాలవ్యాచ్చుల ముందు బ్రాహూయిలో దకారం అవుతుంది అని నిరూపించారు. ఈయన ఇటీవల మూ. ద్రా * అ, *ఆలు పర్జిలో ఎ. ఏలుగా దంత మూర్ధన్య వర్ణం ముందు మారతాయని నిరూపించి దీనికి ప్రత్యుదాహరణలుగా కనబడే వాటికి తృప్తికరమైన వివరణ ఇచ్చారు.

కృష్ణమూర్తిగారు Telugu Verbal bases తెలుగులోను ఇతర ద్రావిడ భాషలలోను క్రియలలో ధాతువు తరువాత వచ్చే ప్రత్యయాలని గురించి విపులంగా పరిశోధించారు. 'Dravidean Personal Pronouns' (Studies in Indian linguistics 1968)లో యుష్మదస్మదర్థక రూపాలని గురించి పరిశోధించారు. ఇందులో ఈయన చేసిన సిద్ధాంతాలలో లోపాలు పి. ఎస్. సుబ్రహ్మణ్యము గారు ఈ విషయంమీద వ్రాసిన వ్యాసంలో చూపారు. ఇటీవల కృష్ణమూర్తి 'Gender and number in Proto-Dravidian' (I J D L 1975)లో ఆయన అంతక్రితం Telugu Verbal basesలో సంగ్రహంగా ఇచ్చిన సిద్ధాంతాలని విపులీకరించి

వాటిపై తరువాత పరిశోధకులు చేసిన విమర్శలకి సమాధానం ఇవ్వడానికి ప్రయత్నించారు.

కృష్ణమూర్తిగారు Telugu Verbal bases చివర 1288 తెలుగు క్రియలకి తుల్యపదాలూ వాటి మూ. ద్రా రూపాలు ఇచ్చారు.

ఈయన Telugu Verbal bases నాలుగో అధ్యాయంలో 'The Place of Telugu in the Dravidian family'లో తెలుగు మధ్య ద్రావిడ భాష అనీ, అది కుయీ- కువి- కొండలకి సన్నిహితమైనదనీ నిరూపించారు.

డి. ఎన్. శంకరభట్టు :

Studies in Tulu' 1966లో తుళులో మూ. ద్రా*ఐ పొందే మార్పులు, మూ. ద్రా*క కారం కొరగ మాండలికంలో చకారం మారడం, తుళులో వచ్చిన మరికొన్ని మార్పులు చర్చించారు. "Velar Consonants in Kudux" 1970లో మూ. ద్రా క కురుఖ్‌లో పొందేమార్పులు విపులంగా చర్చించారు.

వి. ఐ. ణ్యం

'A Problem in the reconstuction of the Proto-Dravidian nasal Phonemes ' 1968లో అనునాసికాల పునర్నిర్మాణంలో ఉన్న సమస్యలని చర్చించారు 'Rules of nasal assimilation in Malayalam' 1972లో మలయాళంలో ద్విత్వానునాసికాల చరిత్ర సమీక్షించారు. (I J D L)

ఎస్. వి. షణ్ముఖం :

"Dental and alvealar nasals in Dravidian" దంత్య దంతమూలీయ నకారాలు రెండింటినీ మూ. ద్రా భాషకి పునర్నిర్మించడం అవసరమా కాదా-అనే విషయం విపులంగా చర్చించారు. ఇందులో ఈ విషయం మీద ప్రాచీన తమిళంలో సాక్ష్యం సమగ్రంగా ఇవ్వబడింది. అయితే దంత్య నకారం మూ ద్రాలో ప్రత్యేక వర్ణంకాదు అనే విషయం ఈయన అభిప్రాయం సమంజసమైనది కాదని తోస్తుంది. Dravidsan nouns(*a* comparative study) (Annamal*ai* nagar, 1971) ద్రావిడ భాషలలో నామవాచక పద నిర్మాణ తులనాత్మక పరిశోధనకి ముఖ్యమైనది. ఇందులో ఆయన అన్ని భాషల మీద వివరాలు ఇచ్చి ఆయా అంశాలమీద పండితుల విభిన్నాభిప్రాయాలు సేకరించి ఇచ్చారు. 'Temil numerals' preceedings of the first international conference of tamil studies kualalampur, 1966 లో మూ. ద్రా సంఖ్యా వాచకాలు తమిళంలో పొందిన మార్పులు వివరించారు.

పి. ఎస్. సుబ్రహ్మణ్యము :

"Long vowels before in Telugu bases" 1970లో తెలుగులో చేయు చేయి, కోయు మొదలైన పదాలలో యకారం ముందు దీర్ఘాచ్చు హ్రస్వాచ్చునుంచి వచ్చిందనీ, ఇటువంటి చోట్ల హ్రస్వం దీర్ఘంగా మారడం చేసి (< *కెయ్-సి) కోసి (< *కోయ్-సి) వంటి రూపాలలో యకార లోపం వల్ల జరిగిందని నిరూపించారు.

Quantitative variation in Dravidian" 1975లో నామ వాచకాలలో దీర్ఘాచ్చు హ్రస్వంగానూ ద్విరుక్త హల్లు అద్విరుక్తంగానూ మారడం వివరిస్తూ సాంబశివరావు జ్వెలబిల్‌ల ప్రతిపాదనలో లోపాలని ఎత్తి చూపారు. 'Proto Dravidian *a/*aa: Tadə-a/o, aa/oo. తొదలో అ,ఆలు నిలిచే పరిసరాలు వివరించారు. 'The Tada reflexes of Proto-Dravidian *l and *ḻ'లోతొదలో మూ. ద్రా*లకారం

ల, స లుగానూ, మూ.ద్రాశళకారం ళ కారంగానూ మారుతుందని నిరూపించి, తొదలో ల,శలతో ఉన్న పదాలు ఎరువు తెచ్చుకొన్నవని వివరించారు.

ఈయన Dravidian verb morphology (a comparative study) ద్రావిడ భాషలో క్రియా పద నిర్మాణ తులనాత్మక పరిశోధనకి ప్రాతిపదిక. ఇందులో ప్రతిద్రావిడ భాషలోను క్రియా పదాల వర్ణన ఇచ్చి దాని ఆధారంగా మూలభాషలో క్రియా ప్రత్యయాల రూపాలని పునర్నిర్మించారు. ఇందులో పద నిర్మాణంలో అనేకమైన కొత్త విష యాలు వివరించబడ్డాయి

'Two Problems in Parji verb form 1964.

'The intransitive and transstive snffixes of kui' JAOS 1965, 'The personal pronouns in Dravidian' BD CRI(1967-68),'The gender and number categaries in Dravidian"- 1969.

సుబ్రహ్మణ్యంగారు- 'Notes on Dravidian stymological notes'లో కొన్ని పద సము దాయాలులో చేయవలసిన మార్పులు సూచిస్తూ ఆ గ్రంథాలలోకి ఎక్కని తెలుగు, గోండీ భాషలలో మాటలు కొన్ని ఇచ్చారు.

'The Central Dravidian Languages'లో మధ్యద్రావిడోప కుటుంబములో ప్రత్యేకతలు వివరించి అందులో తెలుగు-కుయి భాషలని ఒక ఉప కుటుంబంగా ఏర్పరచడానికి ఉన్న ఆధారాలు ఇచ్చారు. "The Position of Tule in Dravidean"లో తుళు దక్షిణ ద్రావిడ భాషే అనీ అది మూల దక్షిణ ద్రావిడం నుంచి మొట్టమొదట విడివడిన భాష అనీ సమగ్రాధారాలతో నిరూపించారు. ఆయన Dravidian verb morphology (A comparative study 1972) చేర్చిన అనుబంధం 'Sub groups in Dravidian'లో ఈ అంశం మీద సమగ్రంగా చర్చించారు.

జి. సాంబశివరావు :

'On Proto-Dravidian morphophonenics' IJDL 1978లో కృష్ణమూర్తి, ఎమెనో, జ్వలబిల్ ఇచ్చిన సంధి సూత్రాలని చర్చించి వాటిని ప్రత్యుదాహరణలుగా కనబడే వాటికి వివరణ ఇవ్వడానికి ప్రయత్నించారు.

భారతీయ విద్వాంసులు ఆధునిక ఆర్యభాషలపై పరిశోధనలు కొనసాగించారు. ప్రణవేశసింహ అవధీ భాషను గురించి శ్రీ ధీరేంద్ర వర్మ వీరి అండదండ లతో సంహా సంప్రదింపులతో పరిశోధనను కొనసాగించారు.

సునీతి కుమార్ చటర్జీ :

ఈయన అత్యంత ప్రజ్ఞాధురీణుడు, ఇతడు అధ్యయన నిరతుడేగాదు అనేక సాంస్కృతిక సాహిత్య కార్యక్రమాలలో పాల్గొనే భారతీయ నాగరకుడు. దేశంలో విదేశాలలో తిరగటంలో వీరికి వీరే సాటి. వీరి వ్యక్తిత్వ ముద్రపడని భారతీయ విద్వాంసుడు లేడనడం అతిశయోక్తి కించిత్తుకాదు.

సునీతకుమార్ ఛటర్జీ బహుభాషా కోవిదులు, బెంగాలి, అస్సామి, బీహారీ, హిందీ, రాజస్థానీ మొదలగు భాషలలో గొప్ప పండితులు, అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన భాషాచార్యులు. కాల్డ్వెల్ ద్రావిడ భాషలకు ట్రంపు సింధీ భాషకు బీమ్స్ ఆధునిక ఆర్య భాషలకు హార్నర్ గౌడీ భాషలకు ఎలాగూ హిందీ భాషకు హిందూస్థానీ భాషకు తెస్సితోరి రాజస్థానీ భాషకు సేవచేసినట్లు శ్రీ ఛటర్జీగారు బెంగాలీభాషకు ఎనలేని సేవచేసినారు. వసుదైవ కుటుంబకమ్

మంత్రం జపిస్తూ ప్రపంచయాత్ర లోనరించిన పురుషోత్తముడు. ఆయన చనిపోయిననాడు మత గురువులందరు కలకత్తాలో వారి ఆత్మశాంతికి పరమేశ్వరుని ప్రార్థించడం ముదావహం.

ముగింపు

కాల్డ్‌వెల్ కాలంలో ఇతర పండితులు ద్రావిడ భాషలు సిథియన్ (Sythian) లేక ట్యూరానియన్ (Turanian) భాషాకుటుంబానికి చెందినవని నమ్మారు. వారు యూరప్‌లోను, ఆసియాలోను ఉన్న ఇండో-యురోపియన్, సెమిటిక్ భాషలు తప్ప మిగిలిన భాషలన్నీ ఒకే కుటుంబమని నమ్మి, దానికి సిథియన్ అని పేరు పెట్టారు. ఈ సిథియన్ సిద్ధాంతము సరి అయినదని చెప్పడానికి ఏమీ ఆధారాలు లేవు. ఈ సిథియన్ సముదాయంలో చేరిన ఫిన్నో-ఉగ్రియన్ కుటుంబానికి ద్రావిడ భాషలకి ప్రత్యేక సంబంధం ఉన్నట్లు కాల్డ్‌వెల్ చెప్పారు.

ఈ విషయంమీద తరువాత పండితులు కూడ కొంత పరిశోధన చేశారు. వారిలో బరో ఒకరు. ఆయన Dravidian studies IV : The body in Dravidian and Uralian'లో ద్రావిడ భాషలలోను యురాలియన్ భాషలలోను దేహాంగ వాచక పదాలలో ఉన్న సామ్యాలు ఎత్తి చూపారు.

బరో యురాలియన్ భాషలకి ద్రావిడ భాషలకి దేహాంగ వాచక పదాలలో ఉన్నాయని చూపిన సామ్యాలు నమ్మదగినవిగానే వున్నాయి.

ఎం. ఆంద్రోనోవ్ – Dravidian and Uralian : A Peep in to the Pre-history of language families (two) lecturs on the historicity language families.

ఈ రెండు కుటుంబాలకి పద నిర్మాణంలో కూడ సామ్యాలు ఉన్నాయని చెప్పి బరో సిద్ధాంతాన్ని బలపరచారు.

ద్రావిడ భాషలో చాలా భాషలు ఆటవికుల భాషలు అవడంవల్ల ఈ భాషలమీద పరిశోధన ఇటీవలకాలంలోనే మొదలయింది. వీటిలో కొన్నిటి మీద మన దేశాన్ని ఆంగ్లేయులు పరిపాలించే కాలంలోనే ప్రభుత్వోద్యోగులు, మిషనరీలు పరిశోధన చేసి వ్యాకరణాలు, నిఘంటువులు రచించారు. తులనాత్మక పరిశోధన చేసేవారుకూడ ఈ భాషల ప్రాముఖ్యాన్ని గుర్తించి ఇవి ఉన్న స్థలాలకి వెళ్ళి పరిశోధన చేస్తున్నారు. వీటిలోకూడ చాలా మాండలిక భేదాలు ఉండడంవల్ల, వీటిమీద భాషాశాస్త్రజ్ఞులు కానివారు చేసిన పరిశోధనలు సమగ్రం కాకపోవడంవల్ల వీటి మీద ఇంకా ఎక్కువ పరిశోధన చెయ్యవలసిన అవసరం ఉంది. సాహిత్యవంతమైన నాలుగు భాషలలో కూడ ప్రాచీన గ్రంథాలని వ్యాకరించడం, భిన్న కాలాలలో ఉన్న శాసనాల భాషని పరిశోధించడం కుల స్థల మాండలికాలలో ప్రత్యేకతలని సేకరించడం మొదలగు అంశాలమీద పరిశోధన ఇటీవల కాలంలోనే మొదలయింది. ఇటువంటి వర్ణనాత్మక పరిశోధన తులనాత్మక పరిశోధనకి పునాదికాబట్టి అది తులనాత్మక పరిశోధనని నిర్దిష్టంగాను సమగ్రంగాను వృద్ధిపొందడానికి ఉపయోగిస్తుంది.

ద్రావిడ భాషలలో వాక్యనిర్మాణంపై పరిశోధన ఇటీవలే ప్రారంభమయింది. ఈ అంశంపై పరిశోధన చేసే వారిలో ముఖ్యులు ఎస్. అగస్త్యలింగం (తమిళం) ఇ. అణ్ణామలై (తమిళం), చేకూరి రామారావు (తెలుగు), వీరుగాక ఇతర అంశాలమీద పరిశోధన చేసే పండితులుకూడ వాక్యనిర్మాణంమీద పరిశోధనలు చేస్తున్నారు.

తులసీ సదన్,
MIGT B-33,
మువ్వలవాని పాలెం, విశాఖపట్టణం-530 017.

మరుగున పడిన మాతృమూర్తి 'శర్మిష్ఠ'

— జి. వలసయ్య

భారతంలో చెప్పబడ్డ విషయాలు త్రికాలాబాధితాలై భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకి పట్టుగొమ్మలుగా విలసిల్లుతున్నాయని నిస్సందేహంగా చెప్పవచ్చును. ఆయా ధర్మాల కనుగుణంగా సజీవ పాత్ర సృష్టి చేయడంలో భారత కర్తలు కృతకృత్యులయినా అన్నిచోట్ల వాటి ఔన్నత్యానికి వివరణ స్పష్టంగా ఇవ్వబడలేదు. అట్టి పాత్రల్లో శర్మిష్ఠ పాత్ర ఒకటి.

దాంపత్య ధర్మానికి, పతివ్రత ధర్మానికి ఉత్తమ గుణశీలాలకి నిలయమైన పాత్ర భారతంలోని శర్మిష్ఠ. ఈమెలో ఎన్నో సుగుణాలున్నా గాని, ఈ పాత్ర సామాన్యంగా కీర్తించబడిందే గాని ఉత్తమంగా తీర్చిదిద్దబడలేదు. భారతంలో శకుంతల, కుంతి, ద్రౌపది మొదలయిన పతివ్రతల కేమాత్రమూ శర్మిష్ఠ తీసిపోదని చెప్పడం సత్యదూరం కాదు. శర్మిష్ఠ గుణగణాల్ని పరిశీలించే ముందు భారతంలో ఆమె ఉనికిని, అస్తిత్వాన్ని పరిశీలించడం అవసరం.

భరతవంశరాజుల్లో సుప్రసిద్ధుడు యయాతి మహారాజు. ఆయనకు శుక్రాచార్యుని గారాబపు కూతురైన దేవయాని మొదటి భార్యగా, వారికి శుక్రాచార్యుని ఆజ్ఞపై శయనసుఖం లేని దాసిగా శర్మిష్ఠ నియమితురాలై పంపబడింది. ఆ తరువాత కొన్నాళ్ళకు శర్మిష్ఠ యయాతి అభిమానాన్ని చూరగొని గాంధర్వవిధిని వివాహమాడి సంతానాన్ని పొందింది. ఆ విషయాన్ని తన తండ్రైన శుక్రాచార్యునికి చెప్పింది దేవయాని. తన ఆజ్ఞను మీరినందుకు శుక్రాచార్యుడు ఆగ్రహోదగ్రుడై 'నీకు వార్ధక్యం సంప్రాప్తించు గాక' అని యయాతికి శాపమిచ్చాడు. దానికి యయాతి మిక్కిలి పరితపిస్తూ తనకు దేవయానిపై భోగకాంక్ష ఇంకా తీరలేదని శాపోపశమనాన్ని కలిగించమని వేడుకుంటాడు. అప్పుడు శుక్రాచార్యుడు ప్రసన్నుడై నీ కుమారులలో ఎవ్వరైనా నీ ముసలితనాన్ని స్వీకరించి (ముదిమిని వారికిచ్చి) విషయోపభోగాల్ని అనుభవించమని చెప్తూ, అట్టి త్యాగధనుడే నీ రాజ్యానికి వారసుడవుతాడు. వంశానికి మూలపురుషుడవుతాడని చెప్పి శాపోపశమనం కలిగించాడు. శుక్రుని శాపోపశమనాన్ని శిరసావహించుకొని యయాతి తన కుమారులైన యదు, తుర్వసుల్ని (దేవయాని వల్ల కలిగిన సంతానం) ద్రుహ్యానుపూరుల్ని (శర్మిష్ఠ వల్ల కలిగిన సంతానం) తన ముదిమిని గ్రహించి, యౌవనాన్ని ప్రసాదించమని పేరుపేరున వేడుకోగా పూరుడు తప్ప మిగిలిన వారందరూ తమ తండ్రిని హేళన చేస్తూ తిరస్కరించారు. పూరుడు మాత్రం తండ్రి ఆజ్ఞను శిరసావహించి ఆతని అభీష్టాన్ని నెరవేర్చాడు. పూరుని దగ్గరుండి యౌవనాన్ని గ్రహించి యయాతి 'సహస్ర వర్షంబులు' యౌవన సౌఖ్యాల్ని అనుభవించి ఆ తరువాత దానిని తన కుమారునికిచ్చేసి, అతనికే పట్టాభిషేకం చేసినట్లుగా భారతంలో చెప్పబడింది.

పై సంక్షిప్త వృత్తాంతాన్ని బట్టి యయాతి మహారాజుకు అభిమాన పాత్రమైనప్పటికీ, మిక్కిలి అనుకూలవతియూ అయిన పాత్ర శర్మిష్ఠయే. ఈమె భరించరాని కష్టాల్ని భరించి భర్త అభిమానానికి పాత్రమై భావిభరతవంశ కీర్తి ప్రతిష్ఠలకు మూల

మైన ఉత్తమ సంతానాన్ని పొందింది. శర్మిష్ఠ గుణగణాల్ని గుర్తించిన కాళిదాసు గారు అభిజ్ఞాన శాకుంతలంలో కణ్వుడు, శకుంతలని అత్తవారింటికి పంపుతూ 'యయాతి రివ శర్మిష్ఠా భర్తుర్బహుమతా భవ సుతంత్వమపి సమ్రాజం చక్రవర్తినమాప్నుహి' అని దీవించినట్టుగా చెప్పారు. ఈ వాక్యం ద్వారా శర్మిష్ఠ పరువు ప్రతిష్ఠలని భరతభూమిలో నిలబెట్టారు కాళిదాసు గారు. స్త్రీకి భర్త అభిమానం పొందడం, ఉత్తమ సంతానాన్ని పొందడం కంటే ఉత్కృష్ట కార్యం ఆమె జీవితంలో వేరొకటి లేదు.

కాని, 'ధర్మ తత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని యధ్యాత్మవిదులు వేదాంతమనియు, నీతి విచక్షణుల్ నీతిశాస్త్రంబని ....' భారతం కొనియాడబడినట్లు వక్కాణించిన నన్నయ గారు శర్మిష్ఠ ధర్మ నిరూపణ విషయంలో శ్రద్ధ వహించలేదేమో! కుమార సదృశుడైన పూరుని యవ్వనంతో యయాతిద్వారా అభిమత సౌఖ్యాల్ని తీర్చుకోవడానికి దేవయాని మాత్రం ఎంతో ప్రీతి పడింది, కాని కేవలం తన గర్భవాసంలోనే జన్మించిన, ధర్మస్వరూపుడైన పూరుని యవ్వనాన్ని గ్రహించిన తన భర్తతో పొందుకు ఇష్టపడలేదు శర్మిష్ఠ. శర్మిష్ఠే కాదు, అసలు నిసలైన ఏ భారతీయ మాతృమూర్తి కూడా సహించదు, సహించబోదు.

ఈ సందర్భంలో శర్మిష్ఠ క్లిష్టస్థితిని, మానసిక ప్రవృత్తిని ఏ భారత కర్తలు వివరించలేదు. ఈ సంఘటల్ని తీసికొని భారతీయ మాతృమూర్తికి ప్రతీకగా 'శర్మిష్ఠ' అనే నాటికను ధర్మబద్ధంగా వెలయించారు దీక్షితులు గారు. పరస్పరమూ తమ ప్రాయాల్ని మార్చుకున్న యయాతి పూరుల శారీరక మానసిక ప్రవృత్తులతో సంచరించే తీరు, ఆ స్థితిలో శర్మిష్ఠ తన భర్త, కుమారుడి పట్ల ద్వంద్వాభినయం చేయడమనేది చాలా విచిత్రమైన సన్నివేశం. ఇది నాటికా నిర్మాణానికి అనుగుణమైన సంఘర్షణాత్మక, సందేశదాయక ఇతివృత్తం.

తన తండ్రి ముసలితనాన్ని గ్రహించిన పూరుని పాత్రతో ఈ నాటిక ప్రారంభమవుతుంది. పూరుడు వృద్ధాప్యంలో తాను పడుతున్న పాట్లన్నీ తన తల్లి శర్మిష్ఠతో వివరిస్తూ, తన తండ్రి మాట జవదాటలేక తన యౌవనాన్ని ఆయనకు ధార పోశాననటాడు. నీ యౌవనాన్ని గ్రహించింది ఆయన సౌభాగ్యానికి కాదని 'నీ తండ్రి గారికి ముసలితనమైనా ఒక్కటే, యౌవ్వనమైనా ఒక్కటే. దానికోసం ఇదంతాను- ఆ దేవయాని కోసం' అంటుంది శర్మిష్ఠ. దేవయాని ఎవరితోను ఏ సంబంధం లేకుండానే తన కోర్కెలన్ని సిద్ధింపజేసుకుంటుంది. చేయకపోతే తండ్రితో చెప్పి శాపం పెట్టిస్తుంది. 'నేరక చేసిన చిన్నపనికి ఆజన్మం నేను దాస్యము చేస్తున్నాను గదా; ఎటువంటి సుఖాలు ఎరుగను గదా! నీ తండ్రిగారు గౌరవిస్తున్నారనే కదా నాయనా నీకు ఈ అవస్థ వచ్చింది. నా జన్మము అంతా దానికి ధారపోశాను. నీ యౌవనమంతా నీవు నీ తండ్రి ద్వారా దానికి ధారపోశావు' అంటూ తాను దాసి కావడానికి, పూరునికి ముదిమి రావడానికి దేవయాని స్వప్రయోజనాలే ముఖ్య కారణమని స్పష్టంగా చెప్పుతుంది శర్మిష్ఠ పూరునితో. శర్మిష్ఠ పూరుల సంభాషణ ద్వారా పాఠకునకు (ప్రేక్షకునకు) సంక్షిప్తంగా పూర్వవృత్తాంతం తెలుస్తుంది.

ఆ తరువాత పూరుడు తన తల్లితో ముదిమి వల్ల దుర్భరమైన కష్టాల్ని అనుభవించవలసి వస్తుందనీ, అయినా ఈ కష్టాలన్నీ నా తండ్రిగారు అనుభవించకుండా, నేనే అనుభవిస్తూ ఆయనకి సౌఖ్యాన్నిచ్చినందుకు చాలా సంతోషంగా ఉందంటాడు. అంతేగాక 'నా యౌవ్వనాన్ని బలిగా సమర్పించి నీకు దాస్య విమోచనమూ, నాకు సర్వాభీష్టములూ సంపాదిస్తూ వున్నానని' తల్లితో చెప్పి ఊరడింపు కలిగిస్తాడు. ఈ విధంగా తల్లిదండ్రుల అభీష్టాల్ని నెరవేర్చి వారి కష్టాల్ని పంచుకొని, సౌఖ్యాల్ని చేకూర్చే పుత్రరత్నమే పూరుడు. ఇంతకంటే సుపుత్రుడు లోకంలో పుట్టనే పుట్టడనడం వాస్తవం కదా!

లోకదృష్టిలో యయాతి శర్మిష్ఠల సమాగమం ధర్మబద్ధం కాదేమో? ఒని పూరుడు తన సంశయాన్ని తల్లి శర్మిష్ఠను అడుగగా 'హృదయము కలిసిన గాంధర్వము మా వివాహము. మా వివాహానికి ఫలముగా మాకు ధర్మమే పుత్రరూపముగా ఉదయించినది. అని 'ఆ ధర్మమూర్తివి నీవే కదా! అది ఎట్లా అంటే ధర్మము కోసమే నీ యౌవనము నీ తండ్రికి ధారపోశావు. ధర్మస్వరూపుడైన నా భర్త ముకిమి నీలో ప్రవేశించినది' అని శర్మిష్ఠ సమాధానం చెబుతుంది.

పై వాక్యాలవల్ల యయాతి శర్మిష్ఠల వివాహం మనసులు కలిసిన గాంధర్వ వివాహం అనీ, అది అంతకు ముందు జరిగిన యయాతి దేవయానుల బలవంత వివాహం కాదని, తమ వివాహం ధర్మబద్ధమవడానికి నిదర్శనం ధర్మస్వరూపుడయిన పూరుడు జన్మించడమే అని ఋజువు చేస్తారు దీక్షితులు గారు శర్మిష్ఠ పాత్ర ద్వారా.

దీక్షితులు గారు శర్మిష్ఠ పాత్ర సృష్టి నూతన వ్యాఖ్యానంతో పొందుపర్చారు. యయాతి తన కుమారుని యౌవ్వనాన్ని స్వీకరించి, శర్మిష్ఠతో ప్రేమకలాపాన్ని జరపడానికి వస్తాడు. కాని శర్మిష్ఠ స్వాగతం చెప్పదు. మాటాడదు కూడా. 'అనుభూతి సౌఖ్యములు స్మృతిపథమునకు రాగా కష్టములు రాగలవనే భయము కూడా విడిచి నా మనస్సు నీ దగ్గరికి లాగుకువచ్చింది మనోహారిణి!' అంటాడు యయాతి మహారాజు. శర్మిష్ఠ మాత్రం తన బ్రతుకంతా తప్పులతో అల్లుకుపోయిందని, తాను ఏ పని చేసినా తనకో, తన వారికో కష్టాలొస్తున్నాయని, నా కుమారుల శ్రేయస్సు కొరకు నేను మౌనవ్రతం పూనుతున్నానని చెబుతుంది. తన కోసం ఈ ఒక్కసారి వ్రతభంగం చెయ్యమని యయాతి కోరుతాడు. అప్పుడు శర్మిష్ఠ నీకుప్రబోధం కలగడానికి నేను తాత్కాలికంగా మౌనవ్రతాన్ని త్యజిస్తున్నానని చెప్తూ, తాను మౌనవ్రతం పూనడానికి గల కారణాలు వివరంగా చెబుతుంది. వాటన్నింటినీ విన్న యయాతి మహారాజు అపచారాలు ఉంటే క్షమించమని మునిపటిలా ప్రణయభిక్ష పెట్టమని ఆమెను వేడుకొంటాడు.

యయాతి ధర్మస్వరూపుడయ్యా, తన కుమారుని యౌవ్వనాన్ని గ్రహించి శర్మిష్ఠ ఎదుట నిలిచిన మరుక్షణమే యయాతి ధర్మం క్షీణించి, పూరుని ధర్మం పెంపొందిందనీ, శర్మిష్ఠ పాత్ర ద్వారా పలికిస్తారు దీక్షితులు గారు. అంతేగాక 'దేవయాని భర్త ఒకప్పుడు నాకు భర్త అయినందుకు వగస్తున్నాను' అంటుంది శర్మిష్ఠ. దేవయాని శర్మిష్ఠలు తన్ను కోరి భర్తగా చేసుకొన్న వారే అని రాజనగా 'దేవయాని అవకాశవాదనియూ అంతకు ముందే కచునకు తన హృదయాన్ని అమ్మి 'నీతో వివాహం చేసుకున్న'దని చెప్పుతుంది. తనతో సరస సల్లాపాలాడడానికి వచ్చిన యయాతితో 'నా కొడుకు యౌవనాన్ని కొల్లగొట్టి ఆ యౌవనముతో నాకు సౌఖ్యమియ్యడానికి వచ్చిన నీవు నాకు భర్తవు కావని, దేవయానికి భర్తవని' ఎత్తిపొడుస్తూ 'కచుని మోహించింది. నిన్ను చేబట్టింది. నీ ద్వారా నా కొడుకు యౌవనాన్ని.......కాజేసింది.' అని దేవయాని శీలాన్ని బహిర్గతం చేసింది శర్మిష్ఠ.

యయాతి ఎంత విన్నవించుకొని మాటలాడిన ఆయనతో పునస్సమాగమానికి తిరస్కరిస్తుంది. ఒకనాడు తన జీవితానికి సార్థకత చేకూర్చమని యయాతితో వేడుకున్న శర్మిష్ఠ నన్నయగారి మాటల్లో చెప్పాలంటే —

నీలగళోపమాన! కమనీయగుణోన్నతి(జెప్పుకాలున
న్నేలినదేవయానికి నరేశ్వర! భర్తవు, గాననాకునుం
బోలగభర్తవీవ; యిదిభూనుత! ధర్మపథంబునిక్కువం
బాలును దాసియున్ సుతుడునన్నవి పాయని ధర్మ
మూల్ మహిన్

అలాంటి శర్మిష్ఠ నేడు శుక్రాచార్యుని ప్రకోపంవల్ల సేవించవలసినదై, దాస్యాన్ని స్వీకరించింది. దేవయానికి దాస్యాన్నిచ్చిన. యయాతిని వరిస్తుంది. ఇంత వట్టి శర్మిష్ఠ ప్రేమ దేవయాని ప్రేమవలె కేవలం కామ సౌఖ్యానికి సంబంధించినది కాదు. ధర్మానికి నీతికి కట్టు పడ్డ స్పష్టమౌతుంది. అందుకే ముసలివాడైనా తాను ప్రేమించిన యయాతి తన్ను స్వీకరిస్తేనే, అందువల్లనే అతని ప్రేమకు పాత్రురాలు అయ్యాకనే. అతనిపై ప్రతిఅనుభవంలోనూ ప్రేమాస్పదాన్ని పంచి పెంచాలని శర్మిష్ఠ ప్రయత్నిస్తుంది. కానీ ఈ రెండవసారి వృద్ధాప్యమువంటి యయాతి మహారాజు కుమారుని యౌవనాన్ని గ్రహించినాడు, అతన్ని ప్రేమాస్పదుడా కేవలం కాముకుడనే అని అనుకున్నదే. అతనిపై అంతకు ముందవున్న ప్రేమభావాన్ని కలిగించలేక పోతున్నా నని బాధితంగా చెబుతుంది శర్మిష్ఠ

అప్పుడు నీ భర్త ఎవరని శర్మిష్ఠని రాజు ప్రశ్ని స్తాడు. యయాతి మహారాజే నా భర్త అంటూ, కాని ఇప్పుడు నీ దేహము యయాతిది. నీ మనస్సు యయాతిది. ప్రేమకు నీ మనస్సు పూరిగాత్రే యౌవ నము నా కొడుకుది.' అందువల్ల 'నీది నా కొడుకుప నేను చూడగలుగుతున్నాను నా కొడుకు యౌవనాన్ని అనుభవించేటంత శక్తికి నేను ఒప్పుకోలేను' అని నిక్కచ్చిగా యయాతి మహారాజుకు బుద్ధిచెప్పి పంపు తుంది శర్మిష్ఠ. శర్మిష్ఠ ధర్మమూ, నీతి నియమాల ముందు నీతిబాహ్యమైన యయాతి కామమూ, ప్రేమ కలాపాలన్నీ పటాపంచలైపోయాయి.

యయాతి చరిత్రలాంటివి లోకంలో నిత్యమూ జరుగుతూనే ఉంటాయి. దేవయానిలాంటి గారాబపు కుమార్తెలు, విచిత్ర చేష్టాసంపన్నులూ ఉంటారు. యయాతి మహారాజులాంటి కామాతురులైన వ్యక్తులూ ఉంటారు. మరి తన యౌవనాన్ని తన తండ్రికి ధార పోసి, ముదిమిని గ్రహించే పూరుడులాంటి త్యాగ శీలురు, ధర్మవ్రతులు మిక్కిలి అరుదు. ఇట్టి త్యాగం పూరుని వ్యక్తిత్వానికే నిదర్శనం కాక భరత వంశా నికే వన్నె తెచ్చి పెట్టింది. కాని యయాతి శర్మిష్ఠల కుమారుడైన పూరుని యౌవనాన్నే యయాతి గ్రహించి, శర్మిష్ఠతో ప్రణయ కలాపాలకి పాల్పడడ మనేది ఒక్క భారతీయ సాహితీ సంప్రదాయంలోనే కాదు, ప్రపంచ సాహితీ సంప్రదాయంలో లేని విచిత్ర సంఘటన. ఇట్టి స్థితిలో ఉత్తమ ఇల్లాలుగా శర్మిష్ఠ గురుతరమైన బాధ్యత కలిగిఉంది. శర్మిష్ఠ అటు దేవ యాని చేష్టలకు, ఇటు యయాతి మహారాజు చేష్ట లకూ బుద్ధిచెప్పి, ఆమెద్వారా నీతి ప్రబోధం చేయిం చారు దీక్షితులుగారు. అందువల్లనే 'వ్యక్తినీతి సంఘ నీతిని మించి వుండవచ్చు, అప్పుడు వ్యక్తినీతి సంఘ నీతిగా మారిపోతుంది' అని శర్మిష్ఠనోటినుంచి పలి కించి దానికి దీటైన రూపంగా శర్మిష్ఠ పాత్రని సృష్టిం చారు.

ఈ విధంగా భారతంలో మరుగునపడిన మాతృ మూర్తి శర్మిష్ఠను తీసుకొని, మారుతున్న సామాజిక విలువల కనుగుణంగా భారతీయ మాతృమూర్తి ధర్మాన్ని గుర్తెరిగించి తదనుగుణంగా వ్యాఖ్యానిస్తూ శర్మిష్ఠ పాత్రను అద్భుతంగా తీర్చిదిద్దారు చింతా దీక్షి తులు గారు.

రిసెర్చి స్కాలర్ హాస్టల్-89
ఆంధ్రాయూనివర్సిటీ
వాల్తేరు-8

మడుగు

మూలం ;
మొపాసా

అనువాదం :
ఎన్. మయూరి

"దౌర్జన్యంగా పైబడి కొట్టి హత్యచేశాడు" ఈ నేరం మోపబడి లెపోల్డ్ రేనార్డ్ అసైజ్ కోర్టులో నిలబడాల్సి వచ్చింది. కుర్చీలకు, సోఫాలకు కుషన్లు, వాకిళ్ళకు కర్టెన్లు తయారుచేసి అమర్చటం అతని ఉద్యోగం.

అతని చుట్టూ ప్రముఖ సాక్షులైన చంపబడిన వ్యక్తి భార్య మేడమ్ ఫ్లామెచీ, బీరువాలు తయారు చేసే లాడ్యురో, సీసపుపని చేసే జీన్ దర్మంట్ ఉన్నారు.

ముద్దాయిదగ్గరే అతని భార్య నల్లటి దుస్తుల్లో నిల్చొని ఉంది. ఆమె వికారంగా కోతికి ఆడవేషం వేసినట్లుగా ఉంది.

ఇదీ లెపోల్డ్ రేనార్డ్ ఆ సంఘటనను వివరించిన తీరు :

"భగవంతునికి తెలుసు! అదంతా అనుకోకుండా జరిగింది. అది నా తప్పుకాదు. నేను కావాలని చేయలేదు. నిజానికి ఋజువు లేదు ప్రభూ! నేను నిజాయితీ పరుణ్ని కష్టపడి పనిచేసేవాణ్ని. నా వృత్తి కుర్చీలకు, సోఫాలకు కుషన్లమర్చటం. అదే వీధిలో నేను పదహారేళ్ళుగా ఉంటున్నాను. నేనందరికీ తెలుసు. నేనంటే అందరూ ఇష్టపడతారు, గౌరవిస్తారు. ఇంతకుముందే నా చుట్టుపక్కలవాళ్ళు దీనికి సాక్ష్యమిచ్చారుకదా! శవాల్ని మోసేవాడు కూడ అదే చెప్పాడు. వాడికి ముఖస్తుతి చేతకాదుకదా. నా వృత్తిలో నాకు సంతోషం ఉంది. బాగా పొదుపు చేస్తాను. నాకు నిజాయితీ పనులంటే ఇష్టం, నీతి తప్పని వేడుకలంటే ఇష్టం అదే నన్ను ఇరుకులోకి దింపింది. నా ఖర్మ! కానీ నేను కావాలని చేయలేదు కాబట్టి నేను తలదాచుకోవలసిన అవసరం లేదు.

"గత ఐదేండ్లుగా ప్రతీ ఆదివారం నేనూ, ఇదుగో ఇక్కడే ప్రస్తుతం హాజరైనటువంటి నా భార్య 'ప్యాసీ'కి వెళ్తున్నాం. కొంత గాలి మార్పు ఉంటుందని. అంతేకాక మా ఇద్దరికీ చేపలు పట్టటమంటే పిచ్చి సరదా. ఇదుగో ఆ వ్యసనాన్ని నాకు ఈవిడే అంటించింది. దానికి నాకంటే ఆ పనే ఎక్కువ ఇష్టం, దాని కళ్ళుమాడిపోనూ! అదే ఈ రగడకంతా మూల కారణం. ఏం జరిగిందో చెబితే మీకే తెలుస్తుందిగా!

"నేను బలిష్ఠమైన మనిషిని, సరదా మనిషిని. నాలో ద్వేషం కాగడా పెట్టి వెదకినా కన్పించదు. కానీ అది, ఓరి దేముడా రూపవతేం కాదు, సన్నగా, బక్కగా ఉంటుంది కాని విషపూరితమైంది. కుత్సితురాలు. దానిలో సుగుణాలు లేకపోలేదు. ఒప్పుకొంటాను. మగనికి వ్యాపారంలో పైకి రావటానికి ఉపయోగపడే సుగుణాలు అవి. కాని ఆమె కోపముంది చూశారూ — మా చుట్టుప్రక్కల వాళ్ళనడగండి చెబుతారు. లేదా ఇప్పుడే నా వైపు సాక్ష్యం చెప్పిన మా సంరక్షకురాలిని అడిగినా చెబుతుంది.

"రోజూ నా మెత్తదనం చూసుకొని నాపైబడి ఇతరుల మీద చాడీలు చెప్పేది. "వాళ్ళలా అంటే నేను పడి ఊరుకునేదిలేదు ......" నేనామె మాటలు వినిన

చెట్టు ఉండే చెంబు మూసు మట్టి మూత్రాలైనా చేసి ఉండేవాడిని

మేడమ్ రేచల్ అందుకొంది.

"అవును, ఏమైనా అను, ఎవరు అభ్యర్థి నవ్వుతారో వాళ్ళే ఎక్కువసేపు నవ్వుతారు."

ఆమె వైపుకు పోకుండా తిరిగాడు రేచల్.

"అప్పుడు నా ఇష్టమొచ్చింది చెబుతాను. దోమల్లో నిండుకున్నది సీసాకాదు."

"జట్టివైపుకు తిరిగి తన కథను కొనసాగించాడు.

'ఇక నా కథ కొస్తాను, అలా మేము ప్రతి శని వారం సాయంత్రం 'ప్యాలెస్'కి వెళ్ళేవాళ్ళం తరవాతి ఉదయాన్నే చేపలు పట్టటానికి, అది మాకో అలవాటై పోయింది. మా చెంపర ప్రకృతి అనవమ్ము. ఇలా ఉండగా ఈ వేసవికి మూడేండ్ల క్రితం నేనొక అద్భుత మైన స్థలం కనుగొన్నాను. చెట్ల క్రింద ఎనిమిదో పదో అడుగుల లోతుగల ఒడ్డుకోపలి వరకు కంద్రాలున్న చేపల గుంపులతో సుబాకిస్తున్నటువంటి ఒక మడుగు. అది జాలరుల స్వర్గం అనవమ్ము. ఈ మడుగు ప్రభూ! దాన్ని నేను కొలంబస్ అమెరికాను కనుగొన్నట్లు కనుగొన్నాను. కాబట్టి దాన్ని నా సొంత ఆస్తిగా పరిగణించాను ఈ జిల్లాలో అందరికీ ఆ విషయం తెలుసు. ఎవరూ నా హక్కును ప్రశ్నించలేదు. పోటీకి రాలేదు—ఇతరుల భూముల్లో దొంగతనాలకు పేరుబడ్డ ఫ్లామో (అతన్నెవరూ తప్పుపట్టటం లేదు) కూడ.

"సరే అలా ఆ ప్రదేశానికి నేనే సొంతదారునైనట్టు ప్రతివారం వెళ్ళిరావడం వాడుకైంది. శనివారం రాగానే నేను నా భార్యతో డిలైలా నెక్కేవాడ్ని. డిలైలా నా పడవపేరు. నేను దాన్ని ఫోర్నెషన్ దగ్గర చేయించుకొన్నాను. అది తేలిగ్గాను తిన్నగాను ఉంటుంది. ముందు చెబుతున్నట్లుగా మేం డిలైలా ఎక్కి మడుగుకు ఎరవేసిరావటానికి బయలుదేరాం

ఎవ్వరూ నా అంత బాగా ఎర చూపలేరు. ఈ విషయం నా మిత్రులందరికీ తెలుసు. మీకు నేను ఎలగా ఏం వాడతానో తెలుసుకోవాలని ఉంది కదూ! ఏమను కోకండి. అది నేను చెప్పలేను. కానీ ఇప్పుడు జరి గిన ప్రమాదంతో పాత్ర ఏమిలేదు అది నా రహస్యం. రెండువందల మందికి పైగా పై ప్రశ్న వేశారు నాకు. నన్ను త్రాగించి నా రహస్యం బయటకు లాగాలని చూశారు నా ఎర రహస్యంకోసం ఎన్నో ఎర చూపారు. కానీ చేపలు ఎలా పైకివస్తాయో మీరు చూసి తీరాలి. నా భార్యకు మాత్రమే ఆ రహస్యం తెలుసు. ఆమె దాన్ని ఎవ్వరికీ చెప్పదు, అంతేనా మిలీ?"

జట్టి అడ్డుచెప్పాడు

"తొందరగా అసలు విషయానికి రా"

నిందితుడు చెప్పదొడగాడు : ఆ వస్తున్నా! వస్తున్నా, అవేలా ఉండగా శనివారం జూలై ఎని మిదిన. ఐదుగంటల ఇరవై నిమిషాల రైలందుకొని భోజనానికి ముందే ఎరచూపటానికి బయలుదేరాం. ఎప్పటిలాగానే, వాతావరణం అనుకూలంగా కన్పిం చింది. నేను మిలీతో అన్నాను "రేపటికి వాతావరణం అనుకూలంగా ఉండనిపిస్తోంది. "ఆమె అంది ఫరవా లేదు" మామధ్య సంభాషణెప్పుడూ అంతకుమించి ఉండదు.

"ఆ తర్వాత మేం భోజనానికి వెళ్ళాం. నాకు చాలా ఖుషీవేసింది. దాహం అనిపించింది ప్రభూ అదే అంతటికీ మూలం. మిలీతో అన్నాను. "చూడు మిలీ, వాతావరణం ఆహ్లాదంగా ఉంది, నేనొక 'నైట్ క్యాప్' తీసుకుంటే ఎలా ఉంటుంది." అని. నైట్ క్యాప్ అని దాన్నెందుకంటారంటే దాన్నెక్కువగా పుచ్చుకుంటే అది నైట్ క్యాప్‌లా పనిచేసి మనం నిద్రించకుండా చూస్తుంది, అందుకు, (అది తెల్లటి చవకైన సారా)

"ఆమె అంది 'నీ ఇష్టమొచ్చినట్లు చెయి. కాని రాత్రి పూటంతా నువ్వు రేపు తొందరగా లేవలేక పోతే....' అంటూ రెక్కె. రైటే, తెలివైన సలహాయే. నేనొప్పుకుంటా. కానీ నేను నా కోరికను అదుపులో ఉంచుకోలేక త్రాగాను. దాంతో మొదలైంది కథ. సరే నాకు నిద్రపట్టలేదు రెండు గంటలవరకు నిద్ర రాలేదు ఆ మధనపడ్డపు సాధాన్ని. ఇంతలో ఎంత గాఢ నిద్రలోకి జారుకున్నానంటే ఎవ్వరూ నన్ను నిద్ర లేపలేకపోయేవాళ్ళు

"అసలు విషయానికొస్తున్నా. నా భార్య నన్ను ఆరుగంటలకు నిద్రలేపింది. పరుపుమీంచి గెంతి బ్రీజెక్స్, స్వెట్టరు వేసుకున్నాను. మొహం మీద నీళ్ళు చల్లుకొని డిల్లైలా వెళ్ళాం. నా మడుగు దగ్గరకు వెళ్ళగా అది అప్పటికే ఆక్రమింపబడి ఉంది. మూడేళ్ళుగా ప్రభూ, అలాంటిపని జరగలేదు. నా సమక్షంలోనే నన్ను దోచుకుపోతున్నట్టు అనుభూతి చెందాను. నేనరిచాను. "కొంపలంటుకు పోతున్నాయి." నా భార్య అసహ్యంగా ప్రవర్తించసాగింది. 'నీ నైట్ క్యాప్ సంగతి ఇప్పుడు చెప్పు. నేనేం చెప్పా త్రాగుబోతు వెధవా! ఇప్పుడు నీకు సంతోషంగా ఉందా మొద్దుమొహమా!'

"బదులిచ్చేందుకేమీ లేదు నాకు. ఆమె అన్నదంతా నిజమే. అయితే ఆ ప్రదేశానికి వెళ్ళి మిగిలిపోయిన చేపలకోసం ప్రయత్నిద్దామనుకొన్నా. వాడికి ఏమీ దొరక్కపోవచ్చు వాడు వెళ్ళిపోవచ్చు.

'వాడు బక్కగా ఉన్నాడు నావికుల దుస్తులు వేసుకున్నాడు, పెద్ద వెడల్పాటి టోపీ పెట్టుకున్నాడు. వాడి భార్య లావుగా ఉంది. ఆమె వాడి వెనుగ్గా ఉండి కుట్టుపని చేస్తోంది.

"వారికి దగ్గరగా మేం నిలబడటం చూచి ఆమె చిన్నగా గొణగసాగింది

"నది మీద ఇదొక్కటే చోటు ఉన్నట్టుంది."

"ముందే మొళ్ళమీదున్నట్టున్న నా భార్య దెబ్బకు దెబ్బకొట్టింది: మర్యాద తెలిసిన వాళ్ళు ప్రత్యేకించి ఉంచబడిన ప్రదేశాల్లో తిష్ఠవేసేటప్పుడు ముందు చుట్టుపక్కలవాళ్ళనడిగి అక్కడి ఆచారాలను తెలుసుకుంటారు."

నాకు రగడ ఇష్టముండదు కాబట్టి ఆమెతో అన్నాను, "నోర్మూసుకో మిలీ. వివాదించకు. ఏమౌతుందో మనమూ చూద్దాం."

మేము డిల్లైలాను నీటి మొక్కల దిగువకు తీసుకు వెళ్ళి ప్రక్క ప్రక్కనే వాళ్ళతోపాటు చేపలు పట్టడం ప్రారంభించాం.

"ఇక్కడ ప్రభూ! నేను వివరంగా చెప్పాల్సి ఉంది.

"ఓ ఐదునిముషాలు గడిచేలోగా నా ప్రక్కవాడు దాదాపు నా తొడంత పెద్దదైన చేపను పట్టాడు. నా గుండె దడదడలాడింది. నా ఒదురంతా చెమటపట్టింది. మిలీ నాతో అంది" అక్కడ చూడు, త్రాగుబోతు మొహమా, దాన్ని చూశావా?"

'అదే సమయంలో చేపలు పట్టే కళలో ఇష్టమున్న కూరగాయలమ్మే బ్రూపాయిస్ పడవలో అటుగాపోతూ నా కేసి అన్నాడు. "రేనార్డ్, నీ ప్రదేశం ఇంకెవరో ఆక్రమించారా?" అని. 'అవును: బ్రూ కొందరు మనుషులకు వాళ్ళేం చేస్తున్నారో వాళ్ళకే తెలియదు."

ప్రక్కవాడూ, దున్నపోతులాగున్న వాడి భార్య వినన్నట్లు నటించారు.

మరల జడ్జి అడ్డుకొన్నాడు.

'జాగ్రత్త, ఇక్కడ హాజరైవున్న పెద్దమనిషిని అవమానిస్తున్నావు.

'క్షమించండి, ఆవేశంలో అలాఅన్నట్టు తెలీలేదు.'

"ఇంకో పదిహేను నిమిషాల్లో అతనికి ఇంకో చేప దొరికింది, ఇంకొకటి, పది నిమిషాల తర్వాత మరొకటి.

''పదునుతో ఏదుపొస్తోంది. పిలీ ఉడికిపోతోంది. నన్ను ఊరికే సాధించడం మొదలు పెట్టింది. ''మప్పొద్దు ఉన్నావెందుకు, నీ చేపలను వాడు దొంగి లిస్తుంటే కనపట్టం లేదా, ఆహ కనపట్టం లేదా అంట. నీకు పనికి ఒక ముక్కకూడా రాదు. కనీసం కప్పైనా దొరకదు. తలుచుకొంటే నా పొట్టంతా మంటలు లేస్తున్నాయి.'

''నా కనిపిస్తుంది పన్నెండు వరకు కాదుకాని ఉండే మధ్యాహ్నం భోజనానికి వాడు ఇంటికి వెళ్తాడు కదా ఈ దొంగముండావాడు. మళ్ళీ నా ప్రదేశం నా సొత్తు అవుతుంది'' అన్నాను. ప్రభూ, మేము ప్రతి ఆదివారం వనభోజనం చేస్తాం. మా భోజనం మేం ఇక్కడికే తెచ్చుకుంటాం'' పన్నెండు గంటలు కొట్టింది. అతడు ఒక న్యూస్ పేపర్‌లో కోడిమాంసం తెచ్చుకున్నాడు. తింటూ ఇంకొక చేపను పట్టాడు.

మేమూ నేనూ కూడ ఏదో ఎంగిలిపడ్డాం. తిండి సయించలేదు. ఆ తర్వాత, తిన్నది జీర్ణించుకోటానికి నేను పేపరందుకున్నాను. ప్రతి ఆదివారం ఒడ్డున నీడలో కూర్చొని 'గిల్‌బాస్' చదివే అలవాటుంది. అదీనం తెలుసుగదా కౌలంబైన్ రాసే ఆర్టికల్ వచ్చే రోజు అది. నేను ఆ రచయిత్రి నాకు తెలుసునని చెప్పి నా భార్యను ఏడిపిస్తుంటాను. నిజానికి ఆమె నాకు తెలియదు. నేనామెను చూడలేదు. ఐతేనేం ఆమె చాలా బాగా వ్రాస్తుంది. ఆమె ఏం చెప్పినా వాస్తవానికి దగ్గరగా ఉంటుంది. ఏది ఏమైనా నాకామంటే ఇష్టం. అంతబాగా వ్రాసేవాళ్ళు చాలా అరుదు.

ఆలా నేను నా భార్యను ఆటపట్టిస్తుంటే ఆమె కోపం ఆకాశాన్నంటింది. దాంతో నేను ఆపేశాను.

''ఆ క్షణంలో ఇక్కడున్న మా సాక్షులు లాప్టురో డూరాంట్ నదికి అవతలివైపుగా వచ్చారు. మాకు ముఖపరిచయం ఉంది. వాడలాగే చేపలు పడుతూనే ఉన్నాడు, వాడెన్ని పట్టాడంటే నాకు ఉండబట్టలేదు. వాడి భార్య వాడితో ఇలా అనటం నా చెవిని పడింది. అబ్బా ఏం మడుగు ఇది! మనమెప్పుడు ఇక్కడికే వస్తామండీ!'

'నా వెన్నెముకలోంచి జలదరింపు కలిగింది నా భార్య నన్ను సాధించడం ఎక్కువచేసింది. నీవు మగాడివే కాదు, నీకు ధైర్యమేలేదు నీవొక పిరికి వాడివి.'

నేనన్నాను. ''మనం ఇక్కడనుండి వెంటనే పోవటం మంచిది. లేకపోతే నేను పశ్చాత్తాప పడాల్సి నటువంటి పని చేయాల్సి ఉంటుంది.

''ఆమె నా చెవిలో అరిచింది. 'నీవు మగాడివే కాదు. ఇప్పుడు నీ ప్రదేశాన్ని ఇతరులకు వదలి పారి పోతున్నావా ద్రోహీ !'

''నన్ను పట్టాల్సిన చోటే పట్టిందావిడ.

''ఇంతలో వాడు ఇంకొక పెద్ద చేపను పట్టాడు.

దాంతో నా భార్య తనలో తాను మాట్లాడుకుంటు న్నట్లుగా మళ్ళీ ప్రారంభించింది. 'దీన్ని చేపలను దొంగిలించటం అంటారు, మన మెంతగానో ఎరవేసి ఉంచాము కదా! కనీసం మనం ఎరవేయటానికయిన ఖర్చయినా మనకు వాళ్ళు ఇవ్వొచ్చుకదా.

''దాంతో వాడి లావాటి భార్య అంది ఏమండీ మమ్మల్నేనా మీరంటున్నది. 'ఎవరైతే ఇతరులు ఖర్చు పెట్టిన డబ్బుమీద ఆధారపడి చేపలు దొంగిలిస్తారో వాళ్ళనంటున్నాను.'

'మేము చేపలు దొంగలిస్తున్నామంటావా?'

''తరువాత వివరించడాలు, మూర్ఖమైన భాషలో పోట్లాట మొదలైంది. తిట్లలో, నా సామిరంగా, ఈ ఆడవాళ్ళకు మనం బోధించేదేదీ లేదంటాను నేను. ఒకరినొకరు గొంతు చించుకొని అరచుకొంటున్నారు. ఇదంతా అవతలి వొడ్డునుండి చూస్తున్న మా సాక్షులు ఎగతాళిగా అరిచారు. 'ఏమండోయ్! అంతగా అరవ

తండి ఆదిస్తే మీ శత్రులు చేపలుపట్టడాన్ని భంగ పరుస్తారు.'

''అసలు విషయమేమిటంటే వాడూ నేనూ ఏం పట్టనట్టు బెల్లంకొట్టిన రాళ్ళకు మల్లే కూర్చొని ఉన్నాం. కానీ ఓరిదేముడా! మేమూ వింటూనే ఉన్నాం! నీవు ఆబద్ధాలకోరువు...నీచురాలా నోర్మూసుకో నీవు... ఇంకా, ఇంకా... అధ్వాన్నంగా ...'

''ఉన్నట్టుండి నా వెనకేదో శబ్దం వినబడింది. నేను వెనక్కి తిరిగి చూశాను. ఆ లావాటి ఆడది నా భార్యకేసి చేతిలోనున్న చిన్న గొడుగు పట్టుకొని దూకింది. స్విష్! స్విష్! మిలీకి రెండుమూడు దెబ్బలు పడ్డాయి! మిలీ మాత్రం తక్కువతిందా? ఆమె ఎర్రటి కళ్ళతో చూస్తూ తన ముష్టినే ప్రయోగించింది. ఆ లావాటి మనిషిని వెంట్రుకలతో పట్టుకొని, 'దబ', 'దబ', 'దబ' మూడు వేసింది, చెవి మెలిపెడుతూ ఆమె తలమీద దెబ్బలవర్షం కురిపించసాగింది-చెట్టు మీదనుండి పండిన రేగుపళ్ళు రాలినట్లుగా.

నేను వాళ్ళను వాళ్ళపాటికి వదిలేసి ఉండేవాడిని. ఆడవాళ్ళ పోట్లాటలో మగాళ్ళు కలిగించుకోరాదు. కానీ నా పోటీగాడు ఒక్క గెంతుగెంతి నా భార్య మీదకు పోతున్నాడు. ఆ నీచుణ్ణి నేను ముష్టితో ఎదుర్కొన్నాను. ఢడ్, ఢడ్ ముక్కుమీద ఒకటి, పొట్టమీద ఒక గుద్దు. అతని చేతులు పైకి లేచాయి, తర్వాత కాళ్ళుపైకి లేచాయి. అతడు వెనక్కు లేచి వెల్లకిలా నదిలోకి సరిగ్గా మడుగులోకే పడ్డాడు!

''ప్రభూ! వాడ్ని నేను వెంటనే బైటకు లాగి ఉండాల్సింది. నిజమే. ఒప్పుకుంటా. కానీ అదే సమయంలో ఆ లావాటావిడ నా మిలీని బాగా వాయిస్తోంది.

నానావిధంగా అనంతంగా నీళ్ళలో తన వాహం తీర్చుకొంటూండగా నేను ఆమెను ఆదుకోవాలికి పోకుండా ఉండాల్సిందని తెలుసు. కానీ వాడు మునిగిపోతాడని నేనూహించలేదు. లేదనుకున్నాను. అది వాడి ఆవేశాన్ని కొంత చల్లబరుస్తుందిలే అని

''ఆడవాళ్ళను వేరుపరచటానికి వెళ్ళాను. నాకూ ఎన్నో దెబ్బలు వాళ్ళ గోళ్ళు, పళ్ళు గాట్లుపడ్డాయి! అబ్బ ఏం రాక్షసులండీ ఈ ఆడవాళ్ళు

ఒక్కముక్కలో చెప్పాలంటే ఆ ఇద్దరు రాక్షసులను వేరు పర్చటానికి నాకు ఐదుకాదు పది నిమిషాలు పట్టింది.

''నేను తిరిగి చూశాను. చూట్టానికేమీలేదు. జాతుల సరస్సంతా నిశ్శబ్దంగా ఉంది అవతలి ఒడ్డునున్న వాళ్ళు అరుస్తున్నారు, వాడ్ని పైకి తీసుకురా''అని.

''చెప్పటం బాగానే ఉంది కానీ నేను ఈదలేను నీళ్ళలోకి మునిగి ఈదలేను నా మీద ఒట్టేసుకుని చెబుతున్నా.

ఆఖరుకు డామ్ కాపలా మనిషి, ఇంకా ఇద్దరితో వచ్చారు. వాళ్ళు పావుగంట తర్వాత వచ్చారు. ఐదుగు అడుగున ఎనిమిది అడుగుల లోతున కన్పించాడు వాడు.

''అలా జరిగింది ప్రభూ! కాబట్టి నన్ను రక్షించండి ప్రభో. నేను తప్పు చేయలేదని ఒట్టేసుకుని అర్థిస్తున్నాను."

''సాక్షులు అతను చెప్పిందంతా అక్షరాలా నిజమని సమర్థించారు. నిందితుడు విడిచిపెట్టబడాడు.

ఆంగ్లోపన్యాసకురాలు,
రాజరాజేశ్వరి ప్రభుత్వ డిగ్రీకళాశాల
కరీంనగరం.

సింహం లేని అడవి

— తంగిరాల వెంకట సుబ్బారావు

ప్రముఖ ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త డా. కె. వెంకటగిరి గౌడ గారు బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా 17 ఏళ్ళు పనిచేసి 1988 లో రిటైర య్యారు. అన్యాయంతో అక్రమంతో అవినీతితో ఎన్నడూ రాజీపడలేని ,రాజా ప్రతాప్ సింగ్ వంటి వారి వాదన, సాహసిక జీవితాన్ని తలచుకొని పులకించి ,వ్రాసిన కవిత ఇది.

వేదాల్లో
మంత్ర ద్రష్టల్లో
ఎందరో మహర్షులు
కాని,
విశ్వామిత్రుడొక్కడే
పురాణేతిహాసాల్లో
రాజవంశ చరిత్రల్లో
ఎందరో మహారాజులు
కాని,
సత్య పరాక్రముడు
శ్రీరాముడొక్కడే
చరిత్ర నెత్తుటి దారుల్లో
స్వేచ్ఛా గాథల వీధుల్లో
ఎందరో వీరులు
కాని
ఎంత బలవంతుడైన శత్రువు ముందైనా
తలవంచని మహావీరుడు
రాణా ప్రతాపసింగు ఒక్కడే
విశ్వ విద్యాలయాల గోడల్లో
సరస్వతీ మందిరాల క్షేత్రాల్లో
ఎందరో బృహస్పతులు

కాని
'ఇదం బ్రాహ్మ్యం ఇదం క్షాత్రం'
అన్న ఆచార్యుడు
ఈ కె. వి. జి. గౌడ ఒక్కడే

* * *

ఒక చేత్తో 'యూరో డాలర్' వ్రాసి
మేధావుల మనసుల కెక్కించావు
ఇంకో చేత్తో
విశ్వవిద్యాలయ చరిత్రలో
పికెట్లు చెక్కించావు
వేంకటేశ్వరుని వైభవం
గిరిశిఖరాల ఔన్నత్యం
గౌతకుల సాగర గాంభీర్యం
మూర్తీభవించిన ఉత్తమ
ధీరోదాత్త నాయకా
బెంగుళూరు విశ్వ విద్యాలయ చరిత్రలో
నీకథ
ఒక నవవత్సర రసప్లుత వీరగాథ:
నేను నడచి వచ్చిన అర్థశతాబ్ది దారిలో
నీలాంటి వాడిని నిన్నొక్కడినే చూశాను
అవును

రామబాణం ఒక్కటే
సుదర్శన చక్రం ఒక్కటే
పాశుపతాస్త్రం ఒక్కటే
కోహినూర్ వజ్రం ఒక్కటే
పరిశోధనా పాటవం చెప్పి
మూర్తీభవించిన దక్షిణామూర్తిలా
శిష్యులకు పాఠాలు బోధించావు
వెధవ పనులు చేసేవాడు దేవేంద్రుడైనా
కాండ్రించి ముఖం మీద ఉమ్మేశావు
లుచ్ఛా పనులు చేసే మంత్రి కొడుకైతే పుత్రుణ్ణి
బండ బూతుల పాత చెప్పుతో కొట్టావు
అధర్మాన్ని దిమ్మ చీకటిలోకి నెట్టావు
అవినీతిని లోతుగా పాతి పెట్టావు
లంచాల శ్రీమహాలక్ష్మి నిన్ను వరించలేదు
రంభా ఊర్వశి తిలోత్తమా మేనకలు
నీ వైపు కన్నెత్తి చూడలేదు
జాతి కులమతాల గొంగళీ పురుగులు
నీమీద ప్రాకలేదు
ఎక్కడ బలహీనుడుంటే
అక్కడ నీ అభయహస్తం
కదలి తరంగంలా మొలిచింది
ఎక్కడ అన్యాయం జరిగితే
అక్కడ నీ సింహగర్జన
శివుని త్రిశూలంలా పిలిచింది
(ప్రొఫెసర్ విశ్వామిత్రా
ఇక్కడొక జనాంతికం
నువ్వు ముక్కు సూటిగా పోతూవుంటే
ఒక్కొక్కప్పుడు
ఉత్తమ వశిష్ఠ పుత్రులు
భస్మీభూతులయ్యారు)
ఉపాధ్యాయ పదవీ వామన మూర్తిలోంచి
సత్యధర్మాల ప్రతిష్ఠాపనా త్రివిక్రముడుగా విజృంభించి
విద్యార్థి ఉపాధ్యాయ వర్గాల భూమ్యాకాశాలను
ఆక్రమించి
అధికార వర్గాల అన్యాయాల బలిచక్రవర్తి తలమీద
నీ [illegible] పాదం ఉంచావు
నువ్వు కదిలి పది అడుగులు వేస్తే-
క్యాంపస్‌లో బెస్టు గార్డ్ ఆఫ్ ఆనర్ ఇస్తూ
నిట్టనిలువుగా నిలబడేవి
పక్షులు స్వాగతగీతాల మార్నింగ్ సాంగ్స్ పాడేవి
Administrative block మెట్లు ఎక్కగా
వణికేవి
నువ్వు ఒకసారి కన్నెర్ర జేస్తే-
విద్యార్థి సాగరాలు చెలియలి కట్టలు దాటేవి
సైన్స్ కాంప్లెక్స్ కట్టడం క్రింద భూకంపాలు పుట్టేవి
విద్యానగర స్థూలోత్తుంగ స్తంభాలు బీటలు తీసేవి.
అప్పుడు-
నీ కంఠ జలపాతం ప్రమోగిన గదుల లోయల్లో
ఇప్పుడు-
కీచురాళ్ళ కూతలు!
నీ పాదాల త్రాచులు నర్తించిన మెట్లమీద
ఇప్పుడు ప్రాకుతున్న రోకలి బండలు!
నీ హస్తాల కోడులు ఆవర్తించిన గాలిలో
ఇప్పుడు తేలియాడే చిత్తుకాగితాలు!
త్రీపీస్ సూటులో నీ గంభీరమూర్తి నడయాడిన చోట
ఇప్పుడు గోచీలు ధరించిన గొర్ల కాపరులు......
ఒకప్పుడు- సింహం నివసించిన గుహలో
మృగరాజు విహరించిన అడవిలో
ఇప్పుడు-
పొంచివున్న గుంటనక్కలు
విచ్చలవిడిగా తిరిగే పిచ్చికుక్కలు
బద్ధకం అడ్డ గాడిదలు
కుతంత్రాల గోముఖవ్యాఘ్రాలు
పుళ్ళమీద వాలే ఈగలు
కుళ్ళుమీద ఏగే దోమలు....
అస్త్రసన్యాసం చేసిన ఓ ఆచార్యా!
మా సమస్త ఉపాధ్యాయ శక్తి కేంద్రీకృతమైన
ప్రళయకాల సూర్యా!

ఇప్పుడు
ఇక్కడి
శాసకుడు రాజు
శిక్షకుడు మంత్రి
న్యాయకుడు తీర్పరి
అజ్ఞాన పాశవ సంకెళ్ళ మధ్య
ఈ భారతీ దండకారణ్యంలో
సీత సృష్టించిన సౌహృద గాథల
రామనామ జపం చేస్తూ
దిక్కు దిక్కులని చూస్తూ
బిక్కు ముఖల్లా మేము

ఇప్పుడు
ఎవరినైనా హస్తినాకు తీసికెళ్ళి
"ఇక్కడే కురుక్షేత్ర సంగ్రామం జరిగిందని"
అంటే నమ్మడు!
ఉజ్జయినికి తీసికెళ్ళి
"ఇదే సిప్రా నది
ఇక్కడే కాళిదాసమహాకవి
కవిత అల్లాడు"
అంటే నమ్మడు!
కారెంపూడికి తీసికెళ్ళి
"ఇక్కడే బాలచంద్రుడు
కాలం గ్రుమ్ముకున్న పొట్టేళ్ళ పేవులు
చేత్తో పట్టుకొని
నరసింగరాజు తలనరికి
ప్రతిజ్ఞ తీర్చుకొన్నాడు"
అంటే నమ్మడు!
హంపీ శిథిలాలు చూపి
"ఇక్కడే శ్రీకృష్ణదేవరాయలు
అష్టదిగ్గజాలతో
భువనవిజయం నడిపేవాడు"
అంటే నమ్మడు!
ఈ మూక బధిర విద్యాపీఠాన్ని చూపి
"ఇక్కడే ప్రొ॥ కె. వెంకటగిరి గౌడ పని చేశారు"
అన్నా
అంతే........

ఆర్-2 జ్ఞానభారతి
బెంగుళూర్ యూనివర్సిటీ కాంపస్
బెంగుళూర్-560 056

లుసవ

— ఆడిగోపుల వెంకటరత్నమ్

ఓ మానవుడా
చైతన్యాన్ని జైల్లోకుక్కితే
వెలుగు వూళ్ళో ప్రసరిస్తుంది
వెలుగును వెంటబడి తరిమితే
చీకటి నీవెంట బడుతుంది
నువ్వుతెచ్చిన చీకటికి
నువ్వూ, వెలుగూ శత్రువులు
నీకే తెలుస్తుంది
నిలబడి నీబింబం చూసుకో
నువుతెచ్చిన చీకటి
నీరూపుకు మసిబూసింది!

నాగార్జున యూనివర్సిటీ,
గుంటూరు-522500,

ఆరు నెలల తెలుగు కవితలు—ఒక పరిశీలన

— సూర్యదేవర రవికుమార్

(గత సంచిక తరువాయి)

ప్రకృతి చిత్రణ:

ప్రకృతిని ప్రేమించని చిత్రించని వాడు కవిశబ్ద వాచ్యుడు కాజాలడు. ప్రకృతిచే ప్రభావితం కాని కవి ఉండడు. కవిప్రతిభకు అద్దంపట్టేది, అతని కవిత్వానికి సార్థకత చేకూర్చేవిషయంలో ప్రధానమైనది. ప్రకృతిలోని చేతనాచేతనాలతో కవి ఆలోచనలు ముడిపడి ఉంటాయి. 'పొయిట్రీ ఈజ్ యాన్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ మేన్స్ డ్రైవ్ టు రిగైన్ హిజ్ ప్రైమరి ఆర్గానిక్ యూనిటీ విత్ ది రెస్ట్ ఆఫ్ ది క్రియేషన్స్' అంటాడు స్టాన్లే బర్న్‌షా. మానవుని వివిధావస్థలలో ప్రకృతి పాలుపంచుకొంటున్నట్లు వర్ణించిన కవితలు ప్రాచీనకాలం నుంచీ మన సాహిత్యంలో కన్పిస్తాయి. ప్రకృతిశక్తుల గుణగణాలు మానవజీవితానికి కలిగించే స్ఫూర్తిని కృష్ణారావు పైలగారు (10-6) వివరించారు. తమకవితలకు నవమల్లిక మాతృకఅంటారు. భారతిగారు(5-1-31)

సముద్రం, చెట్టు, సూర్యోదయం ఈనాటి కవితలలో ఎక్కువగా చిత్రీకరింపబడుతున్నాయి. సముద్రాన్ని నేటి మనకవులు అనేక విధాలుగా పోల్చుతూ కవితలు రచించారు. కోటేశ్వరమ్మ కొండపల్లిగారు (9-2-7) కలకితోను, డా. నారాయణరెడ్డిగారు (6-6-27) మానవునితోను, రుద్రశ్రీగారు (11-2) సాహిత్యంతోను, శ్రీలతగారు (8-2-6) కాలంతోను, సూర్యకుమారి అడవి గారు (8-1-9) జీవితంతోను సముద్రాన్ని పోల్చి కవితలు రచించారు. ఇకశేషేంద్రగారి యీ కవిత చూడండి 'నీకెందుకింత అశాంతి। నీకెందుకింత ఆవేశం। అంటే ఏం చెప్పను సముద్రాన్నడుగు। నీకెందుకింత అశాంతి అని। ఝుంఝూమారుతాన్నడుగు। నీకెందుకింత ఆవేశంఅని' (7-1-22) ప్రకృతి పరిశీలనలో కవిపొందే అనుభూతులు, ప్రేరణలు ఇవి. డా. నారాయణరెడ్డిగారి 'కిరణావిష్కరణ' (6-1-24) శ్రీకాంతశర్మగారి 'చీకటిలో వర్షం' (2-2-23) నిఖిల్‌గారి 'చెట్లతో మాట్లాడిచూడు' (1-4-10) ఈవిషమై వచ్చిన మంచికవితలు.

చెట్లు కవికి ఆత్మీయమైనవి. అవి అతనికి ఎన్నో జీవితరహస్యాలను, నిగూఢసత్యాలను తెలియజేస్తాయి. కవితారచనకు ఎంతో ఉత్తేజాన్నిస్తాయి. "వధూవరులు ఒక్కటైబ్రతుకు పంచుకొనేవేళ। వరకట్నమ్మును కోరుట తగనేతగదోయ్ అంటూ" సత్యవాదసోదరీమణులకు రసాలం రమ్యమైన మాటచెపితే (6-4-18) కొబ్బరిచెట్లు తమకు. ఉద్యోగుల జీవితాలకు గంసామ్యాలను విప్పిచెప్పాయి విజయలక్ష్మి కావటిపాటిగారికి (6-1-24) చెట్టుచెక్కై ఫిడేలు అయిన తీరు, అదివినిపించే సంగీతానికి ఆలంబన, అనుభవం, నిఖిలేశ్వర్‌గారి కవిత (7-3-5)లో చక్కగా చిత్రీకరింపబడ్డాయి. 'నిప్పుకి నిప్పుపెట్టినట్లు' ఉన్నదిఎండ. ఆఎండలోచెట్టు దానిగుబురులో చురకత్తుల ఆలోచనల్లా। సునిశితంగా కదిలేపూలగుత్తులు। ఇంతఎండని ఆపూలు చల్లబరుస్తాయి' సౌభాగ్యగారి యీకవిత (5-2-28) విశిష్టమైన రచన. 'పచ్చపచ్చగా నవ్వేఈ

పట్టిక-2

	విషయము	పత్రికల సంకేత సంఖ్యలు 1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	మొత్తము	మొత్తము కవితలలో శాతము
1	కవి-కవిత	-	2	2		1	5	12	6	1		4	-		2	-	-		2	1	64	4.69
2	ప్రకృతి చిత్రణ	11	8	4		8	22	20	1	5		8	8			1	7			8	00	8.70
3.	పండుగలు																					
	3.1 సంక్రాంతి	4	5	2	-	8	6	4	-	-	-	1	1	-				-	-	-	31	2.69
	3.2 ఉగాది	8	6	6	8	11	7	7	2	4	1	2	2	-				-	-	1	56	4.87
	3.3 ఇతరములు	5		1	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	-	7	0.60
4.	జీవితము			-	-	8	7	7	4	2	5	2	4	2	2	-	8	4			66	5.74
5.	స్త్రీ గతము																					
	ప్రేమకవితలు	8	2	1	1	6	6	18	11	5	2	1	2	2	1	-	12	-	4	2	84	8
6.	సామాజిక స్పృహ	15	4	6	6	5	34	23	12	18	7	8	8	5	1	-	-	6	11	7	86	6.18
	6.1 తిరుగుబాటు	-		2	-	1	2	6	-	2	1	-	1	-	-	-	-	1	5		21	1.82
	6.2 రైతు	-	-	-	-	-	1	1	-	-	-	-	-	-	-	-	-	-	1	-	8	0.26
	6.3 విద్యార్థి ఉపాధ్యాయుడు	1	1													5					1	95

6.4 బాలలు	-	1	-	-	-	9	1	-	-	1	-	-	-	-	-	-	-	1	-	13	1.13
6.5 యువశక్తి	-	-	-	-	-	1	-	-	-	-	-	1	-	-	-	-	-	-	-	2	0.17
6.6 రాజకీయం	1	1	-	-	-	4	2	-	-	-	-	-	3	-	-	-	2	3	-	16	1.39
7. నిరాశా గీతాలు	1	-	-	-	2	-	3	2	2	1	-	-	-	-	-	1	-	2	-	14	1.21
8. నీతిబోధ	3	-	2	-	14	5	3	2	2	18	7	1	-	-	2	3		-	-	62	5.39
9. నిర్వచనాలు	15	4	-	-	4	15	7	8	1	6	-	3	2	-	-	1	10	-	-	76	6.61
10. స్మృతి గీతాలు	12	1	-	2	-	16	1	-	1	2	3	2	-	1	-	-	-	3	-	44	3.82
11. స్తుతిగీతాలు	-	-	-	-	-	-	1	-	-	1	-	2	-	-	-	-	-	-	-	4	0.34
12. దేశభక్తి	2	-	-	-	-	-	1	1	-	2	1	1	-	-	-	-	-	-	1	9	0.78
13. దైవగతం	3	-	-	-	2	2	6	3	-	13	-	2	1	-	-	-	-		-	32	2.78
14. మానవత	4	2	2	1	4	1	9	-	2	3	-	2	-	-	-	-	3	1	-	34	2.95
15. దైనందిన సంఘటనలు																					
15.1 ప్రాంతీయం	1	-	-	-	-	3	2	-	-	-	-	-	1	-	-	-	-	-	-	7	0.60
15.2 జాతీయం	1	-	-	1	1	3	-	-	1	-	2	2	-	-	2	-	-	-	-	13	1.13
15.3 అంతర్జాతీయం	1	1	1	-	-	5	3	-	-	1	-	-	-	-	-	-	1	-	-	13	1.13
16. ఆత్మాశ్రయము	6	4	2	1	5	11	13	26	10	11	1	3	1	-	-	5	7	4	1	116	10.09
17. ఇతరములు	6	3	3	1	3	21	9	11	2	3	3	5	1	1	1	1	1	-	-	75	6.52
మొత్తము	116	45	34	18	78	189	169	89	58	108	38	45	19	9	11	39	50	38	17	1149	—

చెట్టు ... పాటలతోటనే బహూకరించి' న కోయిల 'నాజీవన రసహసనాలు నాభవిష్యత్‌మార్గాలు' అంటారు, సత్యవతీదేవిగారు. (9-4-11) చెట్టుపరవశిస్తే చిగుళ్ళు ఉగాది చెట్టుపరితపిస్తే శిశిరశిక్ష' అంటూ డా. నారాయణరెడ్డిగారు (2-4-10) మానవునకు చెట్టు ఎలా ఆదర్శమైనదో సూచించారు.

ప్రకృతిదృశ్యాలను కవులు మనోహరంగా చిత్రించిచూపుతారు. 'ఆకాశం అంతాహాన్యమని అలమటించకు తూర్పుకు చూడు మార్పు కోరి తిమిరంతో సమరం చేస్తున్న సూర్యుడు కనిపిస్తాడు' అని కామేశ్వరరావు సి (12-3) గారు పాఠకులకు చైతన్యస్ఫూర్తినిస్తున్నారు 'ఓ చిక్కనిచీకటీ ఇపుడు నదిచేప్రతి గడియా వేకువకు చేరువవుతుందనే సత్యాన్ని మరువకు' అన్న శివశంకర్ గారి (8-4-18) హెచ్చరికలో వర్తమాన భవిష్యత్తుల స్థితి చిత్రణ ఉన్నది. బ్రతుకు బాటలో వెలుగురేఖ రచించేందుకు ఈతమస్సును హరించేందుకు 'బాలార్కుని ఉపాసించు' అన్న రచయిత (వెంకటకృష్ణారావు పింగళి 12-8) ఆబాలార్కుని ప్రతిభలోని తమస్సునే పోగొట్టగలడు. మానవుని బ్రతుకుబాటలో వెలుగు నింపుటకు ఏబాలార్కుడు కారకుడు? సూర్యోపాసనే సకల తమస్సులను హరిస్తుందని కవి భావమా? ఉదయ కిరణాలు (కిశోరు బాబు-అశోకుబాబు 10-5) సాయం సంధ్యలు (శివశంకరశర్మ 10-1 సాంబశివరావు పోతుకూచి 11-1 పాపయ్యశాస్త్రి కావూరు 19-4) చక్కగా వర్ణింపబడినవి,

'కొండ మీంచి చూస్తే పచ్చదనాల పైటకప్పుకొని సుతారంగా నవ్వే పరువం అగుపిస్తుంది దాని గుండెలంచి ఎగసిపడే ఘోష సెలయేరై సాగుతోంది' అన్న రవూఫ్ గారి సెలయేరు కవిత (8-1-8), ఆరు ఋతువులలో నది తీరును వర్ణించిన సౌంధ్యశ్రీ గారి కవిత (7-6-4) బాగున్నాయి.

వసంతం వచ్చిందంటే పూతీగతో పాటు కవి హృదయం కూడ పుష్పిస్తుంది. సీతారామమూర్తి తుమ్మల గారు (8-4-11) వసంతానికి స్వాగతగీతం పాడగా, సత్యవతి అమ్మతుని గారు (18-4) 'ఆమని వచ్చెను' అంటూ ఆనందగీతం పాడారు. ప్రకృతిలో వసంతం లేకపోతే జీవితంలో కూడ వసంతం వికసించదంటారు రమేష్‌బాబు గుమ్మనూరు గారు (12-5). ఇంతకూ వసంతం అంటే కోకిలల పాటకాల పక్షుల సంగీత అకాడమీ' అట (శేషేంద్ర 7-1-8). అయినా 'స్వార్థమయమగు తలపులోన మునిగిపోయిన మనిషిజాతికి కోయిలేలా కొసరులేలా' అని అలిగిందట ఒక కోయిల (వేదవతి సి. 7-8-4)

వేసవి ఎండలను గూర్చి అవి శివుని కంటి మంట మంటలేమో అంటారు జానుకవి గారు (8-5-28). 'ఎండ గూండావలె వెన్నంటుతుంటే' (శ్రీశైలం 1-8-2) ఆ తాపాన్ని తట్టుకొనటానికి 'పరకాయ ప్రవేశం తెలిస్తే బాదాంచెట్టు కొమ్మల్లో .... ఆకుసీడ కింద ... చీమలోకి దూరి చిన్మయానందాన్ని పొందొచ్చు'నంటారు సౌభాగ్య గారు (6-6-8).

వర్షాన్ని వర్ణించిన కవితలలో 'మబ్బు పొదుగును చల్లగాలి వేళ్ళతో పిడికితే రాలే ప్రతి బొట్టు ఉషా కోశాల ఊపిరిమెట్టు' అన్న నారాయణరెడ్డి గారి కవిత (6-8-21), 'వాన విప్లవంలా విరుచుకుపడుతోంటే వేయి ఛిద్రకణాలతో వినయంగా పంచుతోంది గుడిసె ఉద్రేకాభక్తితో భయంభయంగా పెంకోపెచ్చో సమర్పిస్తోంది పెంకుటిల్లు ఇంత వానమూ పదింతలు చేసి ఆర్భాటం ప్రదర్శిస్తోంది మేడమీది రేకులషెడ్డు'అన్న లక్ష్మీదత్ గిడుగు గారి కవిత (16-8), నిఖిలేశ్వర్ గారి 'అకాలవర్షం' (10-1)బాగున్నాయి. అతివృష్టికి అనావృష్టికి కారణభూతుడు సూర్యుడని, ఆ సృష్టి యొక్క అభావాతిభావాలను మనోహరంగా చిత్రించిన కవిత సుధాకరరావు మేకా గారిది (6-2-14) 'ఆకాశ పల్లీయుడు కిరణాల దారాలతో మా జిల్లాలో పేద్దవల

పన్ని జలాల జలపుష్పాలన్నీ వచ్చేసి... మరో జిల్లా మార్కెట్‌ను ముంచేసి వ్యాపించుకుంటున్నారు.'

హైదరాబాద్ మెహిందీ మార్గంలోని శరత్‌సౌంద ర్యాన్ని దినకర్ గారు (7-2-5) చక్కగా దర్శిం చారు.

'కొండకొమ్మన బాలసూర్యకిరణాలవే తొంగొచ్చి చెడుగుడుకు పూనుకొను చలివేళ' (సోమసుందర్ 8-1-12) ఆ చలిలీలలను నరసింహస్వామి గారు వర్ణించిన తీరు (5-1-17) రసవంతంగా ఉంది. రుద్రశ్రీ గారి 'హిమజ్వాలిస' కవిత (8-2-16) కూడ ఈ సందర్భంగా పేర్కొనదగింది.

'తరుణ కిరణ కదంబ'మైన 'శిశిరం ముసరసే లేదింకా వసుంధర శరీరం స్వేదం చిమ్ముతోం దప్పుడే' అన్న దినకర్ గారి వాక్యం సత్యమైనదే (8-4-18). ఈ ఏడాది ఎండలు, రాయలసీమ జిల్లాల లోని అనావృష్టి పరిస్థితులు అసాధారణమైనవి. 'నా సీమలో కన్నీళ్ళు కూడా కరువై పోయాయి· ...దారి ద్ర్యం పట్టాభిషేకం చేసుకుంటోంది' అన్న షేక్ హుసేన్‌గారి కవిత (6-5-8) హృదయాన్ని కదిలి స్తుంది, ఇటువంటిదే సదానంద, కలువకొలను గారి రచన (1-6-22) 'నిరాశా శృంఖలాలు కాళ్ళను కదలనీయకపోగా నది ఎడారిలో నిలిచిపోయిన దైవో పహతులు రాయలసీమ వాసులు'. ఈ విపత్కర పరి స్థితిని వివరించే కవితలు రావలసినంతగా రాలేదు.

శాస్త్రీయ విజ్ఞానం, పరిశోధన పెరిగిన కొద్దీ ప్రకృతిలో అనేకమైన మార్పులు జరుగుతున్నాయి. విరుద్ధాల పొత్తులతో విలసిల్లే చిత్రజగతి'ని వేంకట. రావు వసంతరావు గారు (6-1-8) చిత్రించిచూపారు. పెచ్చుపెరిగిపోతున్న కల్మషంతో నిండిన విలయ వాతావరణ ప్రభావానికి గురై 'ఆకాశం ఏడుస్తోంది. ఆర్తిని ఓడిస్తోంది? ... ఏడ్చిఏడ్చి ఎప్పుడో అది ఎండిపోతుంది. వృక్షసృష్టికి ఆయుష్షు నిండిపోతుంది' అంటారు పైడిశ్రీ గారు (8-1-8) ఒకానొక 'విపర్యాల ప్రకృతిలో పంచభూతాలను చేస్తున్నది కల్పనలను మనుషులలో కల్మషం అంతరాల్లో కల్మషం ఏదీ చికిత్స ఏది? జీవితమే ఓ చికిత్స' అంటారు సుప్రశ్రీ గారు. (8-8-4)· వాతావరణ కాలుష్యం ముఖ్యంగా వాయు కాలుష్యం జీవంపై విపరీత ప్రభావాలను చూపిస్తోంది. భోపాల్ విషవాయు ప్రభావం ప్రపంచాన్నే భయ భ్రాంతుల్ని చేసింది కదా! 'జీన్స్ తప్పినప్పుడల్లా జెలాస్టిలా లేస్తుంది విషవాయువు' (సౌభాగ్య 8-2-21) 'నీకు ప్రపంచాన్ని చుట్టి వచ్చే -- ' కవితా వస్తువుగా సుబ్బారావు చంద్ర గారి 'గాలివార్త' కవిత (4-8-1) ఈ విషయాన్నే స్పృశిస్తోంది. 'ఇజ్జుద్దా నికి నీవే ఉంటాలనమట మూడో ప్రపంచ యుద్ధానికి నీ కడుపులో కుట్ర జరుగుతోందట.... భవిష్యత్ శిశుహృదయాలను విషవాయువు కుంటాయట....అతి సుందర ప్రకృతి దహించుకుపోయే వేళ అమ్మవై అనంత జీవకోటిని అక్కున చేర్చుకో.... ఆదుకో'.

హృదయాన్ని పరవశింపజేసే ప్రకృతి సౌందర్య వర్ణనంతో పాటు ఈనాటి కవితలలో, ఎన్నో లోటు పాట్లు, అవలక్షణాలు కల వర్తమాన మానవ ప్రకృతి కూడ చిత్రించబడటం, ప్రకృతి వర్ణన సమాజాన్ని ఆశ్రయించినదిగా ఉండటం ఆనందించవలసిన విషయము.

పండుగలు

ప్రకృతితో పాటు చక్రగతిగా తిరిగే పండుగలు జన జీవిత సంస్కృతి చిహ్నాలు, హేమంతంలో సంక్రాంతి, వసంతంలో ఉగాది అబాలగోపాలాన్ని ఉత్సాహపరిచే పర్వదినాలు. 'కలంగళం తెలిసినప్పుడె చలిమంటల సంక్రాంతి ... విప్లవించినప్పుడు తారా యుద్ధాలవాంతి నో క్రాంతి నో శాంతి' అంటూ ఎస్వీ యస్. (1-1-14) ఉదే వారి ... రచన చూడొచ్చు. 'కులమత ద్వేషాలు భోగిమంటల్లో మలమం మాడి

పోతున్నా [illegible]
[illegible]
[illegible]
[illegible]
ఆకాంక్షతో [illegible]
మంటలు [illegible]
(6-4-[illegible])లో [illegible]
సత్యనారాయణమూర్తి [illegible]
ఆంజనేయశాస్త్రి [illegible]
సామాజిక [illegible]
(8-4-[illegible]) కోదండరామస్వామి [illegible]
14), [illegible]
[illegible]
హరంగా [illegible]
[illegible]
[illegible] శెట్టి గారికి [illegible]
కోటేశ్వరరావు నాగభైరవ [illegible]
18)లో [illegible]
[illegible]
రాత్రి [illegible]
న్నాల షుటిక [illegible]

[illegible]
లేవు.

ఉగాది, వసంతం జంటగా వస్తుంటాయి. [illegible]
సార్చిన కొన్ని కవితల్లో [illegible]
[illegible]
బడగ ఉగాది' [illegible]
నారాయణరెడ్డిగారు ([illegible]) [illegible]
చేస్తున్నవాటికి ([illegible]) [illegible]
వృక్షాలు' [illegible]
తలబాదుకుంటు[illegible]
చైతన్యదీక్షవై నిలిచిపో ప్రజాక్షేమకరవై [illegible]

[illegible]. '[illegible]' [illegible]తో సాగిన వారి
[illegible] (8-4-[illegible]) [illegible] [illegible]. వాగ్మినగ
[illegible] '[illegible]' [illegible] యీ ఉగాదికి ఎలా
స్వాగతం [illegible] (4-4-
1[illegible]) [illegible], [illegible] అధికరలు
[illegible]రాజు గారి ఉగాది[illegible] (8-4-[illegible]) విలిచాయి.
రాంపూర్ [illegible]. [illegible] మన
దేశస్థితిని [illegible] సమీక్షించిన మారు
తీరావు [illegible] 2-4-[illegible]) 'అర్థరహిత హింసా
జ్వాలలు [illegible] అని ప్రశ్నిం
చటం సముచితమే.

'[illegible] జీవిత త్రైల
[illegible] ఉగాది(శ్రీరామ
మూర్తి [illegible] ([illegible]) [illegible] ఉగాదిని 'పుర
[illegible] ప్రవాహాల [illegible] మను
గడతూ [illegible] ప్రవహించ'మని 'దర
హాసంతో [illegible] కోదండ
రామశాస్త్రి [illegible] ([illegible]). అయినా
ఫలితం లేదు. '[illegible] సమాజం [illegible]
ప్రతి ఉగాది [illegible] అనుకొని సామాన్యుడు
[illegible] ([illegible] 1[illegible]) అందుకే
[illegible] తెలియని [illegible] ఉగాది ఊహలు కూడు
పెట్టవని, శ్రీమంతులకే ఈ పండుగలంటూ 'వద్దు
తమ్ముడూ మనకొద్దు తమ్ముడూ ఈ పండుగ పబ్బాలు
[illegible] మనకొద్దు తమ్ముడూ' అంటారు కృష్ణారెడ్డి
[illegible] ([illegible]). కాని మరి ఏం కావాలో చెప్పలేదు.
[illegible] జనసామాన్యంలో
[illegible] ఉద్వేగాలను [illegible] చేయటానికి,
నిత్య జీవిత సమస్యల నుండి మనస్సును కించిత్
[illegible]టానికి కొన్ని [illegible] సూత్రాలను మననం
చేసుకోటానికి కూడ [illegible]కోవాలి.

[illegible] ప్రభవాది [illegible] సంవత్సరాలలో చివ
రిది. ఈ అంశం ప్రధానంగా వచ్చిన ఉగాది కవిత

లలో [illegible] పరమపదించే [illegible] జాడన్నది. [illegible] ... [illegible] ఎక్కడున్నట్లు. [illegible] లో [illegible] ఏది అది? [illegible] లేదో ఏమరో పట్టిష్ఠ [illegible] అంటూ [illegible] చెప్పిన కవిత (7-4-18) [illegible] స్తోంది.

శ్రీరామనవమిని పురస్కరించుకొని [illegible] రచించిన రెండు కమ్మని కవితలలో ఒకటి (3-4-18) వాల్మీకి ప్రశస్తి. రెండవది (3-4-18) '[illegible]కము' సీతారాముల పెండ్లి ముచ్చటను గూర్చినది. [illegible]శ్రీగారి పద్యరచనలనుగూర్చి యీనాడు కొత్తగా చెప్పవలసినదేమీలేదు.

మొత్తానికి ఈసమీక్షాకాలంలోని సంక్రాంతి, ఉగాది కవితలలో కన్పించిన భావవైవిధ్యం కొనియాడదగినది.

జీవితము

జీవితాన్ని, జీవితపు విలువలను కవిత్వం చిత్రిస్తుంది, తర్కిస్తుంది. [illegible] యీజ్ క్రిటిసిజమ్ ఆఫ్ లైఫ్ అండర్ [illegible] ఫిక్స్డ్ ఫర్ సచ్ క్రిటిసిజమ్ బై ది లాస్ ఆఫ్ పొయిటిక్ ట్రూత్ అండ్ పొయిటిక్ బ్యూటీ' అంటారు. మాథ్యూఆర్నాల్డ్. కవిత్వం మానవజీవన విధానానికి ఆదర్శమార్గాలను కూడ చూపుతుంది.

'అజ్ఞానం [illegible]ప్పిన అనుభవాల్లోనూ చిన్నికంతచేసి వెలుగుబాట వేసుకుంటూ వెళ్ళడమే జీవితం' అని జీవితాన్ని నిర్వచిస్తున్నారు సౌభాగ్యగారు (16-8) సూర్యకుమారి [illegible]గారు (8-1-6) జీవితాన్ని సముద్రంతో పోలిస్తే, వెంకటసుబ్బారావుగారు (7-1-8) జీవితం గులాబీమొగ్గ అంటారు. జీవితచక్రం గ్రామఫోన్ రికార్డు వంటిదంటాడు, సుధాకరరావుగారు (1-3-2) [illegible] [illegible] (2-3 28), [illegible] (10-2) [illegible] [illegible]ంచి [illegible] [illegible]కాలం [illegible] [illegible]గా [illegible] ఎంత [illegible] ఏదైనా [illegible] మాత్రం [illegible] (10-8) [illegible] పోయినప్పుడు [illegible] రామ [illegible] జీవితం [illegible] అవకాశాన్ని [illegible] వికసిస్తుంది' [illegible] సౌభాగ్య [illegible] (8-1-31)

'జననం [illegible] మరణమూ [illegible] కాదు, కాని బ్రతుకు [illegible] (... 2-8-30). ఆ బ్రతుకంతా బాధామయమే [illegible] నిరాశాపూరిత రచనలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. '[illegible] దాటే [illegible] కాటేస్తుంటే .... [illegible] పోదేమిటి?' ([illegible] 5-5-2) [illegible]. 'జీవితాంతం [illegible] నిరర్థకమేనా' ([illegible] 1-5-11) అనే నిరాశ, '[illegible] ఎప్పుడొస్తుంది మళ్ళీ ఆమని' ([illegible] 8-4-11) అనే నిర్వేదం మనసును [illegible] 'జీవితానికి కొంత సార్థకత ఉండాలి కదా' '[illegible] (... 1-...) అనే భావంతోను [illegible] బాధపడితే మనల్ని [illegible] బాధను మనమే మింగేస్తే [illegible]' (నాగమణి 9-5-22) అని నిశ్చయించుకొని '[illegible] ఆశను పెంచి

పోషిస్తాను. అది చిరంజీవి ఇదీ అలా ఉండాలనే ప్రతి క్షణం ఆశిస్తాను' పవార్ 1-3-7. 'కష్టమంటే తప్పుకుపోతే తప్పేళ్ళ ఉన్నత పదవుల మధ్య స్వార్థ ప్రాకారాలు తెరుచుకోవు' (సౌభాగ్య 16-3) అనే దీక్షతో శ్రమించినప్పుడు కాలం గడియారం 'ఎలారం' మోగినప్పుడయినా. లేచి పరిశ్రమించగలిగినప్పుడు వాటికి చేతి కందుతుంది ఎప్పుడు వాటి చేత పడకుండా డిసీజ్ లైఫ్' (సుధాను 7-3-26) అని గ్రహించ గలుగుతాం. 'స్మృతి స్వప్నం జీవితానికి ఆటూ పోటూ. (సి.హెచ్.ఆర్ టి. 13-4) ఇక్కడ స్మృతి-గతం స్వప్నం-భవిష్యత్. ఈ ఆటుపోట్లను తట్టుకొని వర్త మానంలో జీవించటానికి తగిన ప్రేరణ కావాలి 'జన త్వానికి జనగణమన అందే స్వచ్ఛతకు చరమగీతం పాడిస్తే సుషుప్తిని జాగృతింపచేస్తే ప్రేరణే పని కట్టుకువచ్చి పలకరించిపోతుంది (సూర్యప్రకాశరావు 7-3-11)

జీవితంలో ఎన్నో సమస్యల వలయాలుంటాయి. వాటిని ఛేదించుకుంటూ పోవాలి గాని ఆ సమస్యల పరిష్కారం జీవితం చివరి పుట— అనగా మరణం— లోనే అని రమాదేవి గారు వ్రాయటం (17-4) విచారకరం.

పై కవితలను పరిశీలిస్తే జీవితాన్ని గూర్చిన మన కవుల ఆలోచనల్లో ఆశాజనకమైన కవిత్వం కనిపిస్తు న్నదని చెప్పకతప్పదు.

వరుసగా...

వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్,
భట్టి పోలు-522 266.

''కోపం'' — రోషన్‌వర్మ

పట్టణంలో
పట్టపగలు బ్లూఫిల్మ్ ప్రదర్శన!
ప్రజల ఆదరణకు అంకిదర్శన॥
థియేటర్ నెంబర్ వన్ హౌస్‌ఫుల్!
ఆడకించే జనాలకి బ్రెయిన్ నిల్॥
అందుకే-
వచ్చినంతా ఆంతా చూపి-చేశాడట
చూడని వాళ్ళు చూసేందుకు,
చూచినవాళ్ళు తనివితీరక,
మళ్ళీ మళ్ళీ చూస్తూ-
నిర్మాతకు నింపుతున్నారు జేబులు'
సంస్కృతికి విప్పుతున్నారు వలువలు'!
'చెడిపోతున్నారు ప్రజలు' అనేనినాదంలో
చెడగొడుతున్నది మనమే అనిమరచిపోతున్నారు!
వద్దనుకున్నదాన్ని ప్రతిఘటిస్తే-
కావలసింది రాకమానదు!
ఆ ప్రతిఘటనే లోపం!
అందుకే నాయీకోపం!!

హిందీలెక్చరర్
జి.జె.సి: చినమేరంగి
విజయనగరం జిల్లా-532526.

నన్నయభట్టు-నారాయణభట్టు

— శంకరగంటి రంగాచార్యులు

శ్రీమాన్ న. చ. రామానుజాచార్యులవారు 1984 భారతి కలగూరగంపలో 'ఉదంకుని కథ' శీర్షికన వ్రాసిన వ్యాసంలో విశ్వనాథ సత్యనారాయణగారు గొప్పగా వెలికితెచ్చిన అనిదం పూర్వమైన, అనితర సాధ్యమైన కథాకథన కళను గూర్చి ఘాటుగా విమర్శించారు. వ్యాసం చివరలో "నన్నయ్యకు పద్యం బాగా వ్రాయడం చేతకాకనే గద్యాలు ఎక్కువగా వ్రాశాడు నన్నయ భారత భాగంలో ధారాళంగా ఉన్న పద్యాలన్నీ నారాయణ భట్టు వ్రాసినవి కావచ్చు, 'శారద రాత్రులు' నారాయణభట్టు చివరిపద్యం" అన్నారు. ఆచార్యులవారు పైవాక్యాలను హృదయపూర్వకంగా వ్రాశారో, లేక అలవోకగా, అనాలోచితంగా వ్రాశారో, తెలియదు

విశ్వనాథవారు నన్నయగారి 'ప్రసన్న కథా కలితార్థయుక్తి'ని గురించి వ్రాయడానికి నన్నయగారి 'సారమతింగవీంద్రులు ...' అన్న పద్యం ఆధారం. విశ్వనాథవారు పునాదులులేని గాలిమేడలు కట్టలేదు. ఆయనగారి విమర్శలలో ఆయన వేసిన 'దుర్మార్గం' ఏమిటో నాకు బోధపడదు. నన్నయగారి భారత భాగంలో కథా కథన శిల్పమే లేదంటారా. ఆచార్యుల వారు? మహాకవులను గురించి మన విమర్శకులు మంచిని చెప్పకూడదా? నన్నయగారిని గురించి ఆచార్యులవారు ఇపుడు చెడ్డను చెబుతున్నారు. అందువలన నన్నయగారికి ఇంతవరకూ వచ్చిన కీర్తి నశిస్తుందా? అపకీర్తి ఇకమీదట వారి నామధేయాన్ని అమావాస్య లాగ అలముకుంటుందా? మత్తదంతావళాన్ని తిలకించి చెత్తకుప్పమీద పడుకున్న కుర్కుర సార్వభౌముడు ఎంతగా మొరిగినా దంతావళానికి ఇంతమాత్రమూ నష్టం కలుగదుకానీ కుర్కురానికి మాత్రం కుత్తిక ఎండిపోవడం తథ్యం కదా!

నన్నయ తరువాత వచ్చిన తిక్కనకు భారతంలోని మొదటి మూడు పర్వాలూ నన్నయ వ్రాసినాడా? లేక నారాయణభట్టు వ్రాసినాడా? అనే విషయం తెలియకుండా ఉంటుందా? తిక్కనలాంటి మహానుభావుడూ, ఉభయ కావ్య రచనా శిల్పంలో పారగుడూ, కళావిదుడూ నన్నయ్య నీక్రింది పద్యంలో ఎంతగా పొగిడాడని! తిక్కన పొగడ్తలో ముఖస్తుతి ఉంటుందంటారా, ఆచార్య పురుషులు! ముఖస్తుతిచేసే అవసరం తిక్కనకేం కలిగింది? నన్నయ భారతం తిక్కన సహృదయతతో చదవడం మూలాన అలాంటి ప్రశంసలందించాడు. నన్నయ పట్ల ఆచార్యులకు సహృదయత లోపించినట్లు తోస్తోంది.

ఆదరణీయ సాత వివిధార్థ గతిస్ఫురణంబుగల్గి, అ
ష్టాదశ పర్వ నిర్వహణ సంభృతమై పెనుపొంది
యుండ, అం
దాది దొడంగి మూడు కృతు, లాంధ్రకవిత్వ
విశారదుండు, వి
ద్యాదయితుండొనర్చె మహాత్ముడు, నన్నయ
భట్టు, దక్షతన్

తిక్కన నన్నయ్య గొప్పదనాన్ని చెప్పేందుకు ప్రయోగించిన మాటలు చూడండి. 1 ఆంధ్రకవిత్వ విశారదుడు 2 విద్యాదయితుడు 3 మహాత్ముడు

ి దక్షతన్· కవిబ్రహ్మ, తిక్కన సోమయాజి చేత ఆంధ్రకవిత్వ విశారదుడూ, విద్యాదయితుడూ, మహాత్ముడూ అని ప్రశంసలందుకొన్న నన్నయకు పద్యం వ్రాసేందుకు బాగా రాదా? తిక్కనచేత మూడు పర్వాలూ దక్షతతో ఒనర్చినాడనిపించుకున్నాడే? నన్నయ కవిత్వం ఆచార్యవర్యులకులా తిక్కనకు నచ్చకపోయివుంటే 15 వేల గద్యపద్యాలతో, 15 పర్వాలను ఒకే చేతిమీదుగా వ్రాసినవాడు మొదటి మూడు పర్వాలను వ్రాయలేకపోయివాడా? లేక తిక్కన మహాకవికి విమర్శకవరేణ్యులైన ఆచార్యులవారికున్న సూక్ష్మపరిశీలనాశక్తి సునిశిత విమర్శనాశక్తి ఉండిఉండదా? లేక నన్నయ్యను పొగిడిన కవిబ్రహ్మ పద్యం ప్రక్షిప్తమా? ఎఱ్ఱనకూడా నన్నయ భారత భాగాన్ని చదివి ఆయన వ్రాసినట్లే శిథిలమైన అరణ్యపర్వాన్ని ఎందుకు పూరించాలి? లేక ఎఱ్ఱన కూడా తిక్కన వ్రాసిన 'ఆదరణీయ సార......' పద్యంలోని నన్నయ గొప్పతనం ఒప్పుకుని తిక్కన అడుగుజాడలనే అనుసరించాడా? కవిబ్రహ్మ, ప్రబంధ పరమేశ్వరులకు ఆంధ్రభాషలో 'గురు పద్య విద్యకు ఆద్యుడు' అయిన నన్నయపట్ల ఉండిన గురుభావం ఆచార్యులవారికి లేకుండుటకు కారణమేమి? అహంభావమా? లేక నన్నయ 'ఆంధ్ర కవిత్వవిశారదత్వం' పట్ల విపరీతమైన అసహ్యభావమా? తప్పకుండా ఏదో ఒకటి కావాలి!

పాయక పాకశాసనికి భారత ఘోర రణంబునందు నా
రాయణునట్లు వాసిగ ధరామరవంశ విభూషణుండు. నా
రాయణభట్టు, వాఙ్మయ ధురంధరుడున్, తన కిష్టుడున్, సహా
ధ్యాయుడునైన వాడభిమతస్థితి తోడయి సర్వ హింపగన్

అన్న పద్యంలో నన్నయ నారాయణభట్టు తనకు చేసిన సాయాన్ని గూర్చి బాహాటంగా ప్రకటించుకొన్నాడు; ఏమీ దాచిపెట్టుకోలేదు. శ్రీకృష్ణపరమునికి భారతయుద్ధంలో తోడ్పడినట్లు తనకు నారాయణభట్టు భారత సంహితా రచనలో తోడ్పడినాడని చెప్పాడు. శ్రీకృష్ణుడు, 'నే నూరక నిరాయుధ వ్యాపారినై యుండువాడ. పరమాప్తుడనై' (భా. ఉ. ప.) ప్రతిజ్ఞ, అన్నాడు కాని ఆయుధం పడతాననలేదు పట్టలేదుకూడా. పరమాప్తుడుగా ఉండినాడు. నన్నయకు కూడా నారాయణభట్టు భారత రచనలో తోడ్పడినాడు–కాని ఘంటం మాత్రం పట్టి ఉండడని ఘంటాపథంగా చెప్పవచ్చు. మిగిలిన ఏ సహాయమునైనా చేసిఉండవచ్చు: నన్నయ వ్రాసిన భాగాలను విని సహృదయతతో విమర్శించి, బాగోగులనుగూర్చి చెప్పడం: ముందు నడపబోయే విషయాల నెలానడిపితే చక్కగానుండు ననడంలో సలహాలివ్వడం. క్లిష్టపరిస్థితుల్లో కష్టాలు గడ్డెక్కేందుకు మార్గాలు సూచించడం–లాంటి సాయాలుచేసి ఉంటాడు. నన్నయకన్న నారాయణభట్టుకే మంచి కవిత్వం వ్రాసే యోగ్యత ఉంటే నన్నయపేర అతడు భారతాన్ని వ్రాయడం ఎందుకు! తన పేరుమీదుగానే వ్రాసివేసి ఉండవచ్చును కదా! అప్పుడాచార్యులాంటి వాళ్ళకనుమాన ముండేది కాదు; విమర్శకులకు ఆంధ్ర భారతంలోని ఆదిసభారణ్య మూడుకృతుల్లో ఏది నన్నయ వ్రాసిన పద్యం, ఏది నారాయణభట్టు వ్రాసిన పద్యం అని వింగడించే వేసరికతో కూడిన పని ఉండేదికాదు.

'నన్నయకు పద్యం బాగా రాసేందుకు చేతకాకనే గద్యాలు ఎక్కువగా వ్రాశాడు' అని మరొక చేతకాని తనం అంటగట్టారు ఆదికవి నన్నియకు ఆచార్యవర్యులు. ఈ విమర్శ విచిత్రంగా ఉంది చంపూ కావ్యాలలో ఎక్కడ పద్యం రాయాలో, ఎక్కడ గద్యం రాయాలో నిర్ణయించుకోవడం ఆ కావ్య రచనా శిల్పానికి సంబంధించిన విషయం. చంపూ కావ్యంలో గద్య పద్యాలు ప్రయోగించడంలో హృద్యమైన శిల్పా

ఉందని ఆచార్యుల వారికి తెలియకపోవడం ఆశ్చర్యం-తాశ్చర్యకరం. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు తమ అమరకృతి శ్రీమద్రామాయణ కల్పవృక్షంలోని కిష్కింధా కాండములో—శ్రీరామునికి సుగ్రీవుడు వానరసేనలోని వీరులను పరిచయం చేస్తూ ఒక్కొక్కరి యోగ్యతనూ, వైశిష్ట్యానికి తగినట్లు రకరకాల పొందికల వృత్తాలను ప్రయోగిస్తూ, ఆంజనేయుని పరిచయం చేసేటప్పుడు చప్పగా వచనంలో. 'ఈయన హనుమంతుడు' అని ముందుకు నెడతాడు. అక్కడ విశ్వనాథ వచనం వాడినందుకు ఆచార్యుల వారు ఆంజనేయుని వర్ణించేందుకు కవిగారికి చేతకాలేదు కాక చప్పగా వచనంలోకి జారుకున్నాడని అనుకుంటారు' కాని శ్రీరామునికి సుగ్రీవుడు హనుమంతుని పరిచయం చేయనవసరంలేదు. శ్రీరామునికి ఆంజనేయునితో పరిచయం ముందుగానే ఉంది. అతని ప్రతాపమూ తెలుసు. కనుక అక్కడ వ్యక్తిని చూపి ముందుకు నెట్టాలి. అందుకే పేరు చెప్పి ముందుకు నెడతాడు సుగ్రీవుడు. ఇది చంపూ కావ్యంలో వచనం ప్రయోగించడం వల్ల సృష్టింపబడే శిల్పానికీ, సౌందర్యానికీ ఒక ఉదాహరణ. ఇక్కడ విశ్వనాథ హనుమంతుని గూర్చి పెద్దసీసమో, మత్తేభమో, శార్దూలమో వ్రాసివుంటే చంపూ కావ్యశిల్ప రీత్యా అనౌచిత్యం ఏర్పడుతూ ఉండేది. కాని మనం నన్నయ పద్యాలు వ్రాసేందుకు చేతకాక పోవడంవల్ల ఎక్కువ గద్యాలు వ్రాశాడని ఆక్షేపించడం కన్నా-నన్నయ గద్యాలు వ్రాసినచోట వాటికున్న ఔచిత్యాన్ని గురించి ఆలోచిస్తే సబబుగా ఉంటుంది.

''అడియును అమ్మహామునికి నమస్కరించి. కుంతలమ్ములిచ్చి ఇట్లనియె' నన్నయ మహారాణినైనా దాసీనైనా 'అది' అంటాడు అని ఆక్షేపించారు ఆచార్యులవారు. 'నన్నయ తెలుగువాడు కాదేమో!' అని ఆశ్చర్యాన్ని ప్రకటించారు! తిక్కన శిష్యుడు కేతన తన గురుదేవుని గురించి వ్రాసిన ఒక ప్రసిద్ధమైన సీసపద్యం ఉంది. అందులో కేతన తనకు సాక్షాత్తుగా గురుపాదుడూ, కవిబ్రహ్మ అయిన తిక్కన సోమయాజిని ప్రతిపాదంలోనూ ఒకసారి వ్రేలితోచూపి 'వీడు' అన్నాడు 'ఇతడు' అని అనలేదు.

సుకవీంద్ర బృంద రక్షకు డెవ్వడనిన-వీ
  డను నాలుకకు తొడవైనవాడు;
చిత్తనిత్యస్థిత శివుడెవ్వడనిన-వీ
  డను శబ్దమునకర్థమైనవాడు;
దశ దిశా విక్రాంత యశుడెవ్వడనిన-వీ
  డని చెప్పుటకు పాత్రమైనవాడు;
సకల విద్యాకళాచణుడెవ్వడనిన-వీ
  డని చూపుటకు గురియైనవాడు
  మనుమసిద్ధి మహీశ సమస్త రాజ్య
  భారధౌరేయు, కవిరూప భావభవుడు
  కొట్టరువు కొమ్మనామాత్యు కూర్మిసుతుడు,
  దీనజనతానిధానంబు, తిక్కశౌరి.

మరి, కేతనకూడా తెలుగు వాడు కాదా? తిక్కన తన్ను తన శిష్యుడు 'వీడు', 'వీడు' అని ఒత్తి ఒత్తి తన ఎదుటనే అవమానపరుస్తూ నీచంగా చూస్తూ వుంటే ఊరకుండెనా? లేక 'వీడు' అను పదానికి 'ఇతడు' అను అర్థం తెలుగులో ఉందని సమాధానము చెందెనా? తప్పకుండా సమాధానపడి ఉంటాడు. తెలుగు కన్నడాలు ఒకేపాదులో వికసించిన రెండు విరులని తిక్కనకు తెలుసు. ఆచార్యులకు తెలియదు! నన్నయ నాటికేకాదు. తిక్కన నాటికి కూడా 'అది' అంటే 'ఆమె', 'వీడు' అంటే 'ఇతడు' అనే అర్థాలు ఆంధ్రభాషలో వుండేవని ఇందుమూలంగా తెలుస్తోంది.

'ఇదేమన్నా రామరాజ భూషణుని పద్యమా?' అని నన్నయ పద్యాలకన్నా భూషణుని పద్యాలు శ్లేషగ్గా ఉంటాయనీ, వాట్లో మాటామాటా పట్టి పీకితే అర్థాలు వస్తాయనీ సెలవిచ్చారు ఆచార్య సత్తములు. ఆ భూషణుడే తన వసుచరిత్రలోని కవిస్తుతిలో,

"మహిమన్ వాగనుశాసనుండు సృజియింపన్.. "
అని నన్నయను పొగడినాడు కదా! 'మహిమన్ అనే పదం తిక్కన 'మహితాత్ముడు' అను పదానికి ప్రతిధ్వని ప్రాయంగా ఉండటం లేదా? తిక్కనలా భూషణుడు కూడా నన్నయ గొప్పదనాన్ని ఒప్పుకున్నట్లే కదా? శ్లేష ఉండేచోట్ల తప్ప తక్కినచోట్ల భూషణుడు కూడా మామూలు కవితన్నా కనిష్ఠంగా దంతగమాని మాటల్ని దండిగా ప్రయోగిస్తాడు. ఈ క్రింద పొందుపరచబడిన ప్రసిద్ధమైన గిరికాదేవి ఏప్పును వర్ణించే శార్దూలాన్ని పరిశీలించండి:

ఆ బాబిల్లి వెలుంగు వెల్లికల దాయన్‌లేక రాకానిశా
రాజశ్రీసఖమైన మోమున బటాగ్రంబొత్తి,
ఎల్గెత్తి, ఆ
రాజీవానన ఏప్పె-కిన్నర వధూ రాజత్కరాంభోజ
కాం
భోజీమేళ విపంచికారవ సుధాపూరంబు తోరంబు
గాన్

పై పద్యంలో గిరికాదేవికి 'రాకానిశారాజశ్రీసఖమైన మోము' కలదని చెబుతూనే 'ఆ రాజీవానన ఏప్పె' అంటాడు. ఒకే స్త్రీకి ఒకే పద్యంలో రెండు రకాల ముఖాలున్నట్లు వర్ణించటంలో ఉన్న ఔచిత్యమేమి? 'కిన్నర వధూ రాజత్కరాంభోజ'లో 'రాజత్' పదం యతికి దాసుడై కవి విధిలేక వేసింది కాదా? ఆ పదం వేసిన దాని వలన పద్యానికి ఒరిగిన అందమేమి? ఇలా చర్చిస్తూపోతే మామూలుగా ఏ కవి పద్యమూ నిలవదు. రామరాజ భూషణుని అనేక పద్యాలు సంగీతాత్మకంగా ఉంటాయి మాటా మాటా పట్టి పీకితే అక్కడకూడా అర్థంకన్నా అనర్థమే ఎక్కువగా మనకు గోచరిస్తుంది.

ఆంధ్ర భారతంలో ఆది దొదంగి మూడు కృతులు నన్నయభట్టు కాదు, నారాయణభట్టే రచియించాడని నిరూపించేమకెవరూ పూనుకున్నట్లు లేదని ఆక్షేపించటం కన్నా-ఆచార్యులవారే ఆ పనికి పూనుకుంటే పరిశోధన పరమప్రామాణికంగా ఉండడమేకాక విషయానికి విశేషన్యాయం చేకూరగలదని నేను ఆశిస్తాను. పరిశోధన త్వరత్వరగా పూర్తిచేసి, నన్నయను గుడించిన సదవగాహనకు విశ్వనాథలాంటి సారమతులూ, సాహిత్య తత్త్వవేత్తలూ, కవీంద్రులూ కారణజన్ములూ వేసిన-దుర్మార్గాన్ని తుడిచి వేయగలరని ఆశిస్తాను.

హెడ్మాష్టర్,
జడ్.పి.హెచ్. స్కూల్,
రొళ్ళహళ్ళి, మడకశిర తాలూకా,
అనంతపూర్ జిల్లా-515 305.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ- ఆంధ్ర, హైదరాబాదు

పరిక్షా విభాగం : గమనిక

1987 ఫిబ్రవరి ప్రారంభిక పరీక్షలలో ఉత్తీర్ణులయినవారి ప్రమాణ పత్రములు ఆయా కేంద్రముల ప్రధాన వ్యవస్థాపకులకు పంపబడుచున్నవి. ప్రచారకులు విద్యార్థులు వారినుండి తమ తమ ప్రమాణ పత్రములు పొంద ప్రార్థన.

ఎ. రామస్వామి
కార్యదర్శి

పుస్తకాలు–మస్తకాలు

సోమసుందర్

ఝంఝా ప్రభంజనానికి
మారు పేరు రావి శా

నిజం చెప్పాలంటే—

మనచుట్టూ ఉన్న జీవితం పరమ కళ్మలంగా ఉంది, మనిషికీ మనిషికీ మధ్య పిల్లి తగాదాలు... ఆడవానికీ మగాడికీ మధ్య పిల్లి సమేరీలో.... డబ్బు కోసం చేసేవాళ్ళ కక్కుర్తులు....ఉన్నవాళ్ళకీ ఎప్పటికీ తీరని ఆకలి ఆబలు... గొడవలు గందరగోళాలు— అంతా రొదరొదగా వుంది.

మన సమాజాన్ని పాలిస్తున్నది క్రూరత్వం- లేదా అమానుషత్వం.... అల్పత్వం— కాదూ ద్వేషం ... పరస్పర ద్వేషం.... ఈర్ష్య, మత్సరం ...

అట్టడుగు బడుగు మనుషుల సమూహం మరీ మందంగా బండబండగా వుంది. డబ్బుకోసం చిన్న చిన్న దొంగతనాలు... నీచత్వాలు, నోరు విప్పితే బూతుల కూతలు...మృగాల స్థాయి మోటుతనాలు...

దీనికంతకీ కారణం ఏమిటి? ఆర్థిక అసమానత్వమేనా? డబ్బు కాపీన్నమేనా? లేక అజ్ఞానమా? కాక సంస్కార శూన్యతా? అన్నిటికీ కారణం మొదటిదేనా లేక అన్నీ విడివిడి కారణాలా?

ఏమో! ఏమీ తెలియదు.

'ఈ కాలుష్యాలకు కారణమేమిటో చెప్పు, మహానుభావా?' అని ఎవరినేనా అడిగేమో- లాభం లేదు. అందరి జవాబులూ తలో దారినీ. ఒకడు చెప్పిన సమాధానం వేరొకడికి నచ్చదు. ఒకడి సం వేరొకడికి వికటిస్తుంది. ఒకడి మెదడికి విరుస్తుంది; మగాడు కాండ్రగించి ఉమ్మేస్తాడు. ఎవడి దారి వాడిది?

ఎంతకీ కారణాల వివరాలూ, వ్యాఖ్యానాలూ తరతరాలుగా పోగుపోతూనే ఉన్నాయి. మన తరం పని వ్యాఖ్యానిస్తూ కూర్చోవడం కాదు: దుష్టవ్యవస్థని సంపూర్ణంగా మార్చివేయడమే. అయితే ఎలా?

ఈ ప్రశ్నకు సమాధానమూ ఉంది. ఈ కళ్మల జీవిత చిత్రణా ఉంది. రాచకొండ విశ్వనాథశాస్త్రి యావత్ సాహిత్యంలోనూ అన్నీ స్పష్టంగా కనిపిస్తాయి. అపూర్వ కళాస్ఫూర్తితో ప్రస్తుత జీవితం సమగ్రంగా భాసిస్తుంది. ఒక్కసారి చదివితే చాలు; పాఠకుడి గుండెల్లో చిరావాసం కల్పించుకుంటుంది. మరవనీయక సదా పలుకుతూ ఉంటుంది...

నలభై నాలుగులోనా?.... నలభై అయిదులోనా! సరిగా జ్ఞాపకం లేదు... నేనప్పుడు కాకినాడ కాలేజీలో చదువు వెలగబెడుతున్నాను. చదువంటే అర్థం— కమ్యూనిస్టుగానూ, కవిగానూ దీకామీ పనుల చక్కబెడుతున్నానని! 1942 లోనే భారతికి చందా కట్టాను. అప్పుడెంత వెచ్చించి ఉత్త ఆరు రూపాయలు! ప్రతి నెలా చదువుతూ చదువుతూ సాగుతున్నానా?

అప్పుడు వచ్చిందండీ! నేనే జన్మలోనో పారేసుకొన్న వజ్రం! వచ్చి— ఒక్క మెరుపు మెరిసింది.

అది కథా? కవితా?.... సర్వాతీత కళాస్వరూప సమాహారం! దాని సృష్టికర్త ఎవరు కాని, మనిషిమాత్రుడు కాదనిపించింది. జాస్మిన్ అంటే పరిమళ భరితమైన మల్లెపూవే కావచ్చు! కాని దానికి వజ్రాన్ని కనే శక్తి ఎలా వస్తుంది? ఎంత వెదికీ ఏం లాభంలేకపోయింది. ఆ రచన నిర్మించిన మానుషుడెవరో తెలియడానికి ఎవరికెవరికీ ఏపీ ప్రయోజనం లేకపోయింది. మరో పుష్కర కాలం సునాయాసంగా గడిచిపోయింది!

* * *

మరికొంతకాలం భారతితో కాలం సాగింది. నెలవారీ ధారావాహికగా అల్పజీవి సుబ్బయ్య సాక్షాత్కరించ నారంభించాడు కథ గురించీ, కవిత గురించీ అప్పుడప్పుడే తోసుకుంటున్న మా విలువ లన్నిటినీ అతలా కుతలం చేసి పారేశాడు ఆ రీతి కొత్త... ఆ సంవిధానం కొత్త! ... పాత్రల ఆవిష్కరణ మరీ కొత్త! అప్పటికే కొనేటిరావు ఆనందవాణి తలుపులు తెరచి అవహేళనపా దర్శనమీయక పోలేదు! కాని పాపం సీతారామారావు!!

'అల్పజీవుల వెంకట సుబ్బయ్య' మన అల్పత్వాల్ని బోళా బ్రతుకుల్నీ, గుల్ల సరుకుల్నీ— ఎంత గట్టిగా తన్నాడని? ఎంత కలవరం? ఎంత దుమారం?

బ్రతుకంతా ఊగిసలాట... సందేహపోల ... భయాల పడగ నీడ. కూర్చుండుకు భయం. సరే— లేవడానికీ భయమే! నవ్వడానికి భయం: పోనీ— ఏడవడానికీ భయమే! సంశయానికి మరో పేరు అల్పజీవి సుబ్బయ్య'

నిజానికి మన సమాజం నిండా ఎందరో సుబ్బయ్య వంటి మహానుభావులు తారసపడుతూనే వుంటారు. తమలోతాము మాట్లాడుకుంటారు. కళ్ళు మిటకరిస్తూ చేతులూపుకుంటూంటారు, కనిపించిన రాతికల్లా దండం పెట్టుకుంటూ చెంపలు వాయించుకుంటుంటారు? అవునా? సాహిత్యంలో పునస్సృష్టి జరపడం ఒక్క రావిశాస్త్రికే సాధ్యమైందేం?

అతగాడు నాలో నీలో అతనిలో ఇతనిలో అందరిలోనూ అంతో ఇంతో ఉంటూనే ఉంటాడు ఐనా మన మెవ్వరం పూరాగా సుబ్బయ్యాలం కామే? కనకనే బతికిపోయాం బతికిపోయామే గాని ఆ బ్రతుకు చిత్రించలేకపోయాం!

మనకి ఆసక్తి లేకపోలేదు. తెలియకనూపోలేదు. మరి? శక్తి ఒక్కటే లోపించింది... 'Zeal without prudence is like a ship adrift" అదీ మన భయం !

అరవయ్యో పుట్టినరోజు పండుగ జరుపుకుంటూన్న రావిశాస్త్రిని తల్చుకుంటూంటే— నూరేళ్ళ పుట్టినరోజు పండగ జరుపుకుంటున్న జేమ్సు జాయిస్సు జ్ఞాపకం వస్తున్నాడు. గొంతెత్తి అరుస్తూ పై మాటలు జ్ఞాపకం చేస్తున్నాడు.

'శక్తి లేని ఆసక్తి— చుక్కాని లేని నావ' అనికదూ జె.జె. అంటున్నాడు? అవును; ఏ గాలికి పడితే ఆ గాలికల్లా కొట్టుకుపోతుంది. దిక్కూ మొక్కూ దొరకదే.... ఇంక తీరమేం చేరుతుంది?

అదండీ మొదలు.... భూర్జూప్రభంజనానికి మారు పేరుగా రావిశాస్త్రి, మారడానికి! జాస్మిన్ సృష్టించిన మెరుపంటూరా— వన్నో నా కంటి మరో వందమందినో నవ్వించిందో, ఏడిపించేందో? అంతే... ఇంత మరీ గతవారి లోకాన్నే ఉద్రూత లూగించిందా మరి!

కవితలతో సమ్మోహం కలిగించినవారు మనకెందరో ఉన్నారు. కాని వృత్తకథలతో ఝంఝాప్రభంజనాల్ని, మేలుకొల్పిన వాళ్ళు యిద్దరే— ఇద్దరు! అబద్ధం కాదు. సుమండీ! చలం— రావిశాస్త్రీన్నీ!... చలం ఆరదాని ఆసరాతో తుఫాను లేపాడా?— రావిశాస్త్రి, మన బ్రతుకుల్నే తలక్రిందులు చేసి పారేశాడు! అక్షరాలా విప్లవాన్ని జాగరించాడు!

అందుకే— నేను మనసారా నమ్మిన మాట మళ్ళీ మళ్ళీ అంటాను. ప్రభంజనానికి పర్యాయపదమే రావి

శాస్త్రి. అని! మన చుట్టూ వున్న సమాజం పరమ కశ్మలంగా ఉందా? దాన్ని పునాదులతో సహా పెళ్ళగించి, దౌష్ట్యాన్ని పరిమార్చి, పరిశుభ్ర నవజీవితాన్ని అంకురింపచేసే శక్తిని రావిశాస్త్రి, సాహిత్యం మనకి కలిగిస్తోంది కనక!

దానినిండా దుఃఖంతో కుళ్ళిపోతున్న నిర్భాగ్యులున్నారు. వంచితులూ విద్రోహులూ ఉన్నారు, అల్పులూ ఆత్మద్రోహులూ ఉన్నారు. తమ మాటలు తాము మాట్లాడుకుంటూ సాగిపోతున్నారు. అంతులేని రణగొణ ధ్వని వినిపిస్తోంది...

అందుకే మళ్ళీ జె.జె. అన్న మాటే అసరా అవుతుంది 'They were talking. It was the noise of the waves; or the waves were talking among themselves as they rose and fell...

అలాంటి సజీవ సంచలనం రావిశాస్త్రి సాహిత్యం నిండా కనిపిస్తోంది కనక....! *

మహాప్రవక్త ముహమ్మద్

ముహమ్మద్ నిస్సందేహంగా మహాప్రవక్తలలో ఒకడు. తన నిరాడంబర జీవితంతో, సామాన్యులను సైతం ఆకర్షించే బోధలతో సమకాలిక ప్రజాబాహుళ్యాన్ని అనుచరులుగా మార్చిన వాడాయన. సుమారు పదమూడువందల సంవత్సరాలుగా తరతరాలుగా మహమ్మదీయమతాన్ని చెక్కుచెదరని పునాదులపై నిర్మించి పరితోషించినవాడు ముహమ్మద్. ఇటీవల తెలుగులో ఆ ప్రవక్త గురించి మూడువందల పుటల గ్రంథం ఎన్.ఎమ్ మలిక్ అనేవారు రచించారు. తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్సు వారు హైదరాబాదు పురానా హవేలీ నుంచి ప్రచురించారు.

సాధారణంగా ఏ మతగ్రంథానికైనా ప్రధాన లోపం పఠనీయత. అడుగడుగునా మూఢవిశ్వాసాల పడుగుపేకలతో ఆలోచనాపరుడైన పాఠకుడికి అడ్డు తగులుతూంటాయి. అవసరమున్నాలేకపోయినా మహనీయుల మహిమలు ఏకరువు పెడుతూ సంకల్పశుద్ధిగా వివేచన నుంచి దూరం చేయ ప్రయత్నిస్తాయి. మతగ్రంథాలు. ఆధునిక పాఠకుడు మతగ్రంథాల పఠనానికి భయపడి దూరం కావడానికి కారణమిదే! ఈ ప్రమాదం నుంచి దాదాపు ఏ మత గ్రంథమూ బయటపడదు. అమృతవాణి ప్రచురణాలైన క్రిస్టియన్ మతగ్రంథాలు గాని, సాధన ప్రచురణాలయం వారి హిందూమత గ్రంథాలు గాని— ఏమీ మినహాయింపు కావు!

పైన ప్రస్తావించిన— మహాప్రవక్త ముహమద్ అనే గ్రంథం చక్కని వ్యావహారిక భాషలో రచింపబడింది. చక్కని తెలుగుశైలిని పాఠించుకుంది. పుష్కలంగా పఠనీయతను సముపార్జించుకొంది. ఏకబిగిని చదివించగలుగుతుంది. ఇది ప్రథమ విజయమే!

అందరం అలవాటుగా మహమద్ అంటూంటాం అలా అనకూడదని కాబోలు ముహమ్మద్‌గా పేర్కొన్నారు. ఇలా ఉచ్చరించకపోతే మహాపాతకం ప్రాప్తించగలదనుకొన్నట్లుంది రచయిత. మతప్రవక్తలంతా వివేచన ద్వారా కాక శుష్కతర్కంతో ఎదిరివాదాలను చిత్తు చేస్తూంటారు. తత్త్వశాస్త్ర, వివేచనపై ఆధారపడటం వల్లనే మతశాస్త్రాల నుంచి విడిపడక తప్పింది కాదు. మతప్రవక్తలంతా— నేను చెబుతున్నాను, ఇదే యింతే! ఇలాగే చెయ్యి. చెయ్యకపోతే నశిస్తావు!' అని శాసించడమే సాధారణమవుతుంది. ఈ సాధారణ లక్షణానికి ముహమ్మద్ అతీతుడు కాడు.

* (For referances; Please see 'A Portrait of the Artist as a young man By James Jeyee. i) Page 46: ii) Page 27)

ఇస్లాం మత ప్రవక్త అవతరించిననాటికి పరిస్థితుల ప్రాబల్యం గురించి వివరిస్తూ రచయిత ఇలా అంటారు. 'ఏ కార్యమైనా అది ఎలాంటి పరిస్థితిలో చేయబడినదీ అన్న విషయం దృష్ట్యా దానికి ప్రాముఖ్యమివ్వడం జరుగుతుంది' (పు. [illegible]) అనే సూక్తమే, మహమ్మద్ అవతరించిన నాటి ప్రపంచ పరిస్థితే అస్తవ్యస్తంగా ఉంది. సాంఘిక జీవితం జరిగేది కాలుషితమైపోయింది. అన్ని రకాల బహు దేవతా ఆరాధనతో అనాగరికంగా సాగిపోతోంది. అరేబియాలో దారి దోపిడీ మితిమీరిపోయింది. అమానుషత్వం పెచ్చరిల్లింది. పరస్త్రీలతో ప్రేమకలాపాల కథనాల గానం చేయబడి అవే గొప్ప సంగతులుగా భావించబడుతున్నాయి.

నీతిపదాల వెనుకాలే తుంటరులు సాగుతూ బూతులు తిట్టుకుంటడం సామాన్యమై పోయింది. ఇలాంటి బాధలు స్వయంగా అనుభవించినవాడు కనకనే మహమ్మద్ ప్రవక్త- సమాజం ఎంత నికృష్టంగా దిగజారి పోయిందో గ్రహించగలిగాడు. మహమ్మద్ కూడా ఎన్నో మహిమలు చూపినట్లు ఈ గ్రంథంలో 101వ పుటనుంచి సుదీర్ఘంగా వర్ణించబడింది. చెట్లను నడిపించడం, నీటి ప్రవాహం గుణరహితంగా నిలుపు చేయడం, అగ్నిని చల్లగా ఉంచడం వంటి మహిమలపై ఆధారపడి ఒక మతాన్ని ప్రచారం చేయదలచడం ఎంత పేలవమైన సంగతో వేరే చెప్పనక్కరలేదు. ఆ ప్రవక్త అందించే సందేశం బహుజనులకు సమ్మతం కానప్పుడే యిట్టి యింద్రజాలంపై ఆధారపడటం జరుగుతూంటుంది.

117వ పుటలో మహమ్మద్ ప్రవక్త ప్రబోధించిన పన్నెండు సూత్రాలు వివరించబడ్డాయి. అందులోని అంశాలు ఎంత అమానుషంగా ఉన్నాయో మూఢవిశ్వాసం విడిచి ఆలోచిస్తే బోధపడగలదు. 'బీదరికం దాపురిస్తుందన్న భీతితో సంతాన హత్యకు ఒడిగట్టకండి. రేపటికి వాళ్ళేం తింటారు- అనే సంశయంతో సంతానాన్ని హతమార్చడం మహాపాతకం!' అనే ఈ సూత్రం వర్తమాన ప్రపంచంలో జనాభా మితిమీరి పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితిలో ముస్లిం మతస్థుల సంతాన నిరోధానికి పూనుకోకుండా, బాధ్యతా రహితంగా సంతానోత్పత్తి చేయడానికి దారి తీస్తోంది. ప్రాచీన మత సూత్రాలను ఆధునిక పరిస్థితులతో అన్వయించి విపులీకరించబడనిచో నిర్జీవమై పోతాయి. సంతాన హత్యకు సంతాన నిరోధానికి సమానార్థమైనదిగా భావించడం విశ్వాసులలో ప్రబలుతోంది.

పుట 152లో ముస్లిం మతస్థుల ప్రవర్తనగురించి చేసే యుద్ధాల గురించి ఈ రచయిత చేసిన వ్యాఖ్య మతకలహాలు ప్రేరేపించేదిగా భాసిస్తోంది. ఇలాంటి బోధలు ఆధునిక ప్రపంచ నాగరికతకూ సంస్కృతికీ భంగం కలిగించే అనాగరిక విషయాలే. 'ఇస్లామీయ రాజనీతి ప్రకారం కేవలం రక్షణ కొరకే యుద్ధంచేయబడుతుందనే అపోహ నిజం కాదు. ధర్మానికి అవసరం!'

ఈ గ్రంథంవల్ల మనకు బోధపడేదేమంటే- అల్లా తన అంతిమ సందేశహరుడుగా హజరత్ మహమ్మద్‌ను ఎన్నుకొన్నాడట. అతని సందేశమే దేవుని అంతిమ సందేశమట; ఆ తర్వాత పాపం దేవుడికి మాటామంతీ లేకుండా పోయి వుండాలి, సందేశాలు పంపవలసిన అవసరమూ లేకుండా పోయి ఉండాలి, మహమ్మద్ ప్రవక్త అవతరణతో మానవలోకంలో పాపకర్మ లేకుండా స్వర్గధామంగా మారిపోయి వుండాలి మరి!

ఏమైతేనేం సులభశైలిలో మనోజ్ఞవాక్య నిర్మాణంతో సాగిన యీ గ్రంథం మహమ్మద్ ప్రవక్తగురించి తెలుసుకుందుకు సహకరిస్తుంది. ఇతర మతాల గురించి సానుభూతితో అవగాహన చేసుకుందుకు పూనుకోకుండానే- గుడ్డి పరమత ద్వేషంతో మన దేశం యిప్పటికే ఎంతో నష్టపోయింది.

మహమ్మద్ ప్రవక్తనీ అతని అనుచరులను తత్పూర్వ మతానుయాయులు ఎన్నో ఆశలు చూపించి లొంగతీసుకో ప్రయత్నించారు. ఎన్నో బాధలకు గురి చేశారు 'అరేబియా లాంటి ఉష్ణప్రదేశంలో మధ్యాహ్నపు మండుటెండలో కణకణలాడే ఇసుకపై మహమ్మదీయులను పడత్రోసి దొర్లించడం, వాళ్ళ రొమ్ములపై బరువైన గుండ్లను పెట్టి కదలకుండా చెయ్యడం ఇనుప ఊచల్ని కాల్చి వాతలు పెట్టడం' మున్నగు దారుణ హింసాకాండ సాగించేవారు. ఇలాంటి దారుణాలన్నీ ఒక మతం వారు వేరొక మతం వారిని చేసినవే:

మానవులంతా పరస్పర సద్వర్తనులై మెలగాలని ప్రబోధించిన ప్రవక్త సందేశమునుంచి పెంపొందిన ముస్లిములు సైతం తరువాతి కాలంలో మతాంతరులైన కాఫిర్లపై హింసాకాండ జరపడం చరిత్ర మరచిపోదు. ఖురైష్ నాయకులు మహాప్రవక్తనూ ఆయన అనుచరులనూ అంతులేని బాధలకు గురి చేసేవారు. తల నేలపై మోపి సజ్దా చేసుకొనే సమయంలో పశువుల ప్రేగులు తెచ్చి తలపై వేసేవారు. ఆయన బయటకు వెళ్ళేటప్పుడు పిల్లల్ని వెనకాలే పంపించి రాళ్ళు రువ్వించేవారు! ఇలాంటి వ్యక్తిగత అవమానాలకు గురవుతూ కూడా తాను నమ్మిన సిద్ధాంతాలను ప్రచారం చేయడానికే పూనుకొన్న ఆ మహాప్రవక్త జీవితం తెలుగులో ఇంత హృద్యంగా ఇదివరకు వెలువడి ఉండలేదనిపిస్తుంది.

ఐతే గ్రంథకర్త ఆధునికకాలానికి ఏ మతానికైనా ఎంత అవసరమూ, ప్రాధాన్యత ఉంటాయో గుర్తెరిగి గ్రంథమును సాగించలేదు. ఏ మతమైనా మానవజాతి పురోగతికి ఒక చారిత్రక పాత్ర నిర్వహించడానికే అవతరిస్తుంది ఆ పాత్ర నిర్వహణాబాధ్యత ముగిసిపోయిన తర్వాత ఆ మతం శిలీభవించి, కేవలం ఒక విగ్రహంగా మారిపోతుంది. దానికి సజీవ చలనమూ, అభివృద్ధీ ఉండక వెనక చూపులే ప్రధానం కావించుకుంటుంది. ఏ మతమైనా అది ఒక రక్షాకవచంగా ఒకనాడు సమాజాన్ని సంరక్షిస్తుంది. ఆ దశ గడిచిన తరువాత ఆ కవచాన్ని అవసరమైతే బలప్రయోగంతోనైనా తొలగించకపోతే సమాజ జీవం క్షీణించిపోక తప్పదు ఈ అవగాహన ఈ గ్రంథకర్తకుండే అవకాశం లేనందుకు మనం తప్పు పట్టనక్కరలేదు.

కళాకేళి నికేతన్,
పిఠాపురం-533450.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ- ఆంధ్ర

1987 ఆగష్టు పరీక్షల తేదీలలో మార్పు

ఆగష్టు నెల 8, 9 తేదీలలో జరుగవలసిన సభ ఉన్నత పరీక్షలు అదే నెల 22, 23 తేదీలలోను, ప్రారంభిక పరీక్షలు 23 వ తేదీన జరుగును. ప్రచారకులు, విద్యార్థులు ఈ మార్పును గమనించ ప్రార్థితులు.

కార్యదర్శి

సాహిత్యగోష్ఠి

వచనం కాదు, పద్యం కాదు 'వచన కవిత్వం

వచన కవిత్వం అనే సాహిత్య ప్రక్రియ ఉదయించి సుమారు అర్థశతాబ్దానికి పైగానే అయ్యింది. ఈ రూప లక్షణములను గురించి లక్షణకర్తలు ఏకాభిప్రాయానికి రాలేదు. ఇంకా చర్చలు జరుగుతూనే ఉన్నాయి

ఈ ప్రక్రియ ఆవిర్భవించిన కాలంలో పద్య సంప్రదాయ వాదులు వచన కవిత్వాన్ని కవిత్వంగా ఒప్పుకునే స్థితిలో లేరు. కాని క్రమంగా వచన కవిత్వం కవిత్వంగా ఒప్పుకునే స్థితికి వచ్చినా, ఇంకా కొందరిలో వ్యతిరేక భావం కనిపిస్తుంది. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి 18-2-87 ఆంధ్రపత్రిక ఆదివారం నందు ఈ విధంగా అభిప్రాయం వ్యక్తపరచిరి,

"వచన కవిత్వం గేయం వంటిది కాదు. పాటలో కవిత్వం లేకపోయినా గానంవల్ల అది తన దారి తాను చూసుకుంటుంది. పద్యపు పెనుకువ, శిల్పం, జాతి లక్షణం వచనకవితకు లేవు అవి నిలిచే అవకాశం తక్కువ. గొప్ప కవిత్వం ఉండే తిలక్ రచనలాగానో శ్రీ శ్రీ ప్రక్రియలాగానో నిలుస్తుంది. ఇంచుమించు పూర్వం తలవిరబోసుకు తిరిగిన ద్విపద తరువాత ఒక ప్రక్కకు ఒదిగినట్లు వచనగీతం పటువైన కవిత్వం ఉంటే మిగులుతుంది. ఎప్పటికి పద్యానికి ప్రత్యామ్నాయంకాదు. చాలామంది పద్యం రాయలేని వాళ్ళని పట్టుకుని వచనగేయం బ్రతుకుతుంది. పద్యం తిక్కన నాడు విజృంభిస్తే ద్విపద చప్పబడినట్లు పద్యం రాసే వాళ్ళు పుడితే వచనగేయం నిలబడదు. రాసేవాళ్ళు ఉండరేమో."

ఈయన అభిప్రాయం అంతసమంజసంగా లేదేమో అనిపిస్తుంది. ఒకొక్క కాలంలో ఒకొక్క సాహిత్య ప్రక్రియ ప్రాధాన్యం వహించింది, వహిస్తుంది అన్నది సాహిత్య చరిత్ర చెప్తున్న సత్యం, శివకవులు తమ కవిత్వాన్ని సామాన్యప్రజలకు చేరువకాగలిగిన సాధనంగా మాత్రమే ద్విపదను స్వీకరించిరి. అది దాని విధిని నిర్వహించింది. తరువాత వైష్ణవమతం ప్రాధాన్యంలోకి వచ్చి పద్యం పీఠంఎక్కింది. అంతమాత్రమున ద్విపద ప్రక్కకు ఒదిగింది, తల వంచింది అని భావించడం సమంజసం కాదు. సాహిత్యంలో ద్విపదకు అంతో ఇంతో స్థానం ఉంది. ప్రత్యేక యుగంగా (శివకవుల యుగం) పరిగణించడం జరిగింది. పోతే ద్విపదకు వచన కవిత్వానికి ఒక పోలికవుంది, జనసామాన్యానికి దగ్గరకావటానికి ఈ రెండు ప్రక్రియలు ప్రయత్నించినంతగా సాహిత్యంలో ఏ ప్రక్రియ ప్రయత్నించలేదు. అందుకే శ్రీ శాస్త్రిగారు రెండింటికి పోలిక పెట్టారేమో॥

ఇకపోతే పద్యం రాసేవాళ్ళు పుడితే వచనకవిత్వం నిలవదు అని శాస్త్రిగారి అభిప్రాయం అంటే పద్యం రాసేవాళ్ళు ఈమధ్యకాలంలో ఎవరు లేరని? అసలు వచన కవిత్వం రాసేవారిలో పద్యం రాసి పండితులచేత శభాష్ అనిపించుకున్న వారున్నారు. మరి వారి మాటేమిటి? అందుచే పద్యం రాయలేని వాళ్ళను పట్టుకొని వచనకవిత్వం బతుకుతుంది అనడం ఆమోదయోగ్యంగా లేదు.

పద్యానికి ప్రత్యామ్నాయం వచనకవిత్వం ఎప్పటికీ కాదు అని అభిప్రాయపడ్డారు. శాస్త్రిగారు వచన కవులు పద్యానికి ప్రత్యామ్నాయంగా తాము కవిత్వం రాస్తున్నామని అనడంలేదు. పైగా వచనకవితాపితామహుడు కుందుర్తి "నియమబద్ధమై నన్నయాదుల చేత తీర్చిదిద్దబడిన పద్యం మాకు తల్లి. దానిని కించపరచాలనే వుద్దేశ్యంలేదు " అని వినయంతో పలికారు.

కొందరు 'వచనపద్యం' 'వచనగేయం' 'వచనకవిత్వం' మొదలైన పదాలు చారిత్రిక పరిణామరూపాలుగా భావించారు.

"ఛందస్సును ధిక్కరించటం వీరి ధ్యేయంకాదు కాని కొత్తను వెదుకుతు చేసిన ప్రయోగాలు వచన కవితకు తొలిరూపాలు. ఇవి వచన గేయరూపం కలిగి నవేకాని వచనకవిత్వం కావు" అని మద్దూరి రామిరెడ్డి నిగూర్చి కడియాల రామమోహన్‌రావు అభిప్రాయపడిరి. వీరిమాటలను బట్టి వచనగేయం, వచనకవిత్వం వేరని తెలుస్తుంది.

చంద్రశేఖర్ 'వచన కవిత్వం కుందుర్తిపాత్ర' నందు 'వచనపద్యం' 'వచనగేయం' 'వచనకవిత్వం చారిత్రిక పరిణామ రూపాలుగా అభిప్రాయ పడిరి.

శ్రీశ్రీ, కుందుర్తి, పఠాభి, సంపత్కుమార, రమణారెడ్డి సుప్రసన్న, నరసింహారెడ్డి, చేకూరి రామారావు, మొదలగువారు 'వచనపద్యం' 'వచనగేయం' 'వచనకవిత్వం' పర్యాయపదాలుగా ప్రయోగించిరి.

చేకూరి రామారావు. సంపత్కుమారగార్లు వచనకవిత్వాన్ని గూర్చి ముఖ్యంగా ఛందస్సును గూర్చి చర్చ గావించిరి. వీరు వచన కవిత్వానికి 'వచనపద్యం అనేపేరు స్వీకరించారు. చేకూరి రామారావు వచన పద్యం పద్యంకాదు. గద్యంఅని నిరూపించటానికి ప్రయత్నించిరి. 'వచనపద్యం ఆభాస లక్షణనిరాకరణం' 'వచనపద్యం ఛందోవిభాగంకాదు' 'వచనం, పద్యం, గద్యం' అనే వ్యాసాలలో తమ వాదన సాగించారు.

సంపత్కుమార వచనకవిత్వాన్ని 'పద్యంగా నిరూపించటానికి ప్రయత్నించారు. "వచన పద్య లక్షణనిరూపణం" వచనపద్యం పద్యమే "వచన పద్యం వాదసమాపనం" అన్న వ్యాసాలలో ప్రతిచర్చ గావించారు.

సాహిత్యంలో అనేక ప్రక్రియలు వస్తూఉంటాయి. కొత్తగా వచ్చిన రూపానికి (ప్రక్రియకు) పాత లక్షణాలు సమన్వయించటం కంటె వాటికికొత్త లక్షణాలు ఏర్పరిస్తే బాగుంటుందేమో అని నాఅభిప్రాయం. ఇందుకు ఆచార్యులవారు క్షమించాలి. పద్యానికి ఉండే గణాలుగాని, యతులుగాని, ప్రాసలుగాని, అక్షరనియమం కాని వచన కవిత్వానికి లేవు. పాద విభజన ఒక్కటే ఈ రెండింటికి ఉండేసామ్యం. ఈఒక్కపద్య లక్షణం ఉన్నది కదాఅని మిగిలిన పద్య లక్షణాలు ఏర్పరచటానికి ప్రయత్నించటం కంటె వేరే లక్షణాలు చెప్పడం బాగుంటుందేమో. ఆచార్యులవారు ఒక్కసారి ఆలోచించవలసిందిగా ప్రార్థన.

చేకూరి రామారావు 'వచనపద్యం' పద్యం కాదుఅని నిరూపించటానికి ప్రయత్నించిరి. అందుకు కారణం గద్యానికి నియమాలులేవు వచన పద్యానికి నియమాలు లేవు. ఆదిగద్యమేఅని అభిప్రాయపడిరి. పద్యం కానప్పుడు అది గద్యమే ఎందుకవ్వాలి? వచన కవిత్వం మరొకసాహిత్య ప్రక్రియ ఎందుకు కారాదు? అనిఆలోచించ వలసిందిగా గురువుగారిని కోరుతున్నాను

కావునవచనం కాదు, పద్యంకాదు వచనకవిత్వం

ఉపయుక్త గ్రంథసూచి :

వచనపద్యం: సంపత్కుమార, చేకూరిరామారావు

"వచన కవిత్వం కుందుర్తిపాత్ర: యస్.జి.డి. చంద్రశేఖర్: ఆంధ్రప్రభ 15 2 87. (దినపత్రిక)

తెలుగుకవితా వికాసం: (1947, 50) కడియాల. రామమోహనరాయ్.

ఆర్. రాజేశ్

తెలుగు పరిశోధక విద్యార్థి

పి జి. సెంటర్

కర్నూలు

ఆధునిక సాహిత్యము— ప్రజాస్వామ్యము

ప్రజలచేగానీ, ప్రజాప్రతినిధులచేగానీ నిర్వహింపబడే పరిపాలనను ప్రజాస్వామ్యం అంటారు. అబ్రహమ్ లింకన్ నిర్వచించినట్లుగా ప్రజలద్వారా ప్రజల కొరకై ఏర్పడిన ప్రజాపాలనే ప్రజాస్వామ్యము. భారతదేశంలో సామ్రాజ్యవాదులైన బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా దాదాపు ఒక శతాబ్దంపాటు స్వాతంత్ర్య సంగ్రామం జరిగింది. గాంధీ, తిలక్, నెహ్రూ, పటేల్ వంటి మహానాయకులు ఈ పోరాటానికి నేతృత్వం వహించారు. ఆ మహనీయుల అవిరళకృషి ఫలితంగా 1947 ఆగష్టు 15వ తేదీన మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. సామ్రాజ్యవాదుల స్థానంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపన జరిగింది. అయితే ఆ ప్రజాస్వామ్య ఫలితాన్ని యేకొద్దిమందో గుత్తకు పుచ్చుకుని అనుభవిస్తున్నారు. ఆర్థిక, రాజకీయ రంగాలలో భారతదేశం కొంత ప్రగతిని సాధించినా, పెట్టుబడిదారీ వ్యవస్థలోని అనేక లోటుపాట్లు మన విధానాలలో కనుపించసాగాయి. రాజకీయ రంగంలో అవినీతి, బంధుప్రీతి ఆశ్రితపక్షపాతం, కులతత్త్వం విపరీతంగా చోటుచేసుకున్నాయి. ఆర్థికవనరులన్నీ కొన్ని కుటుంబాలకే పరిమితమయ్యాయి. ఆదాయంలో సగానికిపైగా ఆ కుటుంబాలకే దక్కింది. అందువల్ల సామాన్యులకి యీ ప్రజాస్వామ్యవిధానం వల్ల అంతగా మేలు చేకూరలేదు. నిత్యజీవితానికి అవసరమైన వస్తువులను సమకూర్చుకోడానికి, కనీస అవసరాలను తీర్చుకోడానికి కూడ వారి ఆదాయం సరిపోవడం లేదు. ప్రజాస్వామ్యపు ముసుగులో ఎందరో రాజకీయ నాయకులు, మంత్రులు పెట్టుబడిదారులు, బ్లాక్ మార్కెటింగ్ వ్యాపారస్థులు కాంట్రాక్టర్లు సుఖ-సాధన-సంపత్తుల్ని తమ ఆధీనంలో వుంచుకుని విలాసవంతమైనజీవితాన్ని గడుపుతున్నారు. అంతేకాదు- వీరు ప్రజలలో కులం, మతం, అనే మూఢనమ్మకాలను రెచ్చగొట్టి వారి అజ్ఞానాన్ని పోనీ పోయకని ఆసరాగా తీసుకుని అధికలాభాలను పొందుతున్నారు. అర్థబలంతో ఎన్నికలలో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడి అటు దేశాన్ని, ఇటు ప్రజల్ని పట్టపగలే దోచుకుంటున్నారు. సామాజికవ్యవస్థలో ఎన్నో అస్తవ్యస్తమైన అరాచకాలకు కారణభూతమౌతున్న యీ అన్యాయాలన్నీ ఆధునిక రచయితల్ని ప్రభావితం చేశాయి. అందుకనే యీ అక్రమాలను వ్యతిరేకిస్తూ స్వాతంత్ర్యానంతరం వెలువడిన తెలుగు సాహిత్యంలో ఎందరో కవులు, రచయితలు తమ కలాలకు పదును పెట్టారు, శోషణకు గురి అవుతున్న దళిత పీడిత ప్రజానీకం దయనీయస్థితిని కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తూ సమకాలీన సమాజం యొక్క నిజస్వరూపాన్ని అక్షరరూపంలో అభివ్యక్తం చేశారు శ్రీశ్రీ, నారాయణబాబు, ఆరుద్ర, బైరాగి, తిలక్, దాశరథి, సి. విజయలక్ష్మి, దిగంబర కవులు మొదలైన వారు తమ రచనలలో గత ముప్పది సంవత్సరాలుగా ఆశించిన ఫలితాన్ని అందుకో లేకపోయినా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు. ఆ విధానంలో ప్రత్యక్షంగా కన్పిస్తున్న లోటుపాట్లనుదుయ్యబట్టారు. ఆరుద్ర, వరవరరావు సి. విజయలక్ష్మి తమ కవితలలో పాలకుల, అధికారుల విశృంఖలత్వాన్ని, నిరంకుశధోరణిని, నైతిక పతనాన్ని తీవ్రంగా ఆధిక్షేపించారు. ఈరకమైన ఉపాలంభనలో సి విజయలక్ష్మి స్థానం అత్యంత ఉన్నతమై, కటువైన వ్యంగ్యంతో కూడినశైలి ఆమె ప్రత్యేకత. మన దేశంలోని ప్రజాస్వామ్యపు వింత పోకడల్ని, విపరీత ధోరణుల్ని యీ విధంగా వర్ణించారు—

"ఒక్కరక్తం బొట్టుకూడా చిందకుండా
అహింసా మంత్రజపంవల్లనే
అమాంతం జాతికి స్వాతంత్ర్యం రాగా
తెల్లదొర సీట్లో నల్లదొర

గత ఎలెక్షన్లలో గెలిచి
అంతటితోనే
పత్తాలేకుండా అదృశ్యమైన
ప్రజాసేవకులంతా
వాన వెలసిన తర్వాత నేలలో నుంచి
పుట్టుకొచ్చే పుట్టకొక్కుల్లా—
పుట్టల్లోంచి బైటకొచ్చి
పడగలు విప్పే అడ నాగుబాముల్లా—
వర్తాన్ని నిర్ణయించే సావరిన్ ప్రజల్ని
తిరిగి సందర్శించేందుకు
విసుగు విరామం లేకుండా,
రంగు రంగు కళ్ళద్దాలతో నంగనాచి కబుర్లతో
చెంగలించే తరంగాల్లా 'టూర్లు' చేసేస్తున్నారు
దేశ నాయకులు, దేశభక్తి యూనిఫాంవున్న సేవకులు
సినీరంగం హీరోలు, చిత్రజగత్తు అగ్రతారలు
ధర్మోపదేశకులు, బాబాలు, బిషప్పులు
సాములోర్లు, పూజ్య గురూజీలు
నియోజక వర్గాల చుట్టూ
రంగుల రాట్నాల్లా
గిరగిరా తిరిగేస్తున్నారు"...

భూస్వాములు, పెట్టుబడిదార్లు, సారాయి కాంట్రాక్టర్లు, పత్రికాధిపతులు, స్మగ్లర్లు, వీరందరి దగ్గర నుండి ప్రతి రాజకీయ పార్టీ వాళ్ళు లంచం తీసుకుని, ఎన్నికల్లో గెలవాలని తమ వాగ్బాణాలను ఏవిధంగా ప్రయోగించేది యీ కవితలో కవయిత్రి చక్కగా వర్ణించారు. ఆచరణ యోగ్యం కాని నేటి మన ప్రజాస్వామ్య వ్యవస్థను ఆమె 'వెలయాలు'తో పోలుస్తూ—

"ఆధునిక ప్రజాస్వామ్యమంటే అందరినీ వొప్పించి
మెప్పించే వెలయాలేగా!
ఏ సిద్ధాంతానికి వ్యతిరేకం ప్రవర్తించినా పడుపు
కత్తెకే పైసరాలు
ఎన్నికలముందు ఎవరికనన్ను
చివుక్కుమనిపించినా
బ్యాలెట్ పెట్టెలో
ఒక్క ఓటు కూడా పడదు—"

దిగంబర కవులు కూడా తమ కావ్య సంకలనాల్లో ప్రజాస్వామ్యంపేర జరుగుతున్న అత్యాచారాలను అక్రమాలను ఖండించారు. ఈ గోముఖవ్యాఘ్రాల నుండి ప్రజలు తమను తాము రక్షించుకోవాలని ప్రబోధించారు. దిగంబర కవుల్లో ఒకరైన 'మహాస్వప్న' ప్రజాస్వామ్యం పేర ప్రజలను పీడించే శాసకులను సంబోధిస్తూ యిలా అన్నారు—

"నాకు తెలుసు
అసలిక్కడ మనుషులే లేనే లేరని—
నాకు తెలుసు మీరంతా మనుషులు కానేకారని
మీరంతా చీకట్లో తిరుగుతున్న గజదొంగలు
మీరంతా ముసుగుల్లో నటిస్తున్న వంచకులు
మీరంతా, మీరంతా
నక్కలూరా! నల్లులూ! బల్లులూరా! బల్లులు!
రక్తంపీల్చే జలగలు!
పిశాచాలు, నిశాచరులు!"

ఈ విధంగా అత్యాధునిక తెలుగు కవిత్వం రాజకీయ, సామాజిక చైతన్యంతో తొణికిసలాడింది. నిరాశ్రయులైన నిరుపేదల, నిరుద్యోగుల ఆశల్ని, ఆకాంక్షల్ని, ఆవేశాల్ని అభివ్యక్తం చేస్తూ చీకటి ముసిరిన వారి బతుకుల్లో చిరు దివ్వెల్ని వెలిగించటానికి ప్రయత్నించింది.

కథాసాహిత్య రంగంలోకూడ ప్రజాస్వామ్య విధానంలోని అవకతవకల మీద సరైన పద్ధతిలో స్పందించిన అవశ్యకతను గురించి ఎన్నో కథలు, నవలలు వెలువడ్డాయి. స్వాతంత్ర్యంలో పెట్టుబడిదారి సమాజ వ్యవస్థలోని లోపాలను సరైన ప్రజాస్వామ్య విధానంవల్ల కలిగే లాభాలను నవలగా సూచించిన డా॥ జి. వి. కృష్ణారావుగారి నవల "కీలుబొమ్మలు" పతనోన్ముఖమైన జమీందారి వ్యవస్థలోని దోషాలను

అద్దంపట్టిన వ్యక్తిగా గోపీచంద్ "అసమర్థుని జీవయాత్ర" పేర్కొనదగినవి. వీటితో పాటు కొడవటిగంటి కుటుంబరావు గ్రంథ ప్రశస్తమైన పెక్కు నవలలను, కథానికలను సాహితీ వేత్తలు చేసిన ప్రజాస్వామ్యంలోని ధనికవర్గను కులమతాధిపత్యము. ఇటీవల స్వాతంత్ర్యం పొందిన కుత్సిత మనస్తత్వాలను తెలిపి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించమని జనానికి ఉద్బోధించారు. రాజకీయ సమానత్వంతోపాటు, ఆర్థిక సమానత్వాన్ని సాధించడం మానవాళి సమగ్ర వికాసానికి అత్యంత అవసరమని నిర్దిష్టంగా వివరించారు. నేటికి నాలుగుపైగా దశాబ్దాలు గడిచి కలియుగం జేస్తున్న సమయంలో, కొద్దిమంది స్వార్థపరుల చేతుల్లోనే స్వాతంత్ర్య ఫలితాలు ఇరుక్కుపోయిన్న తరుణంలో, ప్రజలు తమ్ముతెలిసి స్వార్థపరుల ఆటకట్టించి సమసమాజ నిర్మాణానికి కావలసిన సహాయసహకారాలు అందిస్తున్న యీ నవలల, కథానికలు చేసాలే నవ సమాజానికి ఉషోదయ కాంతిరేఖలు.

ప్రొ॥ జి. సుందరరెడ్డి
విద్యానగర్ కాలనీ
1వ క్రాస్‌రోడ్డు.
విశాఖపట్టణం–530 003.

హిందుస్తానీ పదాల్లో లోకనిరుక్తి

ఒక పదానికి అది సూచించే వస్తువుకూ లేదా క్రియ (Deed)కూ మరింత సాన్నిహిత్యాన్ని ఏర్పరచాలి అనే ఉద్దేశ్యంతో భాషావ్యవహర్తలు ఆపదంలోని అక్షరాలను ఒక్కొక్కసారి కొద్దిగా మార్చి ఉపయోగిస్తూ ఉంటారు. ఈవిధమైన మార్పుకు అవస్తువు స్వభావంతో లేదా క్రియతో సంబంధమున్న వేరొక పదం ఆధారంగా ఉంటుంది. భాషలో జరిగే ఈవిధమైన మార్పును లోకనిరుక్తి (Folk Etymology) అంటారు. వంట చేసేందుకుపయోగించే ఒకపాత్రను రాయలసీమ ప్రాంతంలో పెనము/పెనుము అంటారు. అవిధంగ ఉపయోగించడానికి మరింత సౌలభ్యంతో తయారు చేయబడింది 'సాస్ పాన్' (Sance Pan) పట్టుకోవడానికి పిడిగా దీనికి ఒకపిడి ఉంటుంది. దీన్ని కొంతమంది పనివాళ్ళు "పాన్‌పెనము" అనటంకద్దు వ్యవహర్తకు పాన్ అనే పదానికి అర్థం తెలియదు కాబట్టి 'పాన్ పెనము'గా మారింది. అలాంటిదే 'ఏసుకృష్ణుడు' అనే రూపంకూడ. ఈవ్యవహారం ఒకటిరెండుసంవత్సరాలలో తాకను పడింది 'క్రీస్తు' పాశ్చాత్యుల దేవుడు కృష్ణుడు' హిందువులదేవుడు. ఏసుక్రీస్తు అనేపదంతో పరిచయం లేకపోవడం అపదం దేవుడనే భావాన్నిస్తుందనిమాత్రం తెలియడం వలన ఏసుక్రీస్తు అనేరూపంలో క్రీస్తు కృష్ణుడుగా మారింది. ఇలాంటిరూపాలు భాషలో ఎక్కడో ఒకచోట తారసపడినా ఆలోచనరేకెత్తిస్తాయి. ఇలాంటి లోకనిరుక్తులు తెలుగులో ప్రవేశించినహిందూస్తానీ పదాల్లో కూడా చోటు చేసుకున్నాయి: ఉదా :

1. చకుముక్కి : రాతి నుండి నిప్పు పుట్టించేందుకుపయోగించే 'ఉక్కుబిళ్ళ' అనే అర్థం ఉన్న ఈ పదానికి 'చఖ్‌మఖ్' అనే పదం మూలం. 'చకుముక్కి' అనే ప్రయోగం కడప జిల్లా గెజెట్లలో కనిపిస్తుంది. 'మక్' అనే పదానికి అర్థం తెలియదు కాబట్టి దాన్ని 'ముక్కి'గా మార్చినందువల్ల ఏర్పడినరూపం 'చకుముక్కి'.

2. తంబూర : దీనికి మూలం 'తమ్బూరా' అనే హిందూస్తాని పదం. తీగెల వాయిద్యం అని అర్థం. దీన్ని కొన్నిచోట్ల 'తాంబుర్ర, తంబుర్ర' అని ఉపయోగించిన సందర్భాలున్నాయి. కారణం తంబూరలో సొరకాయ బుర్రవంటి భాగం ఉండటమే.

3. ఉస్తిఖారం :- దృఢం, స్థిరం అనే అర్థాలున్న 'ఉస్తువార్' అనే హిందూస్తానీపదం దీనికి మూలం.

తెలుగులో ఈ పదానికి అర్థం పునాది. ఇంటికి అడుగున దృఢంగా, స్థిరంగా ఉండాల్సిన భాగం కాబట్టి, ఈ పదం రూపంలోనూ అర్థంలోనూ మార్పు పొంది 'అస్తిభారం' అయ్యింది.

4. చిరునామము : పేరు, అడ్రస్ అనే అర్థాలున్న 'సర్‌నామ' అనే హిందూస్తానీ పదం దీనికి మూలం. 'సర్‌నామ'లోని 'నామ' 'నామము' కావడం పండిత-లోక నిరుక్తి కావచ్చు.

5. మూజువాణి : 'మూహ్ జబానీ' అనేపదం దీనికి మూలం సాక్ష్యం, నోటిమాటతో చెప్పే విషయం అని అర్థం. అర్థం ఆధారంగా "బాన్" అనే పదానికి 'మాట' అన్న అర్థం ఊహించి 'వాణి'గా మార్చడం జరిగింది. ఇది పండిత లోకనిరుక్తి.

లోకనిరుక్తిని ఒక విధంగా సామ్యపరిణామం (Analogic chang)గా భావించవచ్చు. ఒక అర్థవంతమైన రూపం. దానిలో ఏదో ఒక విధంగా రూపంలోగాని, అర్థంలోగాని, పోలికవున్న మరొక అర్థవంతమైన రూపం ప్రభావంవల్ల మారడం సామ్యం (Analogy) అవుతుంది. పైన ఉదహరించిన హిందుస్తానీ పదాల్లో-ముక్, బూరా,-ఉస్త్-, -వార్, సర్-, నామ-, బాన్-, అనే రూపాలు క్రమంగా ముక్కు, బుర్ర, అస్తి, భారము, చిరు, నామము, వాణిగా మారడానికి ఆ పదాల మధ్య ఉన్న రూప, అర్థ సామ్యం కావచ్చు. తంబూరా, చకుముకి అన్న పదాల్లో పదస్వరూపం పాక్షికంగా మారితే, అస్తిభారం, చిరునామము, మూజువాణి అనే పదాల్లో సంపూర్ణ పదపరిణామం కనిపిస్తుంది.

సామ్య ప్రభావంవల్ల అనుచిత విభాగం (Wrong split) పదరూపంలో ఏర్పడే అవకాశం ఉంది. 'మూహ్ జబాన్' అనే పదాన్ని అనుచితంగా ముహ్‌జ+బాన్‌గా విరగొట్టి 'బాన్'ను 'వాణి'గా మార్చడం గమనించవచ్చు. కాని మాతృక (Somce)లోని సరియైన విశ్లేషణ మూహ్+జబానీ.

లోకనిరుక్తులు ప్రజల పదునైన ఆలోచనాశక్తికి నూతన పదకల్పనా సామర్థ్యానికి తార్కాణాలు. భాషించడం ఆరంభించినప్పటినుంచి మనిషి మెదడు కంప్యూటర్ లాగ ఎన్నో పదాలను తనలో నిక్షిప్తం చేసుకుంటుంది. క్రొత్తభాషకు సంబంధించిన పదాలతో పరిచయం ఏర్పడినప్పుడు అర్థ, రూప సామ్యాన్నిబట్టి అప్పటికే బాగా పరిచయం ఉన్న భాషలోని పదాలను ఆ స్థానంలో ఉపయోగించాలనే మనస్తత్వ ప్రబోధం కూడ లోకనిరుక్తికి కొంతవరకు కారణం కావచ్చు. ఒక విధంగా ఇది మనస్తత్వ శాస్త్రంతోకూడ సంబంధం ఉన్న విషయం అవుతుంది.

పి. కుసుమకుమారి
తెలుగు లెక్చరర్
శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం
తిరుపతి-157 502.



శ్రీభార్గవి ఎడ్యుకేషనల్ కోచింగ్ సెంటర్ ఏలూరు

చతుర్థ వార్షికోత్సవం

ది 13-4-87 సాయంత్రము 6-30 లకు శ్రీశారదాభవనములో ఉత్సాహపూరిత వాతావరణములో శ్రీభార్గవి ఎడ్యుకేషనల్ కోచింగ్ సెంటర్ వారి చతుర్థవార్షికోత్సవ సభ జరిగినది

సభకు శ్రీ కట్టా పూర్ణానందరావు ఉపాధ్యక్షులు దక్షిణభారత హిందీ ప్రచార సభ (ఆంధ్ర) అధ్యక్షత వహించిరి బహుముఖంగా విద్యాబోధన గావించుచున్న శ్రీమునుకుట్ల బాలశంకర్‌ను వక్తలు శ్రీ కె కృష్ణమోహన్‌రావు ప్రిన్సిపాల్ రవీంద్ర ట్యుటోరియల్ కాలేజి. శ్రీ అల్లూరి నరసింహరాజు గారు ప్రిన్సిపాల్ C. B. R. ట్యుటోరియల్ కాలేజి. శ్రీ కోన పార్వతీశ్వరరావు, సంచాలకుడు హిందీ బాల మిత్ర మండలి ప్రశంసించిరి.

స్థానిక హిందీ నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీపిన్నింటి సత్యనారాయణ గారు విజేతలయిన విద్యార్థులకు బహుమతిప్రదానం చేసారు. సంస్థ ప్రిన్సిపాల్ M బాల శంకర్ వార్షిక రిపోర్టు సమర్పించిరి.

తొలుత కుమారి S రజని ప్రార్థనాగీతంతో సంస్థ ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంటు శ్రీమునుకుట్ల బాల శంకర్ స్వాగతోపన్యాసంతో సభ ప్రారంభమైనది. తెలుగు భాషోపన్యాసకులు. శ్రీ నాగేశ్వరశాస్త్రి గారు అక్షరావధానము గావించిరి. చి॥ కే.సు హైమావతి వందన సమర్పణతో సభ ముగిసినది అనంతరం తేనీటివిందు జరిగినది.

అనంతపురం జిల్లా హిందీ ప్రచారక మండలి ప్రత్యేక సమావేశము

అనంతపురం జిల్లా హిందీ ప్రచారక మండలి ప్రత్యేక సమావేశము తేదీ 21-4-87 న గిల్డ్ ఆఫ్ సర్వీసు హైస్కూలు నందు జరుపబడినది. సమావేశమునకు అనేక మంది హిందీపండితులు హాజరైరి:

సభకు హిందీ పండితులు శ్రీ కె రామమూర్తి (గాండ్లపెంట) గారు అధ్యక్షత వహించిరి.

మండలి కార్యదర్శి ఎ. బి. ఉమాశంకర్ గారు తమనివేదికలో మండలి కార్యకలాపాలను ద.భా.హిం. ప్రచార సభ (ఆంధ్ర) హైదరాబాద్ వారి స్వర్ణజయంతి కార్యక్రమాలను గూర్చి, హిందీ ప్రచారకుల ప్రస్తుత సమస్యలను గూర్చి వివరించిరి.

తర్వాత హిందీ ప్రచారకులు సర్వశ్రీ నరసింహులు, రామకృష్ణారావు, జె. పుల్లయ్య గారు ప్రస్తుత పరిస్థితుల్లో హిందీ భాషపట్ల విద్యార్థుల్లో ఏర్పడిన నైరాశ్యభావమును తొలగించి దానిపట్ల ఆసక్తి కనబరుచునట్లు కృషిచేయవలెనని వివరించిరి.

శ్రీ ఆర్; జాఫర్‌గారు ద. భా. హిం. ప్రచార సభ ఆంధ్ర హైదరాబాద్ వారు నిర్వహించు స్వర్ణజయంతి సభలపట్ల ప్రచారకులు ఆసక్తి, ప్రోత్సాహము, కృషి చేయవలెనని వివరించిరి. ఈ క్రింది 'తీర్మానాలను మండలి సభ్యులు చేసిరి-

(1) 15సం॥లు సర్వీసు పూర్తిచేసిన ప్రథమ శ్రేణి హిందీపండితులకు బి. ఎ బి.ఇడి. అర్హతతో నిమిత్తము లేకుండే ప్రత్యేక పెస్టులను

తెలుగులోగాని హిందీలోగాని చదివి పెంపరచి ప్రమోషన్‌స్కేలు యివ్వవలెనని ప్రభుత్వ మునకు నివేదించుటకు తీర్మానించటమైనది.

(2) ప్రస్తుత ప్రణాళికలో రెండవ దశలో అరవ తరగతిలో ద్వితీయ భాషగా ఇంగ్లీషు లేక హిందీ నేర్చుకొనుటలో ఐచ్ఛికంగా విద్యార్థులు కోరినమేరకు అభ్యసించుటకు అవకాశము యివ్వవలసిందిగా కోరుటకు తీర్మానించట మైనది.

(3) 6,7 తరగతులలో ప్రస్తుత పాఠ్యాంశములలో హిందీ భాషను బోధించుటనురద్దు చేసిన వుత్తర్వును ప్రభుత్వము జాతీయ భాష నుద్ధరించుటకు వీలుగా ఉపసంహరించుకొనవలెనని కోరుతూ తీర్మానించటమైనది.

(4) "నవోదయ" పాఠశాలలో మాతృభాషతోపాటు యితర పాఠ్యాంశములను హిందీభాషలోనే బోధించుటకు అవకాశము కల్గించిన కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనపట్ల మండలి హర్షమును వెలిబుచ్చుతూ దానిని అదే విధంగా కొనసాగించుటకు రాష్ట్రప్రభుత్వము అంగీకరించుటకు కోరుతూతీర్మానించటమైనది.

గాంధీజీ కల

మహాత్మాగాంధీ స్థాపించిన దక్షిణ భారత హిందీ చార సభ గత 70 సంవత్సరములుగా దేశ సమైక్య



తకు హిందీ భాష ఏనాటికైనా రాజభాష కావాలనే గాంధీజీ ఆకాంక్షమేరకు విస్తృతంగా ప్రచారం చేస్తూ వస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెం. 626జి ఓ ద్వారా రాష్ట్రంలో హిందీ విద్యావ్యాప్తికి తీవ్ర అవరోధం కలిగించటమే గాక సుశిక్షితులైన వేలాది హిందీ పండితులకు ఉద్యోగావకాశములు లేకుండా చేసిందని నెం. 626 జిఓను వెంటనే రద్దు చేయించి ఎందరో హిందీ పండితులకు ఉపాధి కల్పించటంతో పాటు ఏనాటికైనా భారతదేశ రాజభాష హిందీ కావాలనే గాంధీజీ ఒకనాటి కలను నిజం చేయాలని ఏలూరు విచ్చేసిన గవర్నర్ కుమారి కుముద్‌బెన్‌జోషికి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పటగర్ల రామమోహన్‌రావు ఏలూరుపట్టణ హిందీ ప్రేమ మండలి అధ్యక్షుడు ఒక మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

స్వర్ణోత్సవ సమితి పక్షాన సన్మానింపబడుతున్న హిందీ పండితులు




పేరు — రమేశ్. ఆర్. ఎల్. ఐ.

వృత్తి — హిందీ అధ్యాపనం

యోగ్యతలు — రాష్ట్ర భాషా ప్రవీణ, బి. ఏ. తెలుగు, హిందీ ఇంగ్లీషు టైపు అందు హయ్యర్ గ్రేడ్, సంస్కృత భాషా ప్రవీణ.

అభిరుచి — జాతీయ భాషా ప్రచారం, నృత్యం,

చిరునామా — హిందీ పండితులు, ఆర్. కె. జూనియర్ కళాశాల, అల్లూరు-524315 నెల్లూరు జిల్లా.



పేరు — మహమ్మద్ ఖాసిం, యం.

వృత్తి — హిందీ అధ్యాపనం

అభిరుచి — జాతీయభాష, హిందీ ప్రచారం, అందుకు సంబంధించిన వివిధ సంస్థలతో సేవాభావంతో సహకరించుట.

చిరునామా — కార్యదర్శి, సాగర్ మాన్యత హిందీ విద్యాలయం 21-74 వివేకానందనగరం, దిల్‌సుఖ్ నగరం, హైదరాబాదు



పేరు

వృత్తి : హిందీ పండితులు

కేంద్రం : గుడివాడ

యోగ్యతలు : సాహిత్యవిశారద, 10 వ తరగతి

అభిరుచి : హిందీ ప్రచారం, పరిచయ పరీక్ష నందు ప్రత్యేకకృషి


చిరునామా : C/o శ్రీ వై. సుబ్బారావు
D. No. 20/[illegible]8, కార్మికనగర్
గుడివాడ(పోస్టు) కృష్ణాజిల్లా-521 301.

స్వర్ణోత్సవ సమితి పక్షాన సన్మానింపబడుతున్న హిందీ పండితులు



పేరు : శ్రీమతి తెన్నేటి సరోజినీదేవి

అభిరుచి : సంఘసేవ, మహిళా అభ్యున్నతికై పాటుపడుట, సామాన్య ప్రజానీకమునకు అన్ని విధముల సహకరించుట, హిందీ సాహిత్య సేవ,
చిరునామా: 20-117-6, తెలుకల వీధి, కొత్త అగ్రహారం, విశాఖపట్టణము.




పేరు: ఆకురాతి బాలకృష్ణమూర్తి

వృత్తి: హిందీ పండితులు, కేంద్రం: సర్కారీ జూనియర్ కళాశాల, అద్దంకి, యోగ్యతలు: సాహిత్య రత్న, రా.భా. ప్రవీణ, ప్రచారక్, అభిరుచి: హిందీ ప్రచారం, పరిచయ పరీక్ష నందు ప్రత్యేకకృషి
చిరునామా: హిందీ విద్యా నికేతన్, అద్దంకి-523201 ప్రకాశం జిల్లా.



పేరు : కె. బులిమణి

విద్యార్హతలు: బి ఎ., అభిరుచి: హిందీప్రచారము
చిరునామా: సీనియర్ హిందీ పండితులు, క్వీన్స్ మేరీ బాలికల ఉన్నత పాఠశాల, విశాఖపట్టణం.



పేరు: మేడపాటిసత్యనారాయణరెడ్డి

వృత్తి: అధ్యాపనం, కేంద్రం:గంద్రేడు;అర్హతలు: ఓ.ఏ. బి ఇడి., రా భా ప్రవీణ, అభిరుచి: హిందీ ప్రచారము, పరిచయ పరీక్ష నందు ప్రత్యేకకృషి,
చిరునామా: గొల్లల మామిడాడ పోస్టు, తూర్పు గోదావరి జిల్లా

BHARATHIDASAN UNIVERSITY

G Ramachandran B.Sc.,
Registrar I/C

Tiruchirapalli-620 024
(Tamil Nadu)

Ref. No. Acs. IV/87/-43..

Dated : 19-8-87.

To
The Registrar
Dakshina Bharat Hindi Prachar Sabha
Hyderabad-500 004. A. P.

Sir,

Sub : Recognition of B. Ed. degree course awarded by the Dakshina Bharat Hindi Prachar Sabha, Madras-reg.

Ref : Letter ref. No. 5/140/87-88 dated 15-5-87.

With reference to your letter cited, I am, by direction, to inform you that the B. Ed. degree of the Dakshina Bharat Hindi Prachar Sabha has been accepted as equivalent to the B Ed degree course of this University in the case of candidates who had joined the course with the entrance qualification as B A., B Sc./B.Com. degree course of this University or a qualification obtained from other Universities accepted by the Syndicate as equivalent thereto.


Yours faithfully,

Sd/-

Registrar I C

//TRUE COPY//

కృష్ణా జిల్లా స్వర్ణోత్సవ మహాసభల సందర్భంగా ప్రసంగిస్తున్న విజయవాడ పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ యు.వి. పాండురంగారావు గారు. పక్కన కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు గారు, డా॥ జంధ్యాల శంకర్ గారు, వే. ఆంజనేయశర్మ గారు వేమూరి సుబ్బారావు గారు ఆసీనులై ఉన్నారు.



ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారక మండలి అధ్యక్షులు శ్రీ కాజ వెంకటేశ్వరరావు గారిని సన్మానిస్తున్న సభల అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు గారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ - ఆంధ్ర, హైదరాబాదు

స్వర్ణజయంత్యుత్సవములు

విశాఖ జిల్లా మహాసభలు: ది. 5.7.1987

ఆంధ్ర సభ స్వర్ణజయంతి మహోత్సవాలను జిల్లా స్థాయిలో కూడా జరుపవలెనని చేసిన నిర్ణయానుసారము ది. [illegible] న కృష్ణా జిల్లా మహాసభలు విజయవంతముగా నిర్వహించ బడినవి. ఈ క్రమములో ది 5-7-1987 ఆదివారము నాడు విశాఖ జిల్లా మహాసభలు నిర్వహించుటకు నిర్ణయించి ఏర్పాట్లు పూర్తి అయినవి. ఈ మహాసభలు ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచారక మండలి మరియు విశాఖ జిల్లా హిందీ ప్రచారక మండలి వారి సహకారముతో జరుగుచున్నవి.

ఈ సందర్భములో హిందీ ప్రచారకుల సదస్సు, స్వర్ణజయంతి సందర్భమున నిర్వహించబడిన హిందీ పరిచయ పరీక్షలో 500 అంతకుమించి విద్యార్థులను పంపిన ప్రచారకులకు సన్మానము, బహిరంగ సభ మొదలగు కార్యక్రమములు జరుగును. ప్రచారకుల సదస్సులో ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రస్తుతము హిందీ ప్రచార రంగంలో ఎదురగుచున్న సమస్యలను గూర్చి ప్రత్యేకించి 610 జి.ఒ పై చర్చ జరుగును.

ఈ విశాఖ జిల్లా స్వర్ణోత్సవ సభలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు యువజన క్రీడలు, సాంకేతిక విద్యాశాఖామాత్యులు మా॥ శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు, విశాఖపట్నం నగర మేయరు శ్రీ డి.వి సుబ్బారావు, పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ ఎ.వి.వి.ఎస్ మూర్తి, సబ్ జి.కాంప్లెక్స్ రిజిష్ట్రారు శ్రీ వే. ఆంజనేయశర్మ, సభ అధ్యక్షులు శ్రీ వేమూరి సుబ్బారావు మున్నగు పెద్దలు పాల్గొంటారు.

విశాఖ జిల్లాలోని వివిధ ప్రేమీమండలులు, హిందీ ప్రచారకులు, హిందీ విద్యార్థి, విద్యార్థినులు మరియు హిందీ అభిమానులు తమ సంపూర్ణ సహకారము నందచేసి ఈ కార్యక్రమమును విజయవంత మొనర్చ ప్రార్థితులు.

ఎ. రామస్వామి

కార్యదర్శి

Edited, Printed and Published by A. Ramaswamy on behalf of the D.B. Hindi Prachar Sabha-Andhra.-9 Khairatabad, Hyderabad-500 004.